


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 | సంచిక: 158

SUNDAY Special

ఆదివారం 28-8-2022



ఎవరిదో పైచేయి!

ఆసియా కప్‌లో ఆసక్తికర పోరు..
నేడు పాకిస్తాన్‌తో భారత్ ఢీ..
జోరుమీదున్న రోహిత్ సేన..
ఆత్మవిశ్వాసంతో బాబర్ బృందం

- వివరాలు 12లో



కాంస్యంతో ముగింపు

ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి జోడీ పోరాటం ముగిసింది. సెమీస్‌లో ఈ జోడీ ఓడిపోయి కాంస్య పతకంతో సరిపెట్టుకుంది.

- వివరాలు 12లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



రిసార్టుకు ఎమ్మెల్యేలు

జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ అనర్హతపై సస్పెన్స్ కొనసాగుతోంది. తన ఎమ్మెల్యేలను ఆయన క్యాంపునకు తరలించారు.

వివరాలు 6లో



నేడే జంట భవనాల కూల్చివేత

ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో సూపర్‌టెక్ సంస్థ అక్రమంగా నిర్మించిన జంట భవనాలను ఆదివారం కూల్చివేయనున్నారు.

వివరాలు 6లో



జయలలిత మరణంపై నివేదిక

తమిళనాడు దివంగత సీఎం జయలలిత మరణంపై జస్టిస్ ఆర్ముగస్వామి తన నివేదికను ముఖ్యమంత్రి స్టాలిన్‌కు అందజేశారు.

వివరాలు 6లో



హైదరాబాద్‌పై బీజేపీ కుట్ర

మతకల్లోలాలు సృష్టించేందుకు హైదరాబాద్‌పై బీజేపీ సర్జికల్ స్ట్రైక్‌కు కుట్ర పన్నిందని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఆరోపించారు.

వివరాలు 2లో

దేశవ్యాప్తంగా ఈ-క్రాప్

ఏపీ మోడల్‌గా జాతీయ స్థాయిలో అమలుకు సన్నాహాలు

అగ్రిస్టాక్ డిజిటల్ అగ్రికల్చర్ పేరిట పంట నమోదుకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు


- ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రల్లో ప్రయోగాత్మకంగా అమలు.. మిగిలిన రాష్ట్రాల్లో కూడా వెబ్ ల్యాండ్ డేటా ఆధారంగా ఫార్మర్ డేటా రూపకల్పన
- పీఎం కిసాన్ సహా అన్ని పథకాలకు అనుసంధానం చేసే దిశగా అడుగులు
- రేపు జాతీయ స్థాయిలో వ్యవసాయ శాఖ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్
- ఈ-క్రాప్ అమలు తీరుపై అవగాహన కల్పించనున్న ఏపీ వ్యవసాయ శాఖ



"ఈ-క్రాప్ నమోదు ద్వారా వ్యవసాయ రంగానికి సంబంధించి వివిధ పథకాల అమలు, నష్టపరిహారం పంపిణీ సులువుగా మారింది. ఏ ఊళ్లో.. ఎన్ని ఎకరాల్లో.. ఏయే పంటలు వేశారన్న కచ్చితమైన సమాచారం అందుబాటులోకి వస్తోంది. తద్వారా దిగుబడిపై ముందస్తుగా ఓ అంచనాకు రావచ్చు.. ఆయా పంటలకు మార్కెటింగ్ కల్పించే విషయమై సరికొత్త ఆలోచనలతో అడుగులు ముందుకు వేయొచ్చు. ఈ-క్రాప్ వల్ల ఇన్ని సౌలభ్యాలుండటం గమనించిన కేంద్రం.. 'ఏపీ మోడల్ భేష్' అంటూ జాతీయ స్థాయిలో అమలుకు శ్రీకారం చుడుతోంది.

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఈ-క్రాప్ నమోదు వల్ల రైతాంగానికి ఒనగూరుతున్న ప్రయోజనాలను ప్రత్యక్షంగా పరిశీలించిన కేంద్రం.. ఈ విధానాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఏపీని మోడల్‌గా తీసుకొని.. అగ్రిస్టాక్ డిజిటల్ అగ్రికల్చర్ (ఏడీఏ) పేరిట అన్ని రాష్ట్రాల్లో ఈ- క్రాప్ నమోదు చేయాలని కేంద్ర వ్యవసాయ, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాలు జారీ చేసింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనల నుంచి పుట్టిన ఈ కార్యక్రమం మూడేళ్లుగా విజయవంతంగా అమలవుతోంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలందుకుంటోంది. ఈ-క్రాప్ నమోదు ప్రామాణికంగా సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో పాటు వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా రూ.13,500 చొప్పున పెట్టుబడి సాయం, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు, రూ.లక్ష లోపు పంట రుణాలు ఏడాది లోపు చెల్లించిన వారికి వైఎస్సార్ సున్నా వడ్డీ రాయితీ, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు

మిగతా 2వ పేజీలో ▶



శనివారం ఢిల్లీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉదయ్ ఉమేశ్ లలిత్‌తో ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

యు.యు.లలిత్ అనే నేను..

సుప్రీంకోర్టు 49వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం

భారత సుప్రీంకోర్టు 49వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉదయ్ ఉమేశ్ లలిత్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు, మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ తదితరులు పాల్గొన్నారు. జస్టిస్ యు.యు.లలిత్ ఈ ఏడాది నవంబర్ 8న పదవీ విరమణ చేయనున్నారు.

- వివరాలు 6లో

న్యూస్‌రీల్

నేడే జేఈఈ అడ్వాన్స్‌డ్



ఐఐటీల్లో ప్రవేశాలకు సంబంధించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఆదివారం దేశవ్యాప్తంగా జరగనుంది. 1.60 లక్షల మంది దీనికి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అభ్యర్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఎన్టీఏ సూచించింది.

వివరాలు 2లో ▸

అనంతపురంలో ప్రారంభమైన పోక్సో కోర్టు



బాలలపై లైంగిక నేరాల కేసులను విచారించే పోక్సో కోర్టును హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ ప్రవీణ్ కుమార్, జస్టిస్ గంగారావు, జస్టిస్ శ్యాంసుందర్ అనంతపురంలోని బీఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిల్ భవనంలో ప్రారంభించారు.

వివరాలు 13లో ▸

బీజేపీకి మైనార్టీలు, కమ్యూనిస్టులే టార్గెట్



విశాఖలో నిర్వహించిన సీపీఐ 27వ రాష్ట్ర మహాసభలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా శనివారం ప్రారంభోపన్యాసం చేశారు. మైనార్టీలు, కమ్యూనిస్టులే టార్గెట్‌గా బీజేపీ పనిచేస్తోందని ఆయన విమర్శించారు.

వివరాలు 13లో ▸

1,550 కేజీల గంజాయి స్వాధీనం



అనకాపల్లి నుంచి అక్రమంగా తరలిస్తున్న 1,550 కిలోల గంజాయిని కాగిత టోల్‌ప్లాజా వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.31 లక్షలకు పైగా ఉంటుందని తెలిపారు.

వివరాలు 5లో ▸

జూనియర్ కాలేజీలకు మహర్దశ

468 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నాడు-నేడు రెండో దశ

- రూ.280 కోట్లతో మౌలిక సదుపాయాలు
- తల్లిదండ్రులతో కాలేజీ అభివృద్ధి కమిటీల ఏర్పాటు
- వీటి ద్వారానే కమ్యూనిటీ కాంట్రాక్టు విధానంలో పనులు
- కమిటీ సభ్యుల సంతకాలతోనే పనులకు బిల్లుల చెల్లింపు
- నాణ్యతతోపాటు పారదర్శకతకు పెద్దపీట.. మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం



సాక్షి, అమరావతి: మన బడి నాడు-నేడు కింద ప్రభుత్వ స్కూళ్లలో సకల సౌకర్యాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కాలేజీల రూపురేఖలు మార్చేందుకు సంకల్పించింది. నాడు-నేడు రెండో దశ కింద రాష్ట్రంలో 468 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకు రూ.280 కోట్ల వ్యయం చేయనుంది. విద్యార్థుల తల్లిదండ్రులతో కాలేజీ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి.. వీటి ఆధ్వర్యంలో కాలేజీల్లో

మిగతా 2వ పేజీలో ▶

పెద్దపులే.. వారి పెద్దమ్మ



- నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వు ఫారెస్టులో చెంచులది కీలకపాత్ర
- వాటి సంఖ్య పెరుగుదలకు వారి ద్వారానే చర్యలు
- బేస్ క్యాంపుల నుంచి పులుల్ని ట్రాక్ చేస్తున్న చెంచులతో అటవీ శాఖ ప్రత్యేక బృందాలు.. నల్లమలలో వన్యప్రాణుల మధ్యే చెంచుల జీవనం
- వాటితో ఆదిమ జాతి చెంచులది తరతరాల అనుబంధం
- పులుల పరిరక్షణలో చెంచులకు ఇప్పటికే ఎన్టీసీఏ ఎక్సలెన్స్ అవార్డు

3లో

బీడు భూములు సస్యశ్యామలం

ఆరు లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చేందుకు ప్రణాళిక

- 13 జిల్లాల పరిధిలోని 59 మండలాల్లో రూ.555.31 కోట్లతో వాటర్‌షెడ్‌లు
- వర్షపు నీరు నిల్వ ఉండేలా నిర్మాణాలు
- దాదాపు 310 గ్రామాల పరిధిలో 5 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి
- మరో రెండు లక్షల రైతు కూలీ కుటుంబాలకు జీవనోపాధి
- 60-40 నిష్పత్తితో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ఖర్చు
- ఇప్పటికే డీపీఆర్‌లు సిద్ధంచేసిన రాష్ట్ర ప్రభుత్వం.. పథకం అమలుపై రేపు కేంద్ర-రాష్ట్ర అధికారుల భేటీ



సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇప్పటివరకు వర్షాధారంపై మాత్రమే ఆధారపడుతూ వ్యవసాయం చేసుకునే భూములు లేదా ఏ వనరులు లేక బీడుగా ఉండిపోయిన ఆరు లక్షల ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం వాటర్ షెడ్‌ల నిర్మాణం ద్వారా కొత్తగా సాగులోకి తీసుకురాబోతోంది. అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లోని

మిగతా 2వ పేజీలో ▶

బీజేపీ ప్రచారానికి నితిన్, మిథాలీ సై!



జేపీ నడ్డాను సత్కరిస్తున్న సినీ నటుడు నితిన్

- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో వేర్వేరుగా భేటీ
- వివిధ అంశాలపై చర్చ.. మోదీ పాలనపై ప్రశంసలు
- త్వరలో ప్రధాని మోదీ వద్దకు తీసుకెళ్తాం: డా.కె.లక్ష్మణ్

- వివరాలు 2లో





అహ్మదాబాద్‌లోని సబర్మతి రివర్‌ఫ్రంట్ వద్ద నిర్వహించిన 'ఖాదీ ఉత్సవ్'లో 7,500 మందితో కలిసి చరఖా తిప్పుతున్న ప్రధాని మోదీ

స్వావలంబనకు స్ఫూర్తి ఖాదీ

అహ్మదాబాద్‌లో నిర్వహించిన 'ఖాదీ ఉత్సవ్'లో ప్రధాని నరేంద్ర మోదీ
ఖాదీ ఉత్పత్తులను విస్తృతంగా ఉపయోగించాలని పిలుపు
సబర్మతీ నదిపై అటల్ బ్రిడ్జిని ప్రారంభించిన ప్రధాని

6లో

ఇదండీ జగత్



హైదరాబాద్‌పై బీజేపీ సర్జికల్ స్ట్రైక్‌కు కుట్ర

ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపణ

సాక్షి, హైదరాబాద్: విద్వేషపూరిత వ్యాఖ్యలతో మతకల్లోలాలు సృష్టించేందుకు హైదరాబాద్‌పై బీజేపీ సర్జికల్ స్ట్రైక్‌కు కుట్ర పన్నిందని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. అయితే హైదరాబాద్‌వాసులు దానిని చాకచక్యంగా భగ్నం చేశారని కొనియాడారు. శనివారం ఇక్కడి దారుస్సలాంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎవరైనా మతవిద్వేషాలు, హింస గురించి మాట్లాడితే చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బీజేపీ మద్దతు ఇంకా ఉందనేది బహిరంగ రహస్యమని పేర్కొన్నారు.

చైనా బుల్డోజర్లపై మౌనం ఎందుకు?

దేశంలోని బలహీనులపై బుల్డోజర్లు నడుపుతున్నవారు అరుణాచల్ ప్రదేశ్‌లోకి చొచ్చుకు వచ్చిన చైనా బుల్డోజర్లపై ఎందుకు మౌనంగా ఉన్నారంటూ పరోక్షంగా కేంద్ర పాలకులపై ఒవైసీ మండిపడ్డారు. చైనా మనదేశంపై యుద్ధానికి సిద్ధమవుతోందని, తక్షణమే పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపర్చి ఈ అంశంపై చర్చించాలని డిమాండ్ చేశారు. కర్ణాటకలో జరగనున్న ఇండియా–చైనా ఫ్రెండ్‌షిప్ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాల్గొనడమేమిటని ఒవైసీ ప్రశ్నించారు. చైనా విషయంలో ప్రధాని మోదీ మౌనాన్ని కాంగ్రెస్ అంగీకరిస్తున్నదా, లేదంటే లొంగిపోతున్నదా అంటూ నిలదీశారు. 370 ఆర్టికల్ రద్దు తర్వాత ఉగ్రవాదం అంతం కాలేదని, కశ్మీరీ పండిట్ల రక్తపాతం ఇంకా కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గులాం నబీ ఆజాద్ రాజీనామాపై ఒవైసీ స్పందిస్తూ ఆయన కాంగ్రెస్‌ను వీడారని, కాంగ్రెస్‌లోని పాత, పెద్ద నాయకులలో ఆయన ఒకరని, ప్రస్తుతం పాతవారు ఎవరూ ఆ పార్టీలో లేరని అన్నారు.

బీజేపీ ప్రచారానికి నితిన్, మిథాలీ సై!

పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో వేర్వేరుగా భేటీ



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తరఫున ప్రచారం నిర్వహించేందుకు తెలుగు సినీ హీరో నితిన్, నగరానికి చెందిన భారత మహిళా క్రికెట్ మాజీ కెప్టెన్ మిథాలీరాజ్‌లు అంగీకరించారని తెలిసింది. శనివారం నోవాటెల్ హోటల్‌లో మధ్యాహ్నం మిథాలీరాజ్‌తో, రాత్రి నితిన్‌తో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా భేటీ అయ్యారు. వీరి భేటీపై పార్టీ నేత డా.కె.లక్ష్మణ్ స్పందిస్తూ.. ప్రధాని మోదీ పాలన పట్ల ఆకర్షితులమయ్యామని వారిద్దరూ తెలిపారన్నారు. ఎన్నికల ప్రచారానికి సైతం వచ్చేందుకు సంసిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారని ఆయన పేర్కొన్నారు. మళ్లీ ప్రధానిగా మోదీ నాయకత్వం భారత్‌కు అవసరమని వారు చెప్పారని, మోదీని స్వయంగా కలుసుకోవాలని ఉందని వారు కోరగా.. వారిద్దరిని ప్రధాని వద్దకు తీసుకెళ్లాలని నడ్డా తనను ఆదేశించారని తెలిపారు. ఇదిలా ఉండగా, దేశంలో క్రీడల పట్ల అభిప్రాయం మారేందుకు ప్రధాని మోదీ పాలన ఎంతగానో దోహద పడిందని నడ్డాతో భేటీ సందర్భంగా మిథాలీ ప్రశంసించినట్లు తెలిసింది. మోదీ హయాంలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యం లభించిందని.. ఇదే ట్రెండ్ కొనసాగితే రాబోయే అనేక అంతర్జాతీయ క్రీడోత్సవాల్లో భారత్ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కేసీఆర్‌కూ నిజాం గతే

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఫైర్

సాక్షి ప్రతినిధి, వరంగల్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నయా నిజాంలా వ్యవహరిస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా మండిపడ్డారు. అప్పట్లో నిజాం జన సభలు పెట్టొద్దని ఫర్మానా జారీ చేశాడని, అదే ఆయనకు చివరి ఫర్మానా అయిందని చెప్పారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ కూడా సభలు పెట్టొద్దంటున్నారని, నాటి నిజాం తరహాలోనే ప్రజలు కేసీఆర్‌ను కూడా గద్దె దింపి ఇంట్లో కూర్చోబెట్టడం ఖాయమని అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్ర మూడో విడత ముగింపు సందర్భంగా శనివారం హనుమకొండలో నిర్వహించిన బహిరంగ సభలో నడ్డా మాట్లాడారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని బందీ చేసి, ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. కేసీఆర్ అవినీతి ఢిల్లీ వరకు పాకిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎంలా మారిందని, ఆ ప్రాజెక్టు పేరిట ఆయన కుటుంబం వేల కోట్లు దోచుకుందని ఆరోపించారు. తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని నడ్డా పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందన్న ఆరోపణలను పక్కదారి పట్టించేందుకే కేసీఆర్ రాష్ట్రంలో మత చిచ్చు పెట్టి.. ఆ నెపాన్ని బీజేపీపైకి నెడుతున్నారని బండి సంజయ్ చెప్పారు. సభలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ కె.లక్ష్మణ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ బన్సల్, తరుణ్ చుగ్ తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్‌డ్‌ను అధిగమిస్తున్నారు

- పెరుగుతున్న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఉత్తీర్ణులు
- గతంలో 10 శాతం లోపు మందికి మాత్రమే అర్హత మార్కులు
- తాజాగా 30 శాతం వరకు నమోదు
- 2007లో కేవలం 3 శాతం లోపే ఉత్తీర్ణులు
- 2014 నుంచి క్రమంగా పెరుగుతున్న అర్హుల సంఖ్య
- గతేడాది 41,862 మందికి అర్హత మార్కులు



సాక్షి, అమరావతి: దేశంలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు.. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)ల్లో చదవాలని ప్రతి విద్యార్థి కోరుకుంటాడంటే అతిశయోక్తి కాదు. అయితే వీటిలో ప్రవేశానికి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్, అడ్వాన్స్‌డ్ అత్యంత క్లిష్టమైనవి. అడ్వాన్స్‌డ్‌లో మంచి ర్యాంకులు సాధిస్తేనే ఐఐటీల్లో సీట్లు లభిస్తాయి. ర్యాంకులు సాధించడం అటుంచి ఈ పరీక్షల్లో అర్హత మార్కులు సాధించడమే ఒకప్పుడు కష్టంగా ఉండేది. 15 ఏళ్ల క్రితం ఐఐటీలు, ఎన్ఐటీల సంఖ్య తక్కువగా ఉండటమే ఇందుకు కారణం. అంతేకాకుండా వీటికి శిక్షణ ఇచ్చే విద్యా సంస్థలు కూడా చాలా తక్కువ సంఖ్యలో ఉండేవి. నాణ్యమైన మెటీరియల్ కొరత కూడా ఉండేది. అయితే 2008 నుంచి కొత్త ఐఐటీలు, ఎన్ఐటీలు ఏర్పాటయ్యాయి. అంతేకాకుండా శిక్షణా కేంద్రాలూ పెరిగాయి. ఇంటర్నెట్ సౌకర్యం కూడా అందుబాటులోకి రావడంతో ఆన్‌లైన్ శిక్షణ కూడా అందుబాటులో కొచ్చింది. దీంతో ఐఐటీల్లో సీటు సాధించేవారి సంఖ్య పెరిగింది. 2007లో ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో కేవలం 3 శాతంలోపు మాత్రమే ఉన్న ఉత్తీర్ణుల సంఖ్య తాజాగా 30 శాతం వరకు చేరడం ఇందుకు నిదర్శనం. గతంలో ఐఐటీ–జేఈఈగా, జేఈఈ మెయిన్‌గా, ఏఐఈఈఈగా వేర్వేరు పేర్లతో కొనసాగిన ప్రవేశ పరీక్షలు ప్రస్తుతం జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్‌గా కొనసాగుతున్నాయి.

ప్రవేశానికి రెండంచెల విధానం..

ఎన్ఐటీలు, ఐఐటీల్లో ప్రవేశానికి 2013 నుంచి జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్‌లను ప్రవేశపెట్టారు. ఈ పరీక్షల కోసం ప్రస్తుతం 10 లక్షల మందికిపైగా పోటీ పడుతున్నారు. ఏక పరీక్ష విధానం ఉన్నప్పుడు కూడా అభ్యర్థులు లక్షల్లోనే పరీక్ష రాసేవారు. ఐఐటీ ప్రవేశపరీక్షలో క్వాలిఫై అయినవారు 2007లో 2.96 శాతం, 2008లో 2.77 శాతం, 2009లో 2.60, 2010లో 2.87, 2011లో 2.81, 2012లో 5.02 శాతం మంది ఉన్నారు. 2013 నుంచి రెండు విడతల వడపోత విధానం (జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్) అమల్లోకి వచ్చాక మెయిన్ పరీక్ష దాటుకుని అడ్వాన్స్‌డ్ పరీక్ష దాకా వచ్చే అభ్యర్థుల సంఖ్య తగ్గింది. 2013లో అడ్వాన్స్‌డ్ పరీక్షకు 1,26,749 మంది దరఖాస్తు చేయగా 1,15,971 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 20,834 మంది (17.96 శాతం) అర్హత మార్కులు సాధించారు. 2014లో 22.70, 2015లో 22.47, 2016లో 24.76, 2017లో 31.99 శాతం, 2018లో 20.61, 2019లో 23.99 శాతం, 2020లో 28.64 శాతం, 2021లో 29.19 శాతం మంది అడ్వాన్స్‌డ్ పరీక్షలో క్వాలిఫై అయ్యారు.

నేడే జేఈఈ అడ్వాన్స్‌డ్

సాక్షి, హైదరాబాద్: దేశంలోని ఐఐటీల్లో ప్రవేశాలు పొందేందుకు ఉద్దేశించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఆదివారం దేశవ్యాప్తంగా జరగనుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నేతృత్వంలో జరిగే ఈ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. జూలైలో జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్షకు దేశవ్యాప్తంగా 8లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2.5 లక్షల మంది అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత సాధించారు. అయితే, కేవలం 1.60 లక్షల మంది అడ్వాన్స్‌డ్‌కు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ పరీక్షకు సంబంధించిన పేపర్–1 ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, పేపర్–2 మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఉంటాయి. నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోకి అనుమతించబోమని ఎన్‌టీఏ పేర్కొంది. అభ్యర్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించింది. ఈసారి పేపర్–1, పేపర్–2 కూడా నెగెటివ్ మార్కింగ్ ఉంటుందని ప్రకటించింది. సరైన జవాబు రాస్తే 4 మార్కులు, సమాధానం తప్పయితే ఒక మార్కు మైనస్ అవుతుంది. ఐఐటీలు, జాతీయ ఇంజనీరింగ్ సంస్థలు, కేంద్ర ప్రభుత్వనిధులతో నడిచే ఇతర సంస్థల్లో దాదాపు 50 వేల వరకు ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయి. జేఈఈ మెయిన్స్ ర్యాంకు ద్వారా నిట్‌లో, అడ్వాన్స్‌డ్ ర్యాంకు ద్వారా ఐఐటీల్లో సీట్లు పొందే వీలుంది.

టీఎస్ఐసెట్‌లో తొలి 3 ర్యాంకులు ఏపీ విద్యార్థులవే



దంతాల పూజిత వర్ధన్ (1వ ర్యాంకర్)



ఉమేష్‌చంద్రరెడ్డి (2వ ర్యాంకర్)



కాట్రగడ్డ జితిన్‌సాయి (3వ ర్యాంకర్)

కేయూ క్యాంపస్(వరంగల్): తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2022–2023 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కుగాను జూలై 27, 28 తేదీల్లో నిర్వహించిన టీఎస్ఐసెట్–2022 ప్రవేశ పరీక్ష ఫలితాలు, ఫైనల్ కీని శనివారం విడుదల చేశారు. తెలంగాణలోని 14 రీజియన్ సెంటర్లు, ఏపీలో 4 రీజియన్ సెంటర్ల పరిధిలో నిర్వహించిన టీఎస్ ఐసెట్‌కు 68,781 మంది అభ్యర్థులు హాజరుకాగా, 61,613 మంది(89.58%)ఉత్తీర్ణులయ్యారు. అందులో పురుషులు 33,855 మంది పరీక్షకు హాజరుకాగా 30,409 మంది (89.82%), మహిళలు 34,922మందికి 31,201మంది (89.34%)ఉత్తీర్ణులయ్యారు. ట్రాన్స్‌జెండర్లు నలుగురు హాజరుకాగా అందులో ముగ్గురు ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల్లో 20 ర్యాంకులు ప్రకటించగా అందులో మొదటి మూడు ర్యాంకులు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు దక్కాయి. వీరిలో గుంటూరుకు చెందిన దంతాల పూజితవర్ధన్ 170.61 మార్కులు సాధించి ఫస్ట్ ర్యాంక్ పొందగా, వైఎస్సార్ కడపకు చెందిన అంబవరం ఉమేష్‌చంద్రరెడ్డి రెండో ర్యాంకు (167.36 మార్కులు), గుంటూరుకే చెందిన కాట్రగడ్డ జితిన్‌సాయి మూడో ర్యాంకు (166.74 మార్కులు) సాధించారు. నాలుగో ర్యాంకు తెలంగాణకు చెందిన మహబూబాద్ జిల్లా కేసముద్రం వాసి, 8వ ర్యాంకు వరంగల్ జిల్లా వాసి దక్కించుకున్నారు. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన త్రివేది సువర్ణ సాత్విక (151.20 మార్కులు) పదో ర్యాంక్ పొందారు. ఫలితాలు టీఎస్ఐసెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

కార్డినల్‌గా బాధ్యతలు స్వీకరించిన పూల ఆంథోనీ

రాంగోపాల్‌పేట్: హైదరాబాద్ ఆర్చ్ బిషప్ మోస్ట్ రెవరెండ్ డాక్టర్ పూల ఆంథోనీ కార్డినల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే పోప్ ఫ్రాన్సిస్ పూల ఆంథోనీని కార్డినల్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆంథోనీ రోమ్ వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ బసలికాలో పోప్ ఫ్రాన్సిస్ చేతుల మీదుగా భారత కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం 7.30 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కార్డినల్‌గా నియమితులైన మొట్టమొదటి వ్యక్తి పూల ఆంథోనీ. ఈ సందర్భంగా రోమన్ క్యాథలిక్ చర్చిలకు చెందిన సభ్యులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు.

జూనియర్ కాలేజీలకు మహర్దశ

▶ మొదటి పేజీ తరువాయి

నాడు–నేడు కింద పనులు చేపట్టాలని స్పష్టం చేసింది. ఈ మేరకు విద్యా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ ఇటీవల మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేపట్టే నాడు–నేడు పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. అంతేకాకుండా బిల్లుల చెల్లింపులో పారదర్శకతకు పెద్దపీట వేయాలని మార్గదర్శకాల్లో పేర్కొంది.

మార్గదర్శకాలు ఇవి..

- ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నాడు–నేడు కింద రన్నింగ్ వాటర్‌తో కూడిన టాయిలెట్లు, తాగునీటి సరఫరా పనులు, ఇతర మేజర్, మైనర్ పనులు, కాలేజీ క్యాంపస్‌కు పెయింటింగ్, విద్యుదీకరణ, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, క్లాస్ రూమ్ ఫర్నీచర్, గ్రీన్ చాక్‌బోర్డు, కాంపౌండ్ వాల్ పనులను చేపట్టాలి.



నెల్లూరులోని జూనియర్ కళాశాల

- కాలేజీ ప్రిన్సిపాల్ కన్వీనర్‌గా.. విద్యార్థుల తల్లిదండ్రులతో మొత్తం 8 మంది సభ్యులతో కాలేజీ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయాలి. ఇద్దరు కాలేజీ విద్యార్థుల తల్లులు, ఒక విద్యార్థి తండ్రి, క్రియాశీలకంగా ఉండే ఇద్దరు అధ్యాపకులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్, ఇంజనీర్, దాతలు ఎవరైనా ఉంటే వారు కమిటీ సభ్యులుగా ఉంటారు.
- కమ్యూనిటీ కాంట్రాక్ట్ విధానంలో అభివృద్ధి కమిటీలు నాడు–నేడు పనులను చేపట్టాలి.
- కాలేజీ అభివృద్ధి కమిటీ సభ్యుల పేరుతో జాయింట్ బ్యాంకు ఖాతాను తెరవాలి. కాలేజీ దగ్గరలో ఏ బ్యాంకులో ఖాతా తెరవాలో కమిటీ సమావేశమై తీర్మానం చేయాలి. దీని ప్రకారం.. కాలేజీ అభివృద్ధి కమిటీ పేరుతో ఆ బ్యాంకులో ఖాతా తెరవాలి. ఆ ఖాతా ద్వారానే సంబంధిత కాలేజీ నాడు–నేడు పనులకు నిధులను ఖర్చు పెట్టాలి. చెక్‌ల ద్వారానే చెల్లింపులు చేయాలి. చెక్‌లపై ప్రిన్సిపాల్ సంతకంతో పాటు మిగతా ఏడుగురు సభ్యుల సంతకాలు తప్పనిసరి.
- నాడు–నేడు పనులను స్థానిక మేస్త్రీ, కూలీల ద్వారా చేపట్టాలి. అవసరమైన సామగ్రిని కూడా స్థానికంగానే ప్రభుత్వం నిర్ధారించిన ధరకు కొనుగోలు చేయాలి. కమిటీ నిర్ధారించిన ధరలను మినిట్స్ బుక్‌లో రికార్డు చేయాలి. ఈ విషయంలో ఇంజనీర్.. కమిటీకి తగిన సూచనలు చేయాలి.
- కమిటీ సభ్యులంతా వారంలో ఒకరోజు సమావేశం కావాలి. కాలేజీలో చేపట్టాల్సిన పనులు, మౌలిక వసతులపై నిర్ణయం తీసుకోవాలి. కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించకూడదు.
- కమిటీ తీసుకున్న నిర్ణయాల మేరకే సామగ్రి కొనుగోలు, బిల్లుల చెల్లింపులు జరగాలి. ప్రతి చెల్లింపులకు కమిటీ తీర్మానం తప్పనిసరిగా ఉండాలి. ఖర్చు చేసిన ప్రతి రూపాయి, పనులకు సంబంధించిన వివరాలన్నీ పక్కాగా పుస్తకంలో నమోదు చేయాలి.
- పనులకు మెటీరియల్ కొనుగోలు కోసం కమిటీ సభ్యులందరూ మార్కెట్‌కు వెళ్లి మెటీరియల్ నాణ్యత, ప్రమాణాలను స్వయంగా పరిశీలించాలి.
- నాడు–నేడు కార్యక్రమంలో వినియోగించే మెటీరియల్ కనీసం 75 ఏళ్లపాటు మన్నికతో ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- కాలేజీ అభివృద్ధి కమిటీ సభ్యుల సూచనల మేరకు ఇంజనీర్ అంచనాలను రూపొందించాలి.
- పనులను ఏప్రిల్–2023 నాటికి పూర్తి చేయాలి.

దేశవ్యాప్తంగా ఈ–క్రాప్

▶ మొదటి పేజీ తరువాయి

సీజన్ ముగియకుండానే పంట నష్టపరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ), వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాలు అందిస్తున్నారు. భూయజమానులకే కాకుండా, సెంటు భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలుదారులకు కూడా ఈ క్రాప్ నమోదే అర్హతగా వైఎస్సార్ రైతు భరోసాతో సహా అన్నిరకాల పథకాలు అందిస్తున్నారు. ఈ క్రాప్ అమలులోకి వచ్చాక వ్యవసాయ, ఉద్యాన, పట్టు, పశుగ్రాసం, ఆక్వా పంటలన్నీ కలిపి ఖరీఫ్ 2020లో 124.92 లక్షల ఎకరాలు, రబీ 2020–21లో 83.77 లక్షల ఎకరాలు, ఖరీఫ్ 2021లో 112.26 లక్షల ఎకరాలు, రబీ 2021–22లో 82.59 లక్షల ఎకరాల్లో ఈ–క్రాప్ జరిగింది.

ఏపీలో ఈ–పంట నమోదు ఇలా..

- నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (ఎన్ఐసీ) సౌజన్యంతో ప్రత్యేకంగా డిజైన్ చేసిన యాప్ ద్వారా వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ సహాయకులు ఈ–పంట నమోదు చేస్తున్నారు. వెబ్‌ల్యాండ్, సీసీఆర్సీ (పంట సాగు హక్కు పత్రం) డేటా ఆధారంగా వాస్తవ సాగుదారులు సీజన్ వారీగా ఏ సర్వే నంబర్‌లో ఏ రకాల పంటలు ఏ వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ సాగు చేస్తున్నారో ఆర్బీకేల్లో నమోదు చేస్తున్నారు.
- ఆ తర్వాత క్షేత్రస్థాయి పరిశీలనలో జియో కోఆర్డినేట్స్‌తో సహా పంట ఫొటోను అప్‌లోడ్ చేసి, చివరగా రైతుల సోషల్ స్టేటస్ తెలుసుకునేందుకు వీలుగా వారి వేలి ముద్రలు తీసుకుని.. డిజిటల్ రసీదు వారి ఫోన్ నంబర్‌కు పంపిస్తున్నారు.
- ఈ పంట నమోదును వీఏఏ/వీహెచ్ఏ, వీఆర్ఏ ధ్రువీకరించగానే ఫిజికల్ రసీదు అందజేస్తారు.

పంట సాగు హక్కు పత్రం కలిగిన రైతులతో పాటు ఆ కార్డుల్లేని రైతుల పంట వివరాలను కూడా నమోదు చేస్తున్నారు.

- ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 96.41 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, 43.35 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతుంటే.. ఇప్పటివరకు 35 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, 20 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు నమోదు చేశారు. సెప్టెంబర్ 15కల్లా ఈ పూర్తిచేసి, సోషల్ ఆడిట్ కోసం ఆర్బీకేల్లో ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రాష్ట్రాల వారీగా స్టీరింగ్ కమిటీలు

- ఏపీలో ఈ–క్రాప్‌ను మోడల్‌గా తీసుకొని అగ్రిస్టాక్ డిజిటల్ అగ్రికల్చర్ (ఏడీఏ) అమలుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఏడీఏ ద్వారా పంటల సాగు ఆధారంగా రైతుల డేటా బేస్‌ను రూపొందిస్తున్నారు. ఇప్పటి వరకు వెబ్ ల్యాండ్ డేటానే అన్నింటికీ ఆధారం. దీన్ని బట్టే పీఎం కిసాన్‌తో సహా ఇతర పథకాలను కేంద్రం అమలు చేస్తోంది. ఇక నుంచి సీజన్ వారీగా పంటల సాగు ఆధారంగా రైతుల డేటాను తయారు చేసి, ఆ మేరకు వారికి సంక్షేమ ఫలాలు అందించాలని సంకల్పించింది.
- వెబ్ ల్యాండ్ డేటా ఆధారంగా జియో రిఫరెన్స్, విలేజ్ మ్యాప్, జీఐఎస్, ఆధార్ అథంటికేషన్, ఈ–కేవైసీలను అనుసంధానిస్తూ సీజన్ వారీగా రియల్ టైం క్రాప్ సర్వే చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం విధివిధానాల కోసం రాష్ట్ర స్థాయిలో స్టీరింగ్ కమిటీలు, అమలు కోసం జిల్లా స్థాయిలో ఇంప్లిమెంటింగ్ కమిటీలు నియమించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.
- ఈ డేటాతో పీఎం కిసాన్‌తో పాటు పీఎంఎఫ్‌బీవై వంటి సంక్షేమ పథకాలను అనుసంధానించాలని భావిస్తోంది. ఇప్పటికే ఏపీని ఆదర్శంగా తీసుకొని తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రాల్లో ప్రయోగాత్మకంగా ఈ– పంట నమోదుకు శ్రీకారం చుట్టారు. ఇదే బాటలో జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల్లో అమలు చేసేందుకు కేంద్రం కార్యాచరణ సిద్ధం చేసింది.
- ఇందుకోసం సోమవారం జాతీయ స్థాయిలో వ్యవసాయ శాఖ కార్యదర్శులు, కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబోతోంది. కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి మనోజ్ అహూజా ఆదేశాల మేరకు ఏపీ వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, స్పెషల్ కమిషనర్ చేవూరు హరికిరణ్ రాష్ట్రంలో అమలవుతున్న ఈ–పంట నమోదుపై అవగాహన కల్పించనున్నారు.

కేంద్రానికి ఏపీ ఆదర్శం




ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న ఆలోచనలకు దక్కిన అరుదైన గౌరవమిది. ఏపీని ఆదర్శంగా తీసుకుని అగ్రిస్టాక్ డిజిటల్ అగ్రికల్చర్ పేరిట జాతీయ స్థాయిలో ఈ పంట నమోదుకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఏపీ బాటలోనే వాస్తవ సాగుదారుల డేటాను రూపొందించి పీఎం కిసాన్‌తో సంక్షేమ ఫలాలు అమలు చేయాలని కేంద్రం నిర్ణయించడం నిజంగా శుభ పరిణామం.

– పూనం మాలకొండయ్య, స్పెషల్ సీఎస్, వ్యవసాయ శాఖ

పదవీ విరమణ ప్రయోజనాలు ఎలా ఆపుతారు?

- అప్పీల్ పెండింగ్‌లో ఉన్నా అలా ఆపే అధికారం అధికారులకు లేదు
- శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు పెండింగ్‌లో లేనప్పుడు పెన్షన్ వంటివి ఆపరాదు
- భార్య లేఖ రాసిందని పదవీ విరమణ ప్రయోజనాలు ఆపుతారా?
- అధికారుల తీరును తప్పుపట్టిన హైకోర్టు
- పిటిషనర్‌కు మూడు నెలల్లో పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించాలని ఆదేశం



సాక్షి, అమరావతి: భార్య నమోదు చేసిన వరకట్న వేధింపుల కేసులో కింది కోర్టు నిర్దోషిగా విడుదల చేసినా.. అప్పీల్ పెండింగ్‌లో ఉందన్న కారణంతో ఓ ఉద్యోగి పదవీ విరమణ ప్రయోజనాలను నిలిపేయడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. నిర్దోషిగా తేలిన ఉద్యోగి పదవీ విరమణ ప్రయోజనాలను లేదా పెన్షన్‌ను నిలుపుదల చేసే అధికారం ప్రభుత్వానికి లేదంది. సహేతుక కారణాలు లేకుండా పెన్షన్ లేదా పదవీ విరమణ ప్రయోజనాలను నిలిపేయడం రాజ్యాంగ విరుద్ధమని తేల్చిచెప్పింది. శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు గానీ, శాఖాపరమైన జ్యుడిషియల్ ప్రొసీడింగ్స్ గానీ పెండింగ్‌లో లేనప్పుడు ఉద్యోగికి చెల్లించాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలను నిలుపుదల చేయడం ఎంతమాత్రం సరికాదని హైకోర్టు స్పష్టం చేసింది. అప్పీల్, రివిజన్ పెండింగ్‌లో ఉన్న కారణం చూపితే, ఆ వివాదానికి అంతం ఉండదని, అవి తేలేంత వరకు నిర్దోషి అయిన ఆ ఉద్యోగికి పదవీ విరమణ ప్రయోజనాలు దక్కకుండా పోతాయని తెలిపింది. అప్పీల్, రివిజన్, స్పెషల్ లీవ్ పిటిషన్.. ఇలా పిటిషన్లు దాఖలు చేసుకుంటూ వెళుతూనే ఉంటారంది. అందువల్ల అప్పీల్, రివిజన్ తదితర జ్యుడిషియల్ ప్రొసీడింగ్స్ పెండింగ్‌లో ఉన్నాయన్న కారణంతో పదవీ విరమణ ప్రయోజనాలను నిలుపుదల చేసే అధికారం పెన్షన్ రూల్స్ కింద ప్రభుత్వానికి ఎంత మాత్రం లేదంది. అందువల్ల పిటిషనర్‌కు చెల్లించాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలను మూడు నెలల్లో విడుదల చేయాలని, లేని పక్షంలో పొందాల్సిన మొత్తాన్ని 18 శాతం వడ్డీతో కలిపి పొందే హక్కు పిటిషనర్‌కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర్‌రావు ఇటీవల తీర్పు వెలువరించారు.

భార్య లేఖతో ఆపిన అధికారులు..

సేవా సుదర్శనరావు పశ్చిమ గోదావరి జిల్లా జీలుగుమిల్లి మండలం కనకపురంలోని ఎంపీ ఎలిమెంట్రీ స్కూల్‌లో ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్‌గా పని చేసి 2011లో పదవీ విరమణ చేశారు. తర్వాత ఆయనకు చెల్లించాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలను విద్యాశాఖ అధికారులు ఇవ్వలేదు. కాగా, సుదర్శనరావు భార్య జయమ్మ 2008లో ఆయనపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనకు శిక్ష పడింది. దీనిపై ఆయన అప్పీల్ దాఖలు చేయగా కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. దీంతో జయమ్మ హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. ఆ కేసు అక్కడ పెండింగ్‌లో ఉంది. సుదర్శనరావుకు చెల్లించాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించవద్దంటూ జయమ్మ విద్యాశాఖ అధికారులకు లేఖ రాశారు. నిర్దోషిగా కోర్టు తేల్చాక కూడా అధికారులు తనకు పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించకపోవడంతో సుదర్శనరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

యజమాని దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండవు..

పిటిషనర్ తరఫు న్యాయవాది గొట్టుముక్కల అరిస్టాటిల్ వాదనలు వినిపిస్తూ.. పెన్షన్ వంటి పదవీ విరమణ ప్రయోజనాలు యజమాని దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండవని, అవి ఉద్యోగి హక్కు అని తెలిపారు. పిటిషనర్‌పై ఎలాంటి శాఖాపరమైన విచారణలు, క్రమశిక్షణ చర్యలు, జ్యుడిషియల్ ప్రొసీడింగ్స్ పెండింగ్‌లో లేవన్నారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సుదర్శనరావును నిర్దోషిగా ప్రకటిస్తూ కింది కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన భార్య హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. అధికారుల తీరును తప్పుపట్టారు.

బీడు భూములు సస్యశ్యామలం

▶ మొదటి పేజీ తరువాయి

59 మండలాల పరిధిలో వర్షపు నీటిని ఎప్పటికప్పుడు అక్కడే నిల్వ ఉంచేలా రూ.555.31 కోట్లతో వాటర్‌షెడ్‌ల నిర్మాణం చేపట్టాలని సంకల్పించింది. ఈ ఖర్చును 60–40 నిష్పత్తిలో కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా భరించనున్నాయి. వీటి నిర్మాణం పూర్తయితే మొత్తం 310 గ్రామ పంచాయతీల పరిధిలోని దాదాపు ఐదు లక్షల రైతు కుటుంబాలకు సంబంధించిన 6,03,938 ఎకరాలకు (2,44,405 హెక్టార్లు) సాగునీటి వసతి మెరుగుపడుతుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి అధికారులు వెల్లడించారు. అంతేకాక.. ఆయా గ్రామాల్లో మరో రెండు లక్షల దాకా రైతు కూలీ కుటుంబాలకు ఆదాయ మార్గాలు పెరిగేలా వివిధ రకాల జీవనోపాధుల కల్పనకు ప్రభుత్వం ఆర్థిక సహాయం కూడా అందించనుంది.

ఫలితాల సాధనే ధ్యేయంగా..

వాటర్‌షెడ్‌ల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈసారి వినూత్న ఫలితాల సాధనే ధ్యేయంగా చేపట్టబోతోంది. వాటి నిర్మాణ సమయంలోనే ఆయా గ్రామాల్లో నిర్ణీత లక్ష్యం మేరకు బీడు, బంజరు భూములకు సాగునీరు వసతి మెరుగుపడుతుందా లేదా అన్నది పరిశీలన, సమీక్షలు చేసుకుంటూ రెండు నుంచి ఐదేళ్ల మధ్య కాలంలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఈ ఏడాది మార్చి నుంచి ఆయా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ ప్రాంతంలో ఎలాంటి నిర్మాణం చేపట్టాలన్నది అంచనా వేశారు. అలాగే, సమగ్ర ప్రణాళిక (డీపీఆర్)లు కూడా అధికారులు సిద్ధంచేశారు.

రేపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమీక్ష

ఇక కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో చేపడుతున్న ఈ కార్యక్రమంపై రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో ఉండే భూ వనరుల (ల్యాండ్ రిసోర్స్) విభాగం అదనపు కార్యదర్శి హుకుంసింగ్ మీనా ఆదివారం రాష్ట్రానికి రానున్నారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సోమవారం తొలుత సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులతోనూ ఆయన భేటీ అవుతారు.

కొత్తగా వాటర్‌షెడ్‌ల ద్వారా సాగునీటిని పెంపొందించే భూముల వివరాలు..

జిల్లా	మండలాలు (హెక్టార్లలో)	విస్తీర్ణం	ఖర్చు (రూ.కోట్లలో)
అనంతపురం	7	23,303	63.47
శ్రీసత్యసాయి	3	9,027	25.27
కర్నూలు	5	24,276	53.41
నంద్యాల	2	9,763	21.48
వైఎస్సార్	9	39,613	87.15
అన్నమయ్య	10	47,218	103.88
చిత్తూరు	7	27,542	60.59
ప్రకాశం	8	30,672	67.48
అనకాపల్లి	2	10,000	22.00
అల్లూరి జిల్లా	1	5,000	11.00
విశాఖపట్నం	1	5,000	11.00
పార్వతీపురం మన్యం	1	4,827	10.62
విజయనగరం	3	8,164	17.96
మొత్తం	59	2,44,405	555.31

క్లుప్తంగా

ఎరువులు, యూరియా సరఫరాపై చొరవ చూపండి

కేంద్ర మంత్రికి ఎంపీ లావు వినతి



సాక్షి, న్యూఢిల్లీ: ఖరీఫ్ సీజన్‌లో ఏపీకి చేసిన కేటాయింపులకు అనుగుణంగా ఎరువులు, యూరియా లోటు లేకుండా సంబంధిత కంపెనీల ద్వారా సరఫరా చేయాలని కేంద్ర రసాయనాల, ఎరువుల శాఖ మంత్రి మన్సుక్ మాండవీయను వైఎస్సార్‌సీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అభ్యర్థించారు. ఢిల్లీలో శనివారం ఆయన కేంద్రమంత్రిని కలసి రాష్ట్రానికి ఎరువుల సరఫరాపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఖరీఫ్‌లో ప్రధాన పంటలైన వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, పప్పుధాన్యాల సాగు చురుగ్గా సాగుతోందని, రాష్ట్రంలో మెజారిటీ ప్రాంతాల్లో బేసల్ డోస్‌గా డీఏపీ అవసరం ఉందని వివరించారు. రాష్ట్రంలో ఉన్న 19,616 మెట్రిక్ టన్నుల ఎరువుల లోటును తీర్చేందుకు..చంబల్ ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ద్వారా 14,000 మెట్రిక్ టన్నులను, గ్రీన్ స్టార్ ద్వారా 5,616 మెట్రిక్ టన్నులను ఏపీకి అందించాలని కోరారు. ఏపీలో ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు చురుగ్గా సాగుతున్నందున రైతుల తక్షణ అవసరాలను తీర్చేందుకు కృష్ణపట్నం, కాకినాడ, వైజాగ్ పోర్టుల ద్వారా డీఏపీని సరఫరా చేయాలని కోరారు.

వచ్చే నెలలో పెన్నా, సంగం బ్యారేజీల ప్రారంభం



సభాస్థలిని పరిశీలిస్తున్న మంత్రులు, కలెక్టర్, ఎస్పీ

- మొదటి వారంలో జాతికి అంకితం చేయనున్న సీఎం జగన్
- బ్యారేజీ, సభా స్థలిని పరిశీలించిన మంత్రులు అంబటి, కాకాణి

సంగం: నెల్లూరు పెన్నా బ్యారేజీ, సంగంలోని మేకపాటి గౌతమ్‌రెడ్డి బ్యారేజీలను వచ్చే నెల మొదటి వారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేస్తారని జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. శనివారం సంగంలోని మేకపాటి గౌతమ్‌రెడ్డి బ్యారేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు, ఎస్పీ విజయారావు, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జల వనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణ రెడ్డితో కలసి మంత్రులు పరిశీలించారు. తొలుత సంగం సమీపంలోని గురుకుల పాఠశాలకు ఎదురుగా బహిరంగ సభ నిర్వహించనున్న ప్రదేశంతో పాటు హెలీ ప్యాడ్‌ను పరిశీలించారు. ఏఎస్పీలు చౌడేశ్వరి, హిమవతి, తెలుగు గంగ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ హరినారాయణరెడ్డి, సోమశిల ఎస్ఈ వెంకట రమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దపులే వారి పెద్దమ్మ

నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వు ఫారెస్టులో చెంచులదే కీలకపాత్ర

అది దట్టమైన నల్లమల అడవి.. అందులో నడుచుకుంటూ వెళ్తున్న ఐదుగురు వ్యక్తులు ఏవో పాదముద్రలు చూసి ఆగిపోయారు. అవేమిటని నిశితంగా పరిశీలించారు. పెద్దపులి అడుగులుగా (పగ్ మార్క్) నిర్ధారించారు. అంటే దగ్గర్లోనే పులి ఉన్నట్లు గ్రహించారు. ఇంకా ముందుకెళ్తే ప్రమాదమని భావించి అక్కడే ఆగిపోయారు. ఆ అడుగుల ముద్ర చుట్టూ చిన్నచిన్న రాళ్లు పెట్టి వాటిపైన ఒక పారదర్శక అద్దం పెట్టారు. దానిపై స్కెచ్‌తో ఆ అడుగుల్ని గీశారు. అలాగే, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో కూడా ఆ పాదముద్రను సేకరించి వెనుదిరిగారు.

- (నల్లమల నుంచి సాక్షి ప్రతినిధి బి. ఫణికుమార్)

ఆ ఐదుగురు ఎవరో కాదు.. పులుల రక్షకులు. నల్లమలలో జీవించే చెంచులు వారు. వన్యప్రాణుల మధ్యే వారి జీవనం. వాటితో తరతరాల అనుబంధం వారిది. ప్రకాశం జిల్లా దోర్నాల సమీపంలోని రోళ్లపెంట బేస్ క్యాంపు వద్ద వాళ్లు పనిచేస్తున్నారు. వాళ్ల పేర్లు.. దంసం గురవయ్య, దాసరి నాగన్న, దంసం మొగిన్న, దార బయన్న, అంజి నాయక్. దేశంలోనే అతి పెద్దదైన నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్టులో పులుల సంఖ్య ఏటా పెరుగుతుండడంలో అటవీ శాఖతోపాటు నల్లమల చెంచుల పాత్ర ఎంతో కీలకమైంది. ప్రపంచవ్యాప్తంగా పులుల మనుగడ ప్రశ్నార్థకమవుతున్న సమయంలో ఈ ప్రాంతంలో వాటి ఆవాసాలు సురక్షితంగా ఉండడానికి ఈ చెంచులే ప్రధాన కారణం. నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉన్న నల్లమల అడవుల్లో పులుల రక్షణ బాధ్యత వారిదే. ఏడేళ్ల క్రితం అక్కడ కేవలం 37 మాత్రమే పులులు ఉంటే ఇప్పుడు వాటి సంఖ్య 73కి పెరిగింది. అటవీ శాఖ తాజా పులుల గణనలో ఈ విషయం తేలింది.

63 బేస్‌క్యాంపుల బాధ్యత వీరికే..

అడవిలోనే పుట్టి అడవిలోనే పెరిగే చెంచులకు అక్కడి దారులు, నీటి చెలమలు, పులులు, మిగిలిన వన్యప్రాణులు, వాటి జీవన విధానం గురించి పూర్తిగా తెలుసు. పులుల్ని వారు పెద్దమ్మగా భావిస్తారు. అందుకే వాటిని సంరక్షిస్తారు. ఆంధ్రా ప్రాంతంలో ద్రవిడుల కంటే ముందు నుంచి చెంచులు నివసిస్తున్నారనే వాదన ఉంది. అనాదిగా నల్లమలలో వన్యప్రాణులతో కలిసి వారు జీవిస్తున్నారు. అడవి ఉంటేనే తమ మనుగడ ఉంటుందని వారు నమ్ముతారు. అందుకే అడవిని, అందులోని వన్యప్రాణుల్ని సంరక్షిస్తారు. వీరికి అడవి ఆనుపానులు తెలుసు కనుకే వారి ద్వారానే అటవీ శాఖ పులుల సంరక్షణను చేపట్టింది. ఇందులో భాగంగా.. ఆత్మకూరు, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల అటవీ డివిజన్లలో మొత్తం 63 బేస్ క్యాంపుల బాధ్యతను వారికే అప్పగించింది. అక్కడి నుంచే పులులు, ఇతర వన్యప్రాణులు, అటవీ సంరక్షణను చేపడుతున్నారు. ప్రతి బేస్ క్యాంపులో ఐదుగురు చెంచులతో ఒక బృందం ఏర్పాటుచేశారు. వీరిని పంచ పాండవులుగా పిలుస్తారు. అనేక తరాలుగా పులులు, ఇతర వన్యప్రాణుల రక్షణలో చెంచులు భాగమయ్యారు. ఫ్రంట్‌లైన్‌లో ఉండి దట్టమైన అడవుల్లో పులులు, ఇతర జంతువులను ట్రాక్ చేయడంతోపాటు వాటి రక్షణ, అడవిలో పెట్రోలింగ్, సమాచారం సేకరించడానికి పనిచేస్తున్నారు. బేస్ క్యాంపులు వచ్చాక.. అంతకుముందు కూడా అటవీ శాఖాధికారులు వీళ్ల ద్వారానే నల్లమలలో పెట్రోలింగ్ చేస్తున్నారు.

చెంచులు ఏం చేస్తారంటే..

- చెంచులకు అటవీ శాఖ శిక్షణనిచ్చింది. మొబైల్‌లో జీపీఎస్ ద్వారా అడవిలో తిరగడం, చెట్లకు కెమేరా ట్రాప్‌లు అమర్చడం, పులుల అడుగులు గుర్తించి ఆ ముద్రలను సేకరించడం వీరి ప్రధాన విధులు.
- ప్రతిరోజూ తమ బేస్ క్యాంపు పరిధిలో 5 నుంచి 7 కిలోమీటర్ల మేర పెట్రోలింగ్ చేస్తారు.
- ఎం-స్ట్రైప్ అప్లికేషన్ ద్వారా జంతువుల ఫొటోలు తీస్తారు. వాటిని ప్రతి 10 రోజులకు అటవీ శాఖాధికారులకు ఇస్తారు.
- బయట వ్యక్తులు ఎవరైనా వచ్చారా? పులులు, ఇతర జంతువులకు ఏమైనా ఉచ్చులు వేశారా? స్మగ్లింగ్ వంటి సమాచారాన్ని సేకరించి ఏదైనా అనుమానం ఉంటే వెంటనే వైర్‌లెస్ సెట్‌లో అధికారులకు సమాచారమిస్తారు.
- అడవిలో జరిగే ప్రతి కదలిక తెలిసేలా ఈ చెంచుల ఫ్రంట్‌లైన్ టీమ్ పనిచేస్తుంది.
- మొత్తం 300 మంది ఈ టీముల్లో పనిచేస్తున్నారు. వీరితోపాటు ప్రతి క్యాంపులో మరో ముగ్గురు చెంచుల్ని ప్లాస్టిక్, ఇతర వ్యర్థాల ఏరివేతకు నియమించారు.
- ఈ పని ద్వారా అడవులు, పులుల సంరక్షణతో పాటు వారికి అటవీశాఖ ఉపాధి కల్పిస్తోంది.
- ఇక వీరి సేవలను గుర్తించిన నేషనల్ టైగర్ కన్జర్వేటివ్ అథారిటీ (ఎన్‌టీసీఏ) గతంలోనే బెస్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డు ఇచ్చింది.
- ఆ తర్వాత దేశంలోని మిగిలిన అటవీ ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో స్థానిక గిరిజన జాతుల్ని అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో భాగస్వామ్యం చేస్తున్నారు.







నల్లమల అటవీ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న చెంచులు, సీసీకెమెరాలో నమోదైన పులులు, పులి పాదముద్ర

పులుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది



ఈ రిజర్వు ఫారెస్టులో పులుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇందులో చెంచుల పాత్ర ముఖ్యమైనది. తాజా లెక్కల ప్రకారం 73 పులులు ఉన్నాయి. ఇది ఏడేళ్లలో ఊహించని పెరుగుదల. తమ శాఖ ప్రణాళికాబద్ధంగా చేపట్టిన చర్యల ఫలితంగా ఇది సాధ్యమైంది. నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వు ఫారెస్టులో విస్తీర్ణపరంగా దేశంలోనే ఇది అతిపెద్దది. ఇక్కడ పులుల సంఖ్య పెరుగుదలను బట్టి ఈ అభయారణ్యం ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతోంది.

– శ్రీనివాసరెడ్డి, ఫారెస్ట్ కన్జర్వేటర్-డైరెక్టర్, టైగర్ ప్రాజెక్టు

చెంచులది కీలకపాత్ర



పులుల సంరక్షణలో చెంచులు కీలకంగా ఉన్నారు. బేస్ క్యాంపుల్లో వాళ్లు ఐదుగురు చొప్పున ఉంటారు. వారు పెట్రోలింగ్ చేస్తూ పులుల్ని ట్రాక్ చేస్తారు. పులుల గురించి అన్నీ తెలిసిన వారికే వాటి సంరక్షణలో భాగస్వాముల్ని చేశాం. తద్వారా వారికి ఉపాధి కల్పిస్తున్నాం.

– సందీప్‌రెడ్డి, సబ్ డీఎఫ్‌ఓ, ఆత్మకూరు ఫారెస్టు డివిజన్

పులి కనపడితే నిశ్శబ్దంగా ఉండిపోతాం



ప్రతిరోజు 5–7 కిలోమీటర్ల మేర అడవిలో తిరుగుతాం. పులి, ఇతర జంతువుల్ని గమనిస్తూ ఉంటాం. అడుగుల్ని బట్టి అవి ఎటు వెళ్తున్నాయో తెలుసుకుంటాం. ఒకవేళ పులి ఎదురైతే నిశ్శబ్దంగా ఉండిపోతాం. దీంతో అది మా వైపు చూసినా వెళ్లిపోతోంది. హడావుడి చేస్తే దాడిచేస్తుంది.

– దార బయన్న, చెంచు యువకుడు, రోళ్లపెంట క్యాంప్

మంచినీటి కోసం సాసర్ పిట్లు కడతాం



మా క్యాంపు చుట్టూ నాలుగైదు రూట్లలో తిరుగుతాం. ఒక్కో రోజు ఒక్కో రూట్లో వెళ్తాం. ఎండాకాలం జంతువులు నీటి కోసం అలమటిస్తాయి. వాటికోసం అడవిలో ఆఫీసర్లు చెప్పినట్లు సాసర్ పిట్లు కట్టి అందులో నీళ్లు నింపుతాం. పులులు, ఇతర జంతువులు వచ్చి ఆ నీటిని తాగుతాయి.

– దంసం మొగిన్న, చెంచు యువకుడు, రోళ్లపెంట క్యాంప్

పులుల క్రాసింగ్ టైమ్‌లో జాగ్రత్తగా ఉంటాం



పులులు క్రాసింగ్ అయ్యే టైమ్‌లో చాలా జాగ్రత్తగా ఉంటాం. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో అవి కలిసే (మేటింగ్) సమయం. ఆ సమయంలో ఎవరైనా కనపడితే విరుచుకుపడిపోతాయి. వేటాడే సమయంలోనూ పులికి కనపడకూడదు. తనను అడ్డుకుంటున్నారని భావించి దాడిచేస్తుంది. మిగిలిన సమయాల్లో మనుషుల్ని చూసినా వెళ్లిపోతుంది.

– అంజి నాయక్, చెంచు యువకుడు, రోళ్లపెంట క్యాంప్

సంక్షేమం వద్దనడం రాజ్యాంగ విరుద్ధం

- 'ఎపిక్' ఆధ్వర్యంలో చర్చావేదికలో పలువురి అభిప్రాయం
- రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వ పథకాలపై కోర్టుల్లో కేసులు
- ఉచితాలకు, సంక్షేమానికి తేడా తెలుసుకోవాలి
- ఏపీలో సంక్షేమ పథకాల ద్వారా కోట్ల మందికి లబ్ధి
- పథకాలు రద్దు చేయాలనుకుంటే ఉద్యమాలు



సమావేశంలో పాల్గొన్న విజయ బాబు, కృష్ణంరాజు తదితరులు

సాక్షి, అమరావతి: ఆది నుంచి భారతదేశం సంక్షేమ రాజ్యమని, ఆధునిక ప్రజాస్వామ్యంలో సైతం అదే భావన అనుసరిస్తున్నామని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ పీఠికలోనూ సంక్షేమ భావన స్పష్టంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లక్షలాది కుటుంబాల్లో జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయని, కోవిడ్ కష్టకాలంలో ఈ పథకాలే ప్రజలను ఆదుకున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై ఇటీవల సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలపై ఏపీ ఇంటలెక్చువల్స్- సిటిజన్స్ ఫోరం (ఎపిక్) ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. 'సంక్షేమ పథకాలు అభివృద్ధి సోపానాలా? నిరోధకాలా?' అంశంపై జరిగిన ఈ చర్చలో పలువురు మేధావులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఇందులో రిటైర్డ్ ప్రొఫెసర్లు, హైకోర్టు న్యాయవాదులు, పాత్రికేయులు, పరిశ్రమ రంగ నిపుణులు పాల్గొన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతావని.. భారత రాజ్యాంగం సూచించిన సంక్షేమ రాజ్యంలో సగం కూడా చేరుకోలేదని, అయినా కొందరు రాజకీయ లబ్ధి కోసం సంక్షేమ పథకాలు ఉచితాలని, వీటిని రద్దు చేయాలని కోర్టుకెక్కడం విచారకరమన్నారు. నాయకుల చిత్ర పటాలకు వేలకొద్దీ లీటర్ల పాలతో అభిషేకం చేసే దేశంలో.. గుక్కెడు పాలు దొరక్క ప్రాణాలు కోల్పోతున్న చిన్నారులు కూడా ఉన్నారనే విషయం గమనించాలని కోరారు. పాలకులు ప్రజల సంక్షేమం చూడాల్సిందేనని, అది వారి బాధ్యత అని పేర్కొన్నారు.

కూడు, గూడు ప్రజల ప్రాథమిక హక్కు

పాలకులు ప్రజలకు కూడు, గూడు ఇచ్చి సంక్షేమం చూడాల్సిందే. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు కూడా అదే చెబుతున్నాయి. విమానాల్లో తిరిగినంత మాత్రాన అభివృద్ధి చెందామని, అందువల్ల సంక్షేమ పథకాలు వద్దనడం భావ్యం కాదు. టీవీ, ఫ్రిజ్ వంటివి ఉచితాలు.

– విజయబాబు, ఎపిక్ అధ్యక్షుడు, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్

అధికారం కోసం పేదలను బలిచేయొద్దు

కేంద్ర ప్రభుత్వం దేశంలో 80 కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తోంది. అంటే ఆ స్థాయిలో నిరుపేదలు ఇంకా ఉన్నట్టే కదా! అభివృద్ధి చెందిన స్కాండినేవియన్ దేశాల్లో ఇప్పటికీ జాతీయాదాయంలో 70 శాతం విద్య, వైద్యంతో పాటు ప్రజల అభివృద్ధి పథకాలకు ఖర్చు చేస్తున్నారు.

– కృష్ణంరాజు, సీనియర్ జర్నలిస్ట్

ఏపీ ప్రగతిలో సంక్షేమ పథకాలు భాగం

కోవిడ్ లాంటి గడ్డు కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచిత వైద్యం అందించి ఆదుకుంది. ఇలాంటి వాటిని ఉచితంగా ఇవ్వడం అంటూ కోర్టులు తప్పు పట్టడం సబబుకాదు. విద్యా దీవెన, నేతన్న నేస్తం, చేయూత, ఆసరా, పేదలందరికీ ఇళ్లు.. తదితర పథకాలు ఏ లెక్కనా ఉచితాలు కావు. ఏపీ ప్రగతిలో సంక్షేమ పథకాలు భాగం అని గుర్తించాలి.

– పిల్లా రవి, హైకోర్టు న్యాయవాది

ప్రజా సంక్షేమంపై కుట్ర!

జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కోర్టుల ద్వారా కుట్ర జరుగుతోందనిపిస్తోంది. కొన్ని మీడియా వర్గాలు సంక్షేమ పథకాలను ఉచిత పథకాలని ప్రచారం చేయడం బాధాకరం. ఆరోగ్యశ్రీ పథకం ఎంతో మందికి లబ్ధి చేకూరుస్తోంది. ఈ పథకాన్ని రద్దు చేయాలని ఎవరైనా అడగ్గలరా?

– అశోక్, లోక్‌సత్తా నేత

రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చేందుకు బాబు యత్నం

- రాజకీయ దాడులు, అరాచకాలే ఆయన నైజం
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున



అంబేడ్కర్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో మంత్రి మేరుగ

మధురవాడ (భీమిలి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలతో అద్భుత పాలన అందిస్తుంటే.. అది చూసి ఓర్వలేక 40 ఏళ్ల అనుభవం ఉన్న చంద్రబాబు రాజకీయ దాడులు, అరాచకాలతో ఏపీని రావణ కాష్టంగా మార్చేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శనివారం మధురవాడ రిక్షా కాలనీలో బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. తమకు మంచి భోజనం, నాణ్యమైన విద్య అందడంతోపాటు ఉపాధ్యాయులు కూడా చాలా బాగా చూసుకుంటున్నారని విద్యార్థులు చెప్పారు. అయినా మరింత నాణ్యమైన భోజనం అందించేందుకు త్వరలో మెనూ మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి మేరుగ చెప్పారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. మూడేళ్ల పాటు ప్రతి పక్షం అన్నది ఎక్కడుందో తెలీదని.. ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు మీ అంతు చూస్తాననడం, ఫ్లెక్సీలు చించడం, ముఖ్యమంత్రిని తిట్టించడం, దాడులు వంటివి చేయిస్తున్నారన్నారు. 'చంద్రబాబూ.. నీ రథ చక్రాలు ఊడిపోతున్నాయని తెలిసి ఈ విధంగా చేస్తున్నావు. జగన్‌మోహన్‌రెడ్డి రథ చక్రాలు కింద నలిగిపోయావు. రాబోయే రోజుల్లో నీకు పుట్టగతులు ఉండవు' అని హెచ్చరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్తుంటే ప్రజలు నీరాజనాలు పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి ఓటేసిన వారికి కూడా ఇంటికి రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోందని, వారంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఇది చూసి చంద్రబాబుకు వణుకు పుడుతోందన్నారు.

ఇంటింటా సంక్షేమ కాంతులు



పశ్చిమగోదావరి జిల్లా పైడిపర్రులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి



కర్నూలులోని బేకారి కట్ట వీధిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సిరిపల్లి గ్రామంలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు

సాక్షి, నెట్‌వర్క్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రతి ఇంటివద్దా ప్రజలు ఆనందంతో స్వాగతం పలుకుతున్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో ఇంటింటా సంతోషం వెల్లివిరుస్తోందని చెబుతున్నారు. అన్ని జిల్లాల్లోనూ శనివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను తప్పకుండా నెరువేరుస్తున్నామని ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరించారు.

రాజరాజా.. ఎన్నాళ్లీ వివాదం!

- రాజరాజనరేంద్రుడి పట్టాభిషేకం తేదీపై భిన్నాభిప్రాయాలు
- వెయ్యేళ్లు అయినా కొరవడిన స్పష్టత
- వేర్వేరుగా సహస్రాబ్ది ఉత్సవాలు



రాజరాజ నరేంద్రుని విగ్రహం



మద్రాసు మ్యూజియంలో ఉన్న రాగిరేకుల శాసనాలు

సీటీఆర్ఐ(రాజమహేంద్రవరం): తెలుగు వారికి మహాభారతాన్ని సునాయాసంగా చదువుకునే అవకాశం కల్పించిన సాహితీ చక్రవర్తి రాజరాజనరేంద్రుడు. రాజమహేంద్రవరాన్ని కేంద్రంగా చేసుకుని క్రీ.శ.1022 నుంచి 32 ఏళ్లు పాలించిన ఆయన చరిత్ర వెయ్యేళ్లుగా తెలుగు ప్రజల హృదయాల్లో చెక్కుచెదరకుండా ఉంది. అయితే, గోదావరి తీరంలో రాజరాజనరేంద్రుని పట్టాభిషేకంపై మాత్రం ఇప్పటికీ స్పష్టత కొరవడింది. కొందరు ఆగస్టు 16న పట్టాభిషేకం చేశారని, మరికొందరు ఆగస్టు 22న పట్టాభిషిక్తులయ్యారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఇతిహాసిక మండలి ఆధ్వర్యాన ప్రముఖ చరిత్ర పరిశోధకుడు భావరాజు వేంకట కృష్ణారావు సంపాదకత్వంలో వెలువడిన 'శ్రీరాజరాజ నరేంద్ర పట్టాభిషేక సంచిక'లో రాజరాజ నరేంద్రుడు ఆగస్టు 16వ తేదీన పట్టాభిషిక్తుడయ్యారని ఉంది. ఈ సంచిక నేటికీ రాజమహేంద్రవరంలోని గౌతమి గ్రంథాలయంలో ఉంది. విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ రేజేటి వేణుగోపాలాచార్యులు, చరిత్ర పరిశోధకుడు వైఎస్ నరసింహారావు కూడా ఆగస్టు 16వ తేదీని బలపరిచారు. అయితే, ఆగస్టు 22న పట్టాభిషేకం చేసినట్లు కళాగౌతమి వ్యవస్థాపకుడు డాక్టర్ బీవీఎస్ మూర్తి ప్రకటించారు. ఇందుకు కొన్ని ఆధారాలను చెబుతున్నారు. సాహితీప్రియులు మాత్రం రాజరాజనరేంద్రుని పట్టాభిషేక ఉత్సవాలను వేర్వేరు తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా సహస్రాబ్ది ఉత్సవాలను రెండుసార్లు నిర్వహించారు. దీంతో అసలు పట్టాభిషేకం ఎప్పుడు చేశారనేది ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఆగస్టు 16వ తేదీన పట్టాభిషిక్తుడయ్యారు



'రాజరాజనరేంద్రుడు వేయించిన ఐదు రాగిరేకుల శాసనాన్ని గోదావరి జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఎపిగ్రఫిస్టు డాక్టర్ హల్జ్‌స్‌కు ఇవ్వగా, ఆయన దానిని మద్రాస్ మ్యూజియంలో ఉంచారు. ఆ తర్వాత డాక్టర్ కీల్హారన్ 1895లో ఈ శాసనాన్ని తెలుగులోకి అనువదించారు. ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక సంపాదకుడు జయంతి రామయ్య 1912లో తన సంచికలో వాటి వివరాలను, రాగిరేకుల ఫొటోలను ముద్రించారు. దాని ప్రకారం రాజరాజుఆగస్టు 16వ తేదీన పట్టాభిషిక్తుడయ్యారు.'

– డాక్టర్ ఆర్‌వీవీ గోపాలాచార్యులు, విశ్రాంత ఆచార్యులు, రాజమహేంద్రవరం

ఆగస్టు 22నే పట్టాభిషేకం



'తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన ఆంధ్రమహాభారతం, ఆదిపర్వానికి ముందుమాటలో రాజరాజుకు ఆగస్టు 22వ తేదీన పట్టాభిషేకం చేశారని సంపాదకులు పేర్కొన్నారు. ఏటా ఆగస్టు 22వ తేదీన తెలుగు భాషాభివృద్ధి సంస్థ, కళాగౌతమి ఆధ్వర్యంలో రాజరాజ నరేంద్రుని పట్టాభిషేకం మహోత్సవాన్ని నిర్వహిస్తున్నాం.'

– డాక్టర్ బీవీఎస్ మూర్తి, కళాగౌతమి సంస్థ వ్యవస్థాపకుడు

పీసీసీ కోసం శనివారమూ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు

రీజనల్ పాస్‌పోర్ట్ అధికారి డీఎస్ఎస్ శ్రీనివాసరావు



సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి, అనంతపురం: పాస్‌పోర్టులకు సంబంధించిన 'పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్(పీసీసీ)'లను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి డీఎస్ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. ఇకపై కార్యాలయ సిబ్బంది శనివారం కూడా పనిచేస్తారని చెప్పారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. విజయవాడ, తిరుపతి పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు వచ్చే నెల 3 నుంచి ప్రతి శనివారం ప్రత్యేకంగా పీసీసీ అపాయింట్‌మెంట్స్ కోసం అందుబాటులో ఉంటాయని చెప్పారు. పీసీసీ స్లాట్స్ కోసం ఎదురుచూస్తున్న దరఖాస్తుదారులు నేరుగా పాస్‌పోర్ట్ ఇండియా పోర్టల్ లేదా యాప్ ద్వారా అపాయింట్‌మెంట్ తీసుకోవాలని సూచించారు. ఏజెంట్లు, బ్రోకర్లను సంప్రదించి మోసపోవద్దని హెచ్చరించారు.





దుష్టుల ఆలోచన చొప్పున నడువక, పాపుల మార్గమున నిలువక యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు, దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీశుభకృత్ నామ సంవత్సరం
దక్షిణాయనం, వర్ష ఋతువు
భాద్రపద మాసం, **తిథి:** శు.పాడ్యమి ప.2.03 వరకు, తదుపరి విదియ, **నక్షత్రం:** పుబ్బ రా.10.22 వరకు, తదుపరి ఉత్తర
వర్జ్యం: ఉ.5.22 నుండి 7.04 వరకు
దుర్ముహూర్తం: సా.4.35 నుండి 5.27 వరకు, **అమృతఘడియలు:** ప.3.32 నుండి 4.56 వరకు.

సూర్యోదయం : 5.48
సూర్యాస్తమయం : 6.16
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

అశోక్ గెహ్లోత్ (రాజస్థాన్ సీఎం)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

రాహుల్‌ని నిందిస్తూ సోనియాజీకి గులామ్ నబీ ఆజాద్ రాసిన ఐదు పేజీల రాజీనామా లేఖ నాకెంతో ఆవేదనను కలిగించింది. ఒక తల్లికి ఆయన ఏం చెప్పదలచుకున్నారు? 'అమ్మా.. నీ కొడుకు సమర్థుడు కాదు' అనేనా?!

మరి యాభై ఏళ్లుగా సమర్థుడిగా ఉండి, ఆజాద్ కాంగ్రెస్ పార్టీకి చేసిందేమిటి? నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇప్పించిన పద్మభూషణ్‌ని రెండు చేతులతో అపురూపంగా స్వీకరించడమేనా! అవార్డు కోసం ఆయన పట్టిన చేతులు ఎక్కడివి? కాంగ్రెస్‌లో పుట్టి పెరిగినవే కదా. కాంగ్రెస్ లేనిదే తను లేనన్న సంగతిని మరిచి, కాంగ్రెస్‌కు ఎవరూ లేకుండా పోతున్నప్పుడు ప్రధాన ద్వారం వద్ద తను కాపలా ఉండి, కాంగ్రెస్‌ని కాయాల్సింది పోయి, 'నేనూ వెళ్లిపోతున్నాను – ఇట్లు ఆజాద్' అని ఉత్తరం రాసి వెళ్లిపోతారా?!

రాహుల్ పట్టించుకోనందువల్లే కాంగ్రెస్‌కు ఈ గతి పట్టిందని ఆరోపిస్తున్న ఆజాద్.. తనెందుకు కాంగ్రెస్‌ను పట్టించుకోకుండా రాహుల్‌లోని 'అపరిపక్వత'ను పట్టించుకుంటున్నారు?! తన పరిపక్వతను ప్రదర్శించుకోడానికా? "మేడమ్‌జీ, నేనుంటాను కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా.." అని భరోసాగా పగ్గాలెందుకు అడిగి తీసుకోలేకపోయారు?



ఇస్తే తీసుకుందాం అని చూస్తున్నవాళ్లా, ఇస్తున్నా తీసుకోడానికి ఆసక్తి చూపనివాళ్లా.. ఎవరు అసమర్థులు?

తల్లి మెడికల్ చెకప్ కోసం ఆ కుటుంబం దేశం దాటి వెళ్లిన సమయం చూసి, తనిక్కడ గడప దాటి కాంగ్రెస్ కుటుంబ గౌరవాన్ని బయటపడేశారు ఆజాద్! ఆ గౌరవం తిరిగి నిలబడాలంటే రాహుల్ గాంధీ పార్టీ ప్రెసిడెంట్ అవడం ఒక్కటే మార్గంగా కనిపిస్తోంది. పట్టి మార్గం మాత్రమే కాదు, కాంగ్రెస్‌ను వదిలి వెళ్లిన వాళ్లందరికీ గట్టి సమాధానం కూడా.

వెళ్లినవాళ్లు హుందాగా ఒక్కరైనా వెళ్లారా! రాహుల్‌పై ఒక రాయి విసిరే వెళ్లారు. పార్టీని బతికించుకుందామని అనుకున్నవాళ్లు పార్టీలో ఉండి, పార్టీతో పోరాడతారు. పార్టీలో తమకు బతుకు లేదనుకున్నవాళ్లే ఇలా గులామ్ నబీ ఆజాద్‌లు, జైవీర్ షేర్గిల్‌లు, కపిల్ సిబాల్‌లు, అశ్వినీ కుమార్‌లు, ఆర్పీఎన్ సింగ్‌లు, సునీల్ జాఖడ్‌లు, జ్యోతిరాదిత్య సింధియాలు అవుతారు. ఈ రాళ్లన్నిటికీ తిరుగులేని జవాబు.. రాహుల్ బాబు.

రాహుల్‌కి ఫోన్ చేశాను. న్యూయార్క్‌లో స్టే చేసినట్లున్నారు.

"మేడమ్ ఎలా ఉన్నారు రాహుల్?" అని అడిగాను.

"ఇంకెలా ఉంటారు అశోక్‌జీ. పార్టీ ప్రెసిడెంట్‌గా ఉండేందుకు మీరు అంగీకరించి ఉండాల్సింది అని మమ్మీ ఇంతక్రితం కూడా అన్నారు. ఇప్పుడే చెకప్ కోసం లోపలికి వెళ్లారు" అన్నారు రాహుల్.

"గాంధీలు కాకుండా వేరొకరు భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షులుగా ఉండటం దేశానికి కలిసిరాలేదు రాహుల్‌బాబూ. ఇండియా తిరిగి రాగానే మీరు మీ సహజమైన కృతనిశ్చయం ప్రతిఫలించే చిరునవ్వుతో పార్టీ బాధ్యతలు స్వీకరించాలి" అని అభ్యర్థించాను.

రాహుల్ పెద్దగా నవ్వారు.

"ఏంటి రాహుల్ నవ్వుతున్నారు?" అన్నాను.

"నా సహజమైన కృతనిశ్చయం దేనికి సంబంధించినదో తెలిసుండి కూడా అందుకు పూర్తి విరుద్ధమైన ప్రతిఫలనాన్ని మీరు నాలో ప్రేరేపించే ప్రయత్నం చేస్తుంటే నవ్వొచ్చింది అశోక్‌జీ.." అన్నారు!

ఆ మాటకు ముగ్ధుడినైపోయాన్నేను. అంత క్లారిటీని ఇంతవరకు నేను ఏ కాంగ్రెస్ నాయకుడిలోనూ చూళ్లేదు!

పార్టీ అయోమయంలో ఉండొచ్చు, రాహుల్ స్పష్టంగానే ఉన్నారు.

తమకేం కావాలో పైకి చెప్పని గులామ్ నబీ ఆజాద్ వంటి వాళ్ల కన్నా, తనకేం వద్దో తెగేసి చెబుతూ వస్తున్న రాహుల్‌బాబే ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీని గట్టెక్కించగల నాయకుడని నాకనిపించింది.

ఖేల్ ఖతం!

ఆగస్టు 6, న్యూఢిల్లీ

సీనియర్ మోస్ట్ రాజకీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు దేశ రాజధానికి చేరుకున్నారు. ఆజాదీ అమృత్ మహోత్సవాల నిర్వహణ కోసం గతంలో కేంద్ర ప్రభుత్వం ఒక జాతీయ కమిటీ వేసింది. కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, వివిధ రంగాల ప్రముఖులతోపాటు సీనియర్ రాజకీయ నాయకులు కూడా ఆ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఆ కోటాలో చంద్రబాబు కూడా ఉన్నారు. ఆరోజు సమావేశం. ప్రధానమంత్రి తప్పనిసరిగా వస్తారు. గడిచిన కొంతకాలంగా ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ కోసం చంద్రబాబు విశ్వ ప్రయత్నం చేశారు. కుదర్లేదు. అమిత్ షాతో భేటీకోసం కూడా తహతహలాడారు. అదీ కుదర్లేదు.

ఎన్నాళ్లో వేచిన హృదయం ఎగసి ఎగసి పడుతుంటే... అన్నట్టుగా ప్రధానమంత్రికి ఎదురుపడే క్షణాలకోసం బాబు ఎదురుచూస్తున్నారు. అతిథులందర్నీ ఒక్కొక్కర్నీ పలకరిస్తూ వస్తున్న ప్రధానమంత్రి అదే వరసలో చంద్రబాబు దగ్గరి కొచ్చారు. అప్పుడేం జరిగిందనే అంశంపై ముందుగా ఎల్లో మీడియా రిపోర్టింగ్ పరిశీలిద్దాము. "కొద్దిసేపు పక్కకు జరిగి ఇద్దరూ 5 నిమిషాలు మాట్లాడుకున్నట్టు" ఈనాడు రాసింది.



జనతంత్రం

వర్ధెల్లి మురళి



'మీరీ మధ్య ఢిల్లీకి రావడం లేదు. అప్పుడప్పుడూ వస్తూ ఉండండి' అని ప్రధాని అన్నారట! 'ఈసారి వచ్చినప్పుడు ప్రత్యేకంగా కలుస్తాన'ని చంద్రబాబు చెప్పారట! 'తప్పకుండా రండి. ఇది మీ ఇల్లు అనుకోండి. రావాలనుకున్నప్పుడు ముందుగా మా ఆఫీసుకు చెప్పండని' ప్రధాని అన్నట్టుగా ఈనాడు రాసింది. వారు మాట్లాడుకున్నది రాష్ట్రపతి భవన్‌లో కనుక ఆ భవనాన్నే మీ ఇల్లు అనుకోమన్నాడా లేక ప్రధానమంత్రి ఇంటిని అనుకోమన్నాడా అనే విషయాన్ని ఈనాడు విడమర్చి చెప్పలేదు. ప్రధానమంత్రే చంద్రబాబు అపాయింట్‌మెంట్ అడిగినట్టుగా, మరోసారి ఢిల్లీ వచ్చినప్పుడు పరిశీలిస్తానని చంద్రబాబు చెప్పినట్టుగా ఈ రిపోర్ట్ ద్వారా మనకు అర్థమవుతుంది.

యెల్లో మీడియా అగ్రపత్రిక రాసినట్టుగానే దాని ఉగ్ర పత్రిక కూడా రాసింది. సహజంగానే కొంచెం ఉగ్రంగా కూడా రాసింది. సమావేశం ముగిసిన వెంటనే చంద్రబాబును మోదీ పక్కకు తీసుకుపోయారట. ఆయన ఆరోగ్యం, కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారట. 'బాబుగారూ ఎలా ఉన్నారు. మనం చాలా రోజులయింది కలుసుకుని. మీరు ఢిల్లీకి తరచుగా ఎందుకు రావడం లేదు. మీతో చాలా విషయాలు మాట్లాడవలసి ఉంద'ని ఏకబిగిన మాట్లాడేశారట! ఇక్కడ కూడా చంద్రబాబుతో భేటీకోసం మోదీ తహతహ లాడుతున్న తాత్పర్యమే ధ్వనించింది. కానీ అక్కడ జరిగింది వేరు. బిల్డప్ బాబాయ్ అనే క్యారెక్టర్ తెలుగు వారికి చిరపరిచితమే. కాకపోతే బాబాయ్ తన బిల్డప్ బాధ్యతను తానే మోస్తాడు. ఇక్కడ యెల్లో మీడియా మోస్తుంటుంది. అంతే తేడా!

ఈ సంఘటన జరిగినప్పుడు చుట్టూ చాలామందే ఉన్నారు. కొందరు వారి మాటలు విన్నారు. ఏం మాట్లాడుకున్నారనేది ఇప్పుడు ఢిల్లీ మీడియా సర్కిల్స్‌లో, పొలిటికల్ సర్కిల్స్‌లో చాలామందికి తెలుసు. యెల్లో మీడియా కథనాలు వారు చదివి వుంటే పడిపడి నవ్వేవాళ్లు. భాష తెలియకపోవడం వల్ల బతికి పోయాం. ఒక్కొక్కర్నీ పలకరిస్తూ వస్తున్న ప్రధాని తన చెంతకు రాగానే ఒక్క నిమిషం సార్ అంటూ వంగి నమస్కరిస్తూ చంద్రబాబు ఒక మూడడుగులు పక్కకు వేశారట. ప్రధాని కూడా పక్కకు జరిగి ఆయన ఎదురుగా నిలబడ్డారు. 'సారీ, పొరపాటయింది. మన్నించండి. ఎన్నికల ముందు మిమ్మల్ని విమర్శించడం తప్పే. ఇకముందు అలా జరగదు' అంటూ సాగిలబడినంత పని చేశారట చంద్రబాబు. ఆ కొద్దిసేపట్లోనే చంద్రబాబు నోటి వెంట సారీ అనే మాట ఆరుసార్లు వచ్చిందట! ప్రధాని తల పంకించి నవ్వి ఊరుకున్నారట. ఒక పది నిమిషాలు ఇంకోసారి టైమిప్పిస్తే వచ్చి కలుస్తానని బాబు అడగడంతో పీఎంఓతో టచ్‌లో ఉండండి అని చెబుతూ మోదీ వెళ్లిపోయారట. ఇదీ జరిగిన కథాక్రమం.

ఆగస్టు 21, హైదరాబాద్

మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ నిర్వహించిన రాజకీయ సభకు అమిత్‌షా హాజరయ్యారు. పనిలో పనిగా హైదరాబాద్‌లో ఇద్దరు ప్రముఖులను ఆయన కలుసుకున్నారు. మనకున్న సమాచారం ప్రకారం రామోజీరావుతో భేటీ ఆయన కోరిక మేరకే జరిగింది. జూనియర్ ఎన్టీఆర్‌ను మాత్రం అమిత్‌షా పిలిపించుకున్నారు. రాష్ట్రాల్లో పర్యటిస్తున్న సందర్భాల్లో మీడియా యాజమాన్యాలను కలుసుకోవడం అమిత్‌షాకు రివాజే. పైగా స్వయంగా మీడియా అధిపతే పిలవడం, ఆయన వయోధికుడు కూడా కావడం, సభాస్థలి నుంచి నగరానికి వచ్చే దారిలోనే ఉండడంతో అమిత్‌షా ఫిలిం సిటీలో రామోజీని కలుసుకున్నారు. వాళ్లిద్దరే ముఖాముఖి కాస్సేపు మాట్లాడుకున్నట్టు వార్తలొచ్చాయి. బల్లకిందనో, బాత్‌రూమ్‌లోనో నక్కి ముఖాముఖి సంభాషణల్ని సైతం రిపోర్టు చేయగల యెల్లో మీడియాలో కూడా ఎటువంటి వివరాలు రాయలేదు. కనుక ఈ సమావేశంలో ఏం జరిగి ఉంటుందనేది ఎవరి ఊహాగానాలు వారికి వదిలేయడమే ఉచితం. చంద్రబాబుకు రాజగురువు లాంటివాడు కనుక ఆయన తరఫున ఏమైనా రాయబారం చేసి ఉండొచ్చు. లేదా తనకు సంబంధించిన అంశాలు ఏమైనా మాట్లాడి ఉండొచ్చు. మాటలు ఏవైనా గానీ, మీడియాకు విడుదల చేసిన ఫోటోలు మాత్రం ఆకర్షించాయి. అక్కడి కుర్చీలు, తలుపులు, దర్వాజాలు బంగారం తాపడం చేసినట్టుగా కాంతులీనుతూ కనిపించాయి. ఒక విషయం మాత్రం స్పష్టంగా తెలిసొచ్చింది. పెద్దవారిగా చలామణి అయ్యేవారి ఇళ్లలో బాత్‌రూమ్‌లో బంగారం తాపడం చేసినా అభిరుచి కిందకే వస్తుంది. గాలివారి ఇళ్లలో కుర్చీకి తాపడం చేసినా గలీజు వ్యవహారం అవుతుంది.

ఈ సంఘటన జరిగినప్పుడు చుట్టూ చాలామందే ఉన్నారు. కొందరు వారి మాటలు విన్నారు. ఏం మాట్లాడుకున్నారనేది ఇప్పుడు ఢిల్లీ మీడియా సర్కిల్స్‌లో, పొలిటికల్ సర్కిల్స్‌లో చాలామందికి తెలుసు. యెల్లో మీడియా కథనాలు వారు చదివి వుంటే పడిపడి నవ్వేవాళ్లు. భాష తెలియకపోవడం వల్ల బతికి పోయాం. ఒక్కొక్కర్నీ పలకరిస్తూ వస్తున్న ప్రధాని తన చెంతకు రాగానే ఒక్క నిమిషం సార్ అంటూ వంగి నమస్కరిస్తూ చంద్రబాబు ఒక మూడడుగులు పక్కకు వేశారట. ప్రధాని కూడా పక్కకు జరిగి ఆయన ఎదురుగా నిలబడ్డారు. 'సారీ, పొరపాట యింది. మన్నించండి. ఎన్నికల ముందు మిమ్మల్ని విమర్శించడం తప్పే. ఇకముందు అలా జరగదు' అంటూ సాగిలబడినంత పని చేశారట చంద్రబాబు. ఆ కొద్దిసేపట్లోనే చంద్రబాబు నోటి వెంట సారీ అనే మాట ఆరుసార్లు వచ్చిందట! ప్రధాని తల పంకించి నవ్వి ఊరుకున్నారట. ఒక పది నిమిషాలు ఇంకోసారి టైమిప్పిస్తే వచ్చి కలుస్తానని బాబు అడగడంతో పీఎంఓతో టచ్‌లో ఉండండి అని చెబుతూ మోదీ వెళ్లిపోయారట. ఇదీ జరిగిన కథాక్రమం.

రామోజీరావును కలిసిన రాత్రే నోవోటెల్ హోటల్‌లో అమిత్‌షా ఎన్టీఆర్‌ను కూడా కలిశారు. ఇద్దరి మధ్యన జరిగిన సినిమారంగ సంభాషణలు మాత్రం వెంటనే బయటకొచ్చాయి. రాజకీయాంశాలు వెంటనే బయటకు రాలేదు కానీ రాజకీయ చర్చ మాత్రం జరిగిందని తెలిసింది. ఈ విషయాన్ని బీజేపీ నేతలు అధికారికంగానే ధృవీకరించారు. ఎన్టీఆర్ తన సన్నిహితులతో పంచుకున్నంత మేరకు, అమిత్‌షా పార్టీ ముఖ్యులకు చెప్పినంత మేరకు ఒక్కొక్కటిగా విషయాలు బయటకొస్తున్నాయి. 2009 ఎన్నికల్లో ఎన్టీఆర్ ప్రచారంలో పాల్గొన్న విషయాన్ని అమిత్‌షా గుర్తుచేశారట! ఇప్పుడు రాజకీయాలపై ఆసక్తి ఉందా అని అడిగారట! నాదింకా చిన్న వయసే, ఇంకా సినిమాలు చేయవలసి ఉందని ఎన్టీఆర్ బదులిచ్చారట! మన టైమ్ ప్రకారం అవకాశాలు రావు. అవి వచ్చే టైమ్‌కు మనం సన్నద్ధంగా ఉండాలని అమిత్‌షా సలహా ఇచ్చారట. ఇంకోసారి ఢిల్లీలో కలిసి మాట్లాడుకుందామని ఆయన సూచించినట్టు తెలుస్తున్నది.

ఆగస్టు 24–26, కుప్పం

సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు మూడు రోజులపాటు కుప్పంలో చూపించిన విపరీత ప్రవర్తన ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. 33 సంవత్సరాల నుంచి తాను ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో పర్యటనకోసం పక్క నియోజకవర్గాల నుంచి వందలాదిమందిని సమీకరించుకున్నారు. వాళ్లు కర్రలు, రాళ్లతో వీధుల్లో వీరంగం వేశారు. తాను రౌడీలకే రౌడీనంటూ చంద్రబాబు స్వయంగా హెచ్చరికలు జారీ చేశారు. పలుచోట్ల ఘర్షణలకు కవ్వించారు. వైఎస్సార్‌సీపీ తరఫున స్థానిక సంస్థలకు ఎన్నికైన వారిని భయభ్రాంతులకు గురిచేయడానికి ప్రయత్నించారు. ఆయనే రోడ్ల మీద బైఠాయించి మూకల్ని ఉసిగొల్పారు. వేలాదిమందితో వచ్చి దాడులు చేస్తామని పోలీసుల్ని బెదిరించారు. పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో ఆయనకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఇప్పుడున్న పరిస్థితులు యథాతథంగా ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో తాను గెలవడం కష్టం. పోనీ నియోజకవర్గం మారాలి అంటే తాను పుట్టి పెరిగిన సొంత నియోజకవర్గం చంద్రగిరికి వెళ్లాలి. అక్కడ తన స్వగ్రామం నారావారిపల్లి ఎంపీటీసీగా కూడా వైఎస్సార్‌సీపీ అభ్యర్థే గెలిచారు. అక్కడికి వెళ్లడం దుస్సాహసమే అవుతుంది. కచ్చితంగా సేఫ్ అని చెప్పగల మరో నియోజకవర్గం కనిపించడం లేదు. కనుక ఇక్కడే తేల్చుకోవాలి. గట్టెక్కడానికి భయోత్పాతం సృష్టించడం ఒక్కటే మార్గంగా బాబు నిర్ధారణకు వచ్చినట్టు కనిపిస్తున్నది.

గేమ్ ప్లాన్: ఆంధ్రప్రదేశ్

జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తే ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన రాజకీయ స్టేక్ హోల్డర్లందరు ఎవరి గేమ్ ప్లాన్‌తో వారు ముందుకు వెళ్లే సన్నాహాల్లో ఉన్నట్టు స్పష్టమవుతున్నది. అధికారంలో వున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తన యాభైశాతం ఓట్లపై గట్టి ధీమాతో ఉన్నది. మిగిలిన పార్టీలన్నీ ఏకమై పోటీచేసినా సరే తమను ఓడించలేరని ఆ పార్టీ నేతలు పదేపదే చెబుతున్నారు. మూడేళ్ల పరిపాలనా కాలంలో సింహభాగాన్ని కోవిడ్ కబళించినప్పటికీ మిగిలిన సమయాన్ని వైఎస్ జగన్ ప్రభుత్వం పూర్తిగా సద్వినియోగం చేసుకొన్నది. ముఖ్యంగా విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో విప్లవ శంఖారావాలను పూరించారు. ప్రభుత్వం చేపట్టిన పేదల అనుకూల విధానాలు సంక్షేమ మజిలీని దాటి సాధికారతా గమ్యాన్ని ముద్దాడే దిశగా ప్రయాణిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ప్రగతిశీల ఆలోచనాపరులందరూ ఇప్పుడు అదనపు బలంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తోడవుతున్నారు. ఏ లెక్కన అంచనా వేసినా కూడా గత ఎన్నికలతో పోలిస్తే అధికార పార్టీ బలం పెరిగింది. విజయంపై అనుమానం లేకపోవడం వల్ల ఆ పార్టీ మీద ఒత్తిడి లేదు. అందుకే రాజకీయ పార్టీలతో పొత్తుకు బదులుగా ఓటర్లతో పొత్తు వ్యూహంతో వెళ్తున్నది.

తెలుగుదేశం పార్టీ పరిస్థితి మాత్రం దినదిన గండం చందంగా తయారైనట్టు కనిపిస్తున్నది. పార్టీ పరిస్థితి బాగాలేదనే అభిప్రాయం కింది స్థాయి కార్యకర్తల నుంచి పొలిట్ బ్యూరో స్థాయి వరకు బలపడింది. పార్టీ లేదు బొక్కా లేదు అని గతంలో అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యానాలే ఇందుకు నిదర్శనం. ఇవి బయటకు వచ్చాయి కనుక ప్రస్తావించడమే తప్ప, జనాం తికంగా ఏ నాయకుడిని కదిలించినా ఇవే మాటలు చెబుతారు.

తెలుగుదేశం పార్టీ పరిస్థితి మాత్రం దినదిన గండం చందంగా తయారైనట్టు కనిపిస్తున్నది. పార్టీ పరిస్థితి బాగాలేదనే అభిప్రాయం కింది స్థాయి కార్యకర్తల నుంచి పొలిట్ బ్యూరో స్థాయి వరకు బలపడింది. పార్టీ లేదు బొక్కా లేదు అని గతంలో అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యానాలే ఇందుకు నిదర్శనం. ఇవి బయటకు వచ్చాయి కనుక ప్రస్తావించడమే తప్ప, జనాం తికంగా ఏ నాయకుడిని కదిలించినా ఇవే మాటలు చెబుతారు. నాయకత్వంపై విశ్వాసం సన్నగిల్లింది. చంద్రబాబుకు పుష్ప గుచ్ఛం ఇవ్వడానికి కేశినేని నాని నిరాకరించిన దృశ్యం పరిస్థితికి అద్దం పట్టింది. రాష్ట్ర విభజన తర్వాత ఐదేళ్ల బాబు పరిపాలనను, మూడేళ్ల జగన్ పాలనతో జనమే కాదు టీడీపీ శ్రేణులు కూడా పోల్చి చూస్తున్నాయి. పెదవి విరుస్తున్నాయి. బాబుపై వయోభారం కూడా కనిపిస్తున్నది. పొంతనలేని ఆయన మాటలు పార్టీ నేతలను కలవరపెడుతున్నాయి. తన వారసునిగా తయారు చేద్దామనుకున్న చినబాబు ఘోరంగా ఫెయిలయ్యారు. కాంగ్రెస్ శ్రేణుల్లో రాహుల్ గాంధీ 'సామర్థ్యం'పై ఉన్న నమ్మకంలో సగం కూడా తెలుగుదేశం శ్రేణుల్లో చినబాబుపై లేదు.

ఇంకొంతకాలం తెలుగుదేశం పార్టీ బతికి బట్టకట్టాలంటే వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీకి గట్టి పోటీ ఇవ్వగలగాలి. అందుకు జనసేన సహకారం ఒక్కటే సరిపోదు. గ్రాండ్ అలయెన్స్ ఏర్పాటు చేయాలని ఎల్లో సిండికేట్ తలపోస్తున్నది. బీజేపీ కూడా జతకలవాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బలమైన పార్టీ కావడం వలన దాని అండతో నిలబడాలని సిండికేట్ తపిస్తున్నది. అందుకోసం ముక్కు నేలకు రాసైనా సరే వారి స్నేహ హస్తం అందుకోవాలన్నది టీడీపీ గేమ్‌ప్లాన్. బీజేపీ పెద్దల మనసుకు నచ్చే ప్రతిపాదనలు చేయడానికి కూడా అది సిద్ధంగా ఉన్నది. పది నిమిషాల అపాయింట్‌మెంట్ కోసం బాబు చేసిన రిక్వెస్ట్ ఫలిస్తే ఆ ప్రతిపాదన ముందుంచుతారేమో చూడాలి.

నాయకత్వంపై విశ్వాసం సన్నగిల్లింది. చంద్రబాబుకు పుష్ప గుచ్ఛం ఇవ్వడానికి కేశినేని నాని నిరాకరించిన దృశ్యం పరిస్థితికి అద్దం పట్టింది. రాష్ట్ర విభజన తర్వాత ఐదేళ్ల బాబు పరిపాలనను, మూడేళ్ల జగన్ పాలనతో జనమే కాదు టీడీపీ శ్రేణులు కూడా పోల్చి చూస్తున్నాయి. పెదవి విరుస్తున్నాయి. బాబుపై వయోభారం కూడా కనిపిస్తున్నది. పొంతనలేని ఆయన మాటలు పార్టీ నేతలను కలవరపెడు తున్నాయి. తన వారసునిగా తయారు చేద్దామనుకున్న చినబాబు ఘోరంగా ఫెయిలయ్యారు. కాంగ్రెస్ శ్రేణుల్లో రాహుల్ గాంధీ 'సామర్థ్యం'పై ఉన్న నమ్మకంలో సగం కూడా తెలుగుదేశం శ్రేణుల్లో చినబాబుపై లేదు.

ఇంకొంతకాలం తెలుగుదేశం పార్టీ బతికి బట్టకట్టాలంటే వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీకి గట్టి పోటీ ఇవ్వగలగాలి. అందుకు జనసేన సహకారం ఒక్కటే సరిపోదు. గ్రాండ్ అలయెన్స్ ఏర్పాటు చేయాలని ఎల్లో సిండికేట్ తలపోస్తున్నది. బీజేపీ కూడా జతకలవాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బలమైన పార్టీ కావడం వలన దాని అండతో నిలబడాలని సిండికేట్ తపిస్తున్నది. అందుకోసం ముక్కు నేలకు రాసైనా సరే వారి స్నేహ హస్తం అందుకోవాలన్నది టీడీపీ గేమ్‌ప్లాన్. బీజేపీ పెద్దల మనసుకు నచ్చే ప్రతిపాదనలు చేయడానికి కూడా అది సిద్ధంగా ఉన్నది. పది నిమిషాల అపాయింట్‌మెంట్ కోసం బాబు చేసిన రిక్వెస్ట్ ఫలిస్తే ఆ ప్రతిపాదన ముందుంచుతారేమో చూడాలి.

విస్తరణ కోసం బీజేపీ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో వ్యూహాన్ని అమలు చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు ఇప్పుడప్పుడే తమ పార్టీ బలమైన శక్తిగా ఎదగగలుగుతుందన్న భ్రమలేవీ ఆ పార్టీకి లేవు. తమతో పొత్తులో ఉన్న పవన్ కల్యాణ్ సామర్థ్యంపై కూడా ఆ పార్టీకి పెద్దగా విశ్వాసం లేదు. పవన్ పార్టీని స్వయం ప్రకాశంకాని ఉపగ్రహంగానే ఆ పార్టీ భావిస్తున్నది. చంద్రబాబుతో పవన్‌కున్న డీల్ గురించి కూడా బీజేపీకి అవగాహన ఉన్నది. రాష్ట్రంలో రాజకీయ శూన్యత కోసం ఆ పార్టీ ఎదురుచూస్తున్నది. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ పగుళ్లుబారుతున్న దృశ్యం బీజేపీ ఎక్స్‌రే కళ్లకు కనిపిస్తున్నది. అమిత్ షా హైదరాబాద్‌లో ఎన్టీఆర్‌ను పిలిపించు కోవడం వెనుక ఒక దీర్ఘకాలిక వ్యూహం ఉండవచ్చు. లేదా ఒక సంకేతప్రాయమైన తాత్కాలిక వ్యూహం మాత్రమే కావచ్చు. తాత్కాలిక వ్యూహమే అయితే అది పవన్ కల్యాణ్‌కు హెచ్చరిక కావచ్చు. దీర్ఘకాలిక వ్యూహమే అయితే చంద్రబాబు ఆట ముగింపు దశకు చేరినట్టే. మరో ఓటమిని నిభాయించుకొని పార్టీని నిలబెట్టుకోలేడు. కొంతమేరకు నిలబెట్టుకోగలిగినా చీలికను నివారించలేడు. మరో రెండేళ్ల తర్వాత చంద్రబాబు పరిస్థితి ఖేల్ ఖతమ్, దుకాణ్ బంద్.

vardhelli1959@gmail.com

ఒక నడిచే గ్రంథాలయం లాంటి మనిషి

అభిప్రాయం



డాక్టర్ భార్గవి

వీఏకే రంగారావు వివిధ విషయాలపై విశేషమైన అవగాహన కల కదిలే గ్రంథాలయం. ఆయనది బహుముఖీన మైన ప్రజ్ఞ. ఒక రచయిత, కాలమిస్ట్, రికార్డ్ కలెక్టర్, డాన్సర్, జంతు ప్రేమి కుడు, సినీ సంగీత సాహిత్య విశ్లేషకుడు, పదాలూ జావళీల మీద పట్టున్నవాడూ ఆయనలో కొలువు దీరి వున్నారు. తెలుగూ, హిందీ పాత సినిమాల గురించీ, పాటల గురించీ సాధికారంగా చెప్పగలిగిన వ్యక్తి రంగారావు ఒక్కరే. అంతే కాదు, పాటల పుట్టుపూర్వోత్తరాలు పట్టుకోవాలన్నా, నేపథ్య గాయకుల సమాచారం తెలుసుకోవాలన్నా రంగా రావే దిక్కు. రంగారావు సినీ సంగీత సాహిత్య విశ్లేషకులుగా రంగప్రవేశం చేసేనాటికి (1962) సినిమాలన్నా, సినిమా పాటలన్నా 'మర్యాదస్తుల'కో చిన్నచూపుండేది. సినిమా పాటల్లో సాహిత్య విలువలు ఏం వుంటాయి? అనే అభిప్రాయం ప్రబలంగా వుండేది.

అయితే ఆయన సినిమా పాటల్లో కూడా ఎలాంటి సాహిత్య విలువలున్నాయో, ఏ పదాన్ని ఎలా వాడారో, ఏ పాటలో ఏ సంగతి గొప్పగా వుందో, ఏ కంఠం ఎంత అందంగా పలుకుతోందో, ఏ కంఠంలో ఏ ప్రత్యేకత వుందో, ఏ సంగీత దర్శకుడు ఎంత ప్రతిభ గలవాడో తెలుగు పాఠకులకీ, శ్రోతలకీ విడమరిచి చెప్పారు. అలా ప్రజలలో ఉత్తమాభిరుచిని పెంపొందించారు. అంతే కాదు ఆయన సినిమా పాటల గురించీ, సినిమాల గురించీ రాసిన సంగతులు ఒక క్రోనలాజికల్ ఆర్డర్లో సంవత్సరాల వారీగా రాయడం వలన... ఒక రకంగా చరిత్రని దాఖలా పరిచినట్టయింది. ఇది ముందు తరాల వారికీ, సినిమాల గురించి స్టడీ చేయాలనుకునే వారికీ ఉపయోగపడే ఒక పెన్నిధి.

ఇక రికార్డ్ కలెక్టర్‌గా ఆయన చేసిన కృషి సామాన్యమైనది కాదు. ఆయన 78 ఆర్‌ఎంపీ గ్రామ్‌ఫోన్ రికార్డులు సుమారు 52 వేలు సేకరించి వుంచారు. సుమారు 1975 ప్రాంతంలో 78 ఆర్‌ఎంపీ రికార్డుల విడుదల ఆపేశాక వీటి సేకరణ మొదలు పెట్టానని చెబుతారు. వీటిలో దేశ, విదేశ భాషల రికార్డులున్నాయి. ఆయన దగ్గర సుమారు లక్షా పాతికవేల ట్రాక్స్... అరవైకి పైగా భాషలలో వున్నాయని చెబుతారాయన. ఇందులో కొన్ని భాషలకి లిపి కూడా లేదంటారు. అయితే ఆయన కలెక్షన్లో కేవలం సినిమా పాటలే కాదు అన్ని రకాల పాటలూ వున్నాయి. 1904లో గ్రామ్‌ఫోన్ కంపెనీ మొట్ట మొదట విడుదల చేసిన రికార్డు దగ్గర నుండీ వివిధ భాషలలో వచ్చిన ప్రయివేట్ రికార్డులూ, ప్రముఖుల ప్రసంగాలూ, జానపద గీతాలూ, కామిక్ రికార్డులూ, నాటకాలూ, కర్ణాటక సంగీతమూ, హిందుస్థానీ సంగీతమూ; గ్రీకూ, లాటిన్ సంగీతమూ వున్నాయి.



వీఏకే రంగారావు

ఆయన కాలమిస్ట్‌గా వివిధ ఇంగ్లిష్, తెలుగు పత్రికలలో... సినిమా సంగీతం గురించీ, సంగీత దర్శకుల గురించీ, సినిమాల గురించీ చాలా విలువైన వ్యాసాలు రాశారు. మొట్టమొదట 'సినీప్రభ' అనే పత్రికలో 'రికార్డ్ రివ్యూ' అనే శీర్షికతో వ్యాసాలు రాసేవారు. ఆంధ్ర పత్రికలో 1962 ప్రాంతంలో 'సరాగమాల' అనే శీర్షికతో అప్పుడు మార్కెట్లో విడుదలయ్యే గ్రామ్‌ఫోన్ రికార్డుల సమాచారం గురించి రంగారావు రాసిన కాలమ్ బాగా పాపులర్ అయ్యింది. దీనికి స్ఫూర్తి బాబూ రావ్ పటేల్ 'ఫిల్మిండియా'లో రాసిన 'రికార్డ్స్ టు బై' కాలమ్ అని చెబుతారు రంగారావు. ఆంధ్ర పత్రిక, ఆంధ్రప్రభ, ప్రజామత, ఆంధ్రజ్యోతి, జ్యోతి, విజయచిత్ర, సినిమా రంగం, వార్త వంటి పత్రికలలో సరాగమాల, మానసోల్లాసం, చిత్రరథుని చైత్రయాత్ర, హంసధ్వని, ఆలాపన అనే శీర్షికలతో వ్యాసాలు రాశారు. ఇంగ్లిష్ 'స్క్రీన్' పత్రికలో 'ది సౌండ్స్ ఆఫ్ మ్యూజిక్' శీర్షికతో హిందీ సినిమాల గురించి వ్యాసాలు రాశారు. ఇంకా ఆయన హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, మూవీలాండ్, శృతి, మద్రాస్ మెయిల్ వంటి పత్రికలలో ఇంగ్లిష్‌లో వ్యాసాలు రాశారు.

పబ్లిషర్‌గా రంగారావు 'ఆనందమోహన కావ్యమాల' పేరిట ప్రచురించిన పుస్తకాలు: కందుకూరి రుద్రకవి రాసిన 'జనార్దనాష్టకం', ఘంటసాల విదేశీ పర్యటన సందర్భంగా వేసిన పుస్తకం – 'భువన విజయం', 'కొండగాలి తిరిగింది'–ఆరుద్ర రాసిన సినీ పాటల సంకలనం. ఆరుద్ర బయోగ్రఫీ –రంగారావే ఇంగ్లిష్‌లో రాసి ప్రచురించారు.

ఇంకా ఆయన కొన్ని సంక్షిప్త శబ్దచిత్రాలు రూపొందించారు. అంటే మూడుగంటల సినిమాని గంటకి కుదించి కేసెట్లుగా, ఎల్పీలుగా విడుదల చేశారన్న మాట. పాటలు పాడగల పాత తరం నటీనటులను ఎన్నుకుని 'అలనాటి అందాలు' పేరుతో ఎల్పీలు రిలీజ్ చేశారు. బాలసరస్వతి, టంగుటూరి సూర్యకుమారి, భానుమతి, కన్నాంబ, నాగయ్య... వీరందరి పాటలూ అలనాటి అందాలలో వినడం ఒక అనుభవం. ఇవికాక కొన్ని ఎల్పీలు చేశారు. అవి –శ్రీకృష్ణ శరణం మమ, శ్రీరామ నామం శ్రీ కృష్ణ గానం; చిటారు కొమ్మన మిఠాయి పొట్లం – హాస్య గీతాలు, నాపేరు సెలయేరు – ఎల్లారీశ్వరి పాటలు. 2000 సంవత్సరంలో తెలుగు ఫిల్మ్ మిలీనియం పేరిట ఆయన పొందుపరిచిన మూడు గంటల సినీ సంగీతం అత్యంత అపురూపమైనదీ, అరుదైనదీ.

ఆయనకి అన్నమయ్య పదాలూ, క్షేత్రయ్య పదాలూ, సారంగపాణి పదాలూ, జావళీల మీద మక్కువ ఎక్కువ. ఆయన తనని తాను 'అన్నమయ్య పద సేవకుడిని' అని చెప్పుకుంటారు. 'అన్నమయ్య పదాలలో లేనిది లేదు, రానిది రాదు' అంటారు. ప్రయాణాలన్నా, కొత్తప్రదేశాలన్నా, కొండలూ గుట్టలూ ఎక్కడమన్నా, ప్రాచీన ఆలయాలను సందర్శించడమన్నా, శాసనాలూ, శిల్పాల వంటివాటిని పరిశీలించడమన్నా అంతులేని ఆసక్తి. మల్లాది రామకృష్ణ శాస్త్రి ఆయన గురువు. ఆరుద్ర ఆయన మార్గదర్శి. తనకిష్టమైన, తానారాధించే మల్లాది రామకృష్ణ శాస్త్రి లాంటి మహానుభావుల ప్రసక్తి వస్తే నోటమాట రాదు. డగ్గుత్తిక పడిపోతుంది. ఇలాంటి విజ్ఞాన భాండాగారాన్ని మనం సరిగా సద్వినియోగం చేసుకుంటున్నామా? ఆయన కాలమ్స్ రాయడం 2005లో ఆపేశారు. ఆయన దగ్గరున్న సమాచారమంతా ప్రజలకు చేరే దారేది? ప్రస్తుతం వున్న డిజిటల్ యుగంలో ఆయన వీటన్నిని వీడియోలూ, ఆడియో బుక్స్ చేసి తన దగ్గరున్న సమాచారాన్ని నిక్షిప్తం చేస్తే, కావలసిన వారికి ఎంతో ఉపయోగపడుతుంది.

వ్యాసకర్త రచయిత్రి, వైద్యురాలు

● అధికారంలో ఉన్నన్నాళ్లూ దళిత బహుజనులను అణగదొక్కిన చంద్రబాబుకు తగిన శాస్తి తప్పదని బహుజన పరిరక్షణ సమితి నేతలు హెచ్చరించారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 699వ రోజుకు చేరాయి. పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

1,550 కేజీల గంజాయి స్వాధీనం

విలువ రూ.31 లక్షలు పైనే..
- వ్యాన్ సీజ్, డ్రైవర్ అరెస్ట్

నక్కపల్లి/నెల్లూరు(క్రైమ్): అనకాపల్లి జిల్లాలో రూ.31 లక్షలకు పైగా విలువ చేసే 1,550 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనకాపల్లి నుంచి విజయవాడ మీదుగా తమిళనాడుకు గంజాయిని తరలిస్తున్నారని శనివారం తెల్లవారుజామున సీఐ నారాయణ రావు, ఎస్ఐ వెంకన్నలకు సమాచారం అందింది. వారు వెంటనే తమ సిబ్బందితో కలిసి కాగిత టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించారు. తమిళనాడుకు చెందిన గూడ్స్ వ్యాన్‌లో తనిఖీలు చేయగా.. గంజాయి ప్యాకెట్లు లభించాయి. వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని, వ్యాన్‌ను సీజ్ చేశారు. జమ్ముకశ్మీర్‌కు చెందిన డ్రైవర్


పట్టుబడిన గంజాయిని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ

షబ్బీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. చెన్నైలోని శ్యామ్‌రాజ్ అనే వ్యక్తికి గంజాయిని అప్పగించేందుకు అనకాపల్లిలో లోడింగ్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

నెల్లూరులో 62 కేజీల గంజాయి స్వాధీనం

విజయవాడ నుంచి చెన్నైకి స్కార్పియో వాహనంలో తరలిస్తున్న 62 కేజీల గంజాయిని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు, తమిళనాడుకు చెందిన డ్రైవర్ ముత్తుమురుగన్‌ను అరెస్ట్ చేశారు. చెన్నైకి చెందిన కార్తీక్ ఆదేశాల మేరకు విజయవాడలోని సత్తిబాబు దగ్గర నుంచి గంజాయి తీసుకెళుతున్నట్టు విచారణలో ముత్తుమురుగన్ వెల్లడించారు. గంజాయి విలువ రూ.3.10 లక్షలు ఉంటుందని, ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నట్టు నెల్లూరు రూరల్ డీఎస్పీ హరినాథరెడ్డి చెప్పారు.



శ్రీవారి సర్వ దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని క్యూలు, కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. క్యూ లైన్ టీబీసీ వద్దకు చేరుకుంది. శ్రీవారి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 69,012 మంది స్వామి వారిని దర్శించుకున్నారు. 29,195 మంది తలనీలాలు సమర్పించారు. హుండీలో రూ.4.59 కోట్లు వేశారు.

'కుప్పం ఎంపీపీ అశ్వినికి భద్రత కల్పించాలి'

అమరావతి: చంద్రబాబు ప్రోద్బలంతో టీడీపీ గూండాల దాడికి గురైన కుప్పం ఎంపీపీ అశ్వినికి పోలీస్ భద్రత కల్పించాలని రాష్ట్ర ఎంపీపీల సంక్షేమ సంఘం కన్వీనర్ మేకల హనుమంతరావు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ..జీవితంలో అధికారంలోకి రాలేమని గ్రహించిన చంద్రబాబు హింసా రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కుప్పం ఎంపీపీ అశ్వినికి ప్రాణహాని ఉందని ఆమెకు భద్రత కల్పించాలని డీజీపీని కోరనున్నట్లు చెప్పారు.

అక్టోబర్‌లో తిరుపతిలో జాతీయ సదస్సు

బి.కొత్తకోట: పంటలను ఆశించే తెగుళ్లపై అక్టోబర్ 10,19,20 తేదీల్లో తిరుపతిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సెంట్రల్ జోనల్ అధ్యక్షుడు, అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం బయ్యప్పగారిపల్లె ఉద్యానవన పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.శేషకిరణ్ శనివారం తెలిపారు.

శ్రీశైలం, సాగర్ డ్యామ్‌లు ఫుల్

- గరిష్టస్థాయికి చేరుకున్న రెండు జలాశయాలు
- శ్రీశైలంలో రెండు, సాగర్‌లో 14 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల


శ్రీశైలంలో రెండు గేట్ల ద్వారా సాగర్‌కు విడుదల అవుతున్న నీరు

శ్రీశైలం ప్రాజెక్ట్/విజయపురిసౌత్ (మాచర్ల) : రాష్ట్రంలోని శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలు నిండుకుండను తలపిస్తున్నాయి. పూర్తిస్థాయిలో అవి నిండిపోవడంతో వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలంలో పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరుకోవడంతో శనివారం మరోసారి డ్యామ్‌లోని రెండు గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 55,966 క్యూసెక్కులను దిగువకు వదిలారు. ఎగువన జూరాల, సుంకేసుల నుంచి ఇక్కడకు 1,60,459 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. దీంతో కుడిగట్టు కేంద్రంలో శుక్ర, శనివారాల్లో 14.976 మిలియన్ యూనిట్లు, ఎడమగట్టు కేంద్రంలో 17.175 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. అనంతరం 67,003 క్యూసెక్కుల నీటిని, స్పిల్ వే ద్వారా 2,340 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేశారు. బ్యాక్‌వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 21,166 క్యూసెక్కులు, హంద్రీనీవా సుజల స్రవంతికి 1,688 క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,490 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జలాశయంలో 214.3637 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

సాగర్‌లోనూ 14గేట్ల ద్వారా నీటి విడుదల

నాగార్జునసాగర్ వద్ద కూడా శనివారం 14 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో కృష్ణా పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో జలాశయాలకు మళ్లీ నీటి ప్రవాహం పెరిగింది. దీంతో అవన్నీ జలకళను సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో.. సాగర్ జలాశయం నీటి మట్టం పూర్తిస్థాయిలో 590 అడుగులకు (312.0450 టీఎంసీలు) చేరుకోవడంతో ఇందులోకి వచ్చిన నీటిని వచ్చింది వచ్చినట్లు 14గేట్ల ద్వారా 1,13,400 క్యూసెక్కులు, ప్రధాన విద్యుదుత్పాదన కేంద్రం ద్వారా 33,292 క్యూసెక్కులు మొత్తం 1,46,692 క్యూసెక్కులు నదిలోకి విడుదల చేస్తున్నారు. కుడి కాల్వకు 9,274 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,791 క్యూసెక్కులు, వరద కాల్వకు 400 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీకి 2,400 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

విద్యార్థుల్లో పరిశోధనా నైపుణ్యం పెరగాలి

ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి

లబ్బీపేట(విజయవాడ తూర్పు): విద్యార్థుల్లో పరిశోధనా నైపుణ్యం పెరగాలి అని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి అన్నారు. ఆ దిశగా జాతీయ విద్యా విధానం ద్వారా కేంద్రం భారీ మార్పులు తీసుకువచ్చిందని చెప్పారు. శనివారం విజయవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో 'నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ–ఒక అంచనా' అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ..


మాట్లాడుతున్న హేమచంద్రారెడ్డి

విద్యారంగంలో మొత్తం 27 అంశాల్లో మార్పులు చేశారని చెప్పారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని అమలు చేయడంలో ఏపీ ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు. ప్రాక్టికల్స్‌తో కూడిన విద్యను ప్రతి ఒక్కరూ అభ్యసించేందుకు.. ఇంటర్న్‌షిప్స్‌ని తప్పనిసరి చేసినట్లు చెప్పారు. విద్యార్థుల్లో పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించేందుకు.. రాష్ట్రంలో పలుచోట్ల రీసెర్చ్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నైపుణ్యంతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడమే కొత్త విద్యా పాలసీ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. సదస్సులో కృష్ణా యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ వి.వెంకయ్య, ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ విభాగ ప్రొఫెసర్ అరబింద్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కల్పన, డైరెక్టర్ విజయలక్ష్మి, సిద్ధార్థ అకాడమీ జాయింట్ సెక్రటరీ ఎస్.లలిత్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



'దమ్ము' చూపిన మహిళా ఎమ్మెల్యే!

శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాగాణి పొలంలో ట్రాక్టర్‌తో దమ్ము పట్టారు. మెళియాపుట్టి మండలం పొగడవిల్లి సమీపంలో గిరిజనులు ట్రాక్టర్‌తో దమ్ము చేస్తుండగా, శనివారం అటుగా కారులో వెళుతున్న ఎమ్మెల్యే వారిని చూసి కారు దిగి ట్రాక్టర్ ఎక్కి దమ్ము పట్టారు. – పాతపట్నం

ఎమ్మెల్యే చెవిరెడ్డికి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

- 1.24 లక్షల మట్టి వినాయక ప్రతిమల తయారీ
- నియోజకవర్గంలో ఇంటింటికీ ఉచితంగా పంపిణీ

తిరుపతి రూరల్: ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ప్రతిష్టాత్మక 'ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం లభించింది. పర్యావరణ హితాన్ని కోరుతూ 1.24 లక్షల మట్టి విగ్రహాలను తయారు చేయించడంతో పాటు ప్రజలకు ఉచితంగా ఇంటింటికీ అందిస్తున్న ఆయన అవార్డుకు అర్హత సాధించారు. శనివారం తిరుపతి రూరల్ మండలం చిగురువాడ అకార్డ్ స్కూల్ ఆవరణలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం ఎమ్మెల్యే చెవిరెడ్డి చేస్తున్న కృషిని గుర్తిస్తూ 'ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్' సంస్థ ప్రతినిధులు అవార్డుతో పాటు గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అంతేకాకుండా తమ సంస్థ శాశ్వత సభ్యత్వాన్ని కూడా ఉమాశంకర్ అందించారు.

ఏటా కొనసాగిస్తాం: ఎమ్మెల్యే చెవిరెడ్డి

దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా చంద్రగిరి నియోజకవర్గంలో 1.24 లక్షల మట్టి విగ్రహాలు ఎక్కడికక్కడ తయారు చేసి పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వివరించారు.



ర్యాలీలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి, తుడా వీసీ హరికృష్ణ

ఏటా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. పదేళ్లుగా చంద్రగిరి నియోజకవర్గంలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తుడా వీసీ హరికృష్ణ, కార్యదర్శి లక్ష్మి, వెస్ట్ డీఎస్పీ నరసప్ప, అకార్డ్ స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్లు ప్రశాంత్, వివేక్ పాల్గొన్నారు. కాగా, 'మట్టి వినాయకుని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ను నిషేధిద్దాం' అంటూ ప్లకార్డులు చేత బట్టి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డితో పాటు తుడా వీసీ హరికృష్ణ ప్లకార్డులు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు.

మరో 13 ఏళ్లకైనా రాజకీయ పరిపక్వత రాదు

- నీకే కిమ్ జోంగ్ ఉన్ ఆదర్శం
- సీఎం జగన్‌పై అభాండాలు నీ అవగాహనారాహిత్యం
- చంద్రబాబుపై ఎంపీ వి.విజయసాయిరెడ్డి ధ్వజం

సాక్షి, అమరావతి: కుప్పం నియోజకవర్గానికి 33 ఏళ్లుగా ప్రాతినిథ్యం వహిస్తున్నానని గర్వంగా చెప్పుకుంటున్న టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకు మరో 13 ఏళ్లకైనా రాజకీయ పరిపక్వత రాదేమోనని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి దెప్పి పొడిచారు. మూడేళ్ల.. మూణ్నెళ్ల క్రితం రాజ్యాంగబద్ధంగా జరిగిన ఎన్నికల్లో గెలిచిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్‌తో చంద్రబాబు పోల్చడం సిగ్గుచేటన్నారు. టీడీపీని ప్రజాస్వామ్యం లేని పేద (ఉత్తర) కొరియా పాలకపక్షం తరహాలో నడపాలనుకుంటున్న నారావారిపల్లె నేతకు కిమ్ ఆదర్శప్రాయుడు కావచ్చేమోనని ఎద్దేవా చేశారు. ఉత్తర కొరియాకు ఏ రకంగానూ ఆంధ్రప్రదేశ్‌తో పోలిక లేదని, ఏపీ సీఎం వైఎస్ జగన్‌కు నియంత కిమ్‌తో ఏ విధంగానూ సారూప్యం లేదని వివరించారు. కిమ్‌తో ఏపీ సీఎంను పోల్చడం చంద్రబాబు



అవగాహనా రాహిత్యానికి పరాకాష్టగా అభివర్ణించారు. సంపన్న సోదర దేశం దక్షిణ కొరియాకు పూర్తి విరుద్ధమైన ఉత్తర కొరియాలో ఏం జరుగుతోందో ఎవరికీ తెలియదని.. సైనిక పాలనతో ఈ పేద కొరియా కునారిల్లుతోందని గుర్తు చేశారు. చంద్రబాబు చలువతో సైజు కుదించుకుపోయిన ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో తండ్రీ కొడుకుల ఐదేళ్ల పాలన తర్వాత కూడా ఇంకా ప్రజాస్వామ్యం బతికే ఉందని.. పౌర హక్కులను ఇక్కడి రాజ్యాంగ వ్యవస్థలు కాపాడుతున్నాయని.. ఈ వ్యవస్థలను పరిరక్షించే బాధ్యతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చక్కగా నిర్వర్తిస్తున్నారని చెప్పారు. రెండు పొరుగు రాష్ట్రాల నీడన ఇంకా వెనుకబడి ఉన్న కుప్పంలో మూడు రోజులు కుప్పిగంతుల తర్వాత చంద్రబాబు నాయుడు తన నాటకాలకు తెర దించడం సంతోషమని ఎద్దేవా చేశారు. కుప్పం నుంచి పోతూపోతూ ఆంధ్రప్రదేశ్‌ని జనరంజకంగా పాలిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అభాండాలు వేయడం చంద్రబాబు వయసుకు తగని పని అని విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

డాక్టర్ ఎల్.ఆర్.స్వామికి గిడుగు పురస్కారం ప్రదానం


స్వామికి పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న దృశ్యం

విజయనగరం: తెలుగు భాషా పరిరక్షణ సమితి 2022 సంవత్సరానికి ప్రకటించిన గిడుగు పురస్కారాన్ని డాక్టర్ ఎల్.ఆర్. స్వామికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, బెలగాం భీమేశ్వరరావు సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, డాక్టర్ జక్కు రామకృష్ణ శనివారం ప్రదానం చేశారు. మహారాజా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సూర్యకాంతి, తెలుగు విభాగం అధిపతి డాక్టర్ శశికళ, గేట్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు గురాన అయ్యలు మాట్లాడారు. గిడుగు రామమూర్తి తెలుగు భాషకు చేసిన సేవలను వివరించారు. గిడుగు పట్టుదల, క్రమశిక్షణను నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పురస్కార గ్రహీత స్వామి మాట్లాడుతూ సాహిత్యం సముద్రం వంటిదని, దానిని అభ్యసించడం నిరంతర ప్రక్రియ అని అన్నారు. సమితి సలహాదారు సుభద్రాదేవి, శిరేల సన్యాసిరావు, భోగరాజు సూర్యలక్ష్మి, భైరవభట్ల ఆదిత్య పాల్గొన్నారు

ఉద్యోగాలను సృష్టించాలి

- శ్రీసిటీ ట్రిపుల్ ఐటీ 5వ స్నాతకోత్సవంలో కేంద్ర సహాయ మంత్రి సుభాష్ సర్కార్
- 218 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం

వరదయ్యపాళెం: డిగ్రీలు పొందిన విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాల సృష్టికర్తలుగా ఎదగాలని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుభాష్ సర్కార్ సూచించారు. శ్రీసిటీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ) కళాశాల ఐదో స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సుభాష్ సర్కార్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీలు పొందడంతోపాటు మంచి అనుభవ జ్ఞానాన్ని సంపాదించాలని, అది జీవితంలో ఎదుగుదలకు తోడ్పడుతుందని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో స్టార్టప్‌ల స్వర్ణయుగం ప్రారంభమైందని, విద్యార్థులు ప్రతిభను కనబరుస్తూ తమ ఊహలను ఆచరణలో పెట్టాలని, యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పేర్కొన్నారు. విద్యార్థులు తమ కోసం, దేశం కోసం పని చేయాలన్నారు. ట్రిపుల్ ఐటీ–శ్రీసిటీ గవర్నింగ్ బోర్డ్ చైర్మన్ ఎం.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నూతన విద్యావిధానం, ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా తదితర కార్యక్రమాల ద్వారా దాదాపు ప్రతి రంగంలో త్వరితగతిన మార్పు వస్తోందని చెప్పారు. ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కన్నాబిరాన్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం–2020 ఆవశ్యకతను గుర్తించి, దాని అమలు కోసం తాము కృషి చేస్తామని, తమ విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా పాఠ్యాంశాలను రూపొందించామని తెలిపారు. స్నాతకోత్సవంలో 208 మంది బీ.టెక్, ఐదుగురు ఎంఎస్, ఐదుగురు పీహెచ్‌డీ విద్యార్థులు, మొత్తం 218 మందికి పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ–శ్రీసిటీ గవర్నింగ్ బోర్డ్ సభ్యుడు, శ్రీసిటీ చైర్మన్ సి.శ్రీనివాసరాజు, క్యాటర్ పిల్లర్ టెక్నాలజీ సెంటర్ డైరెక్టర్ భువన్ ఆనందకృష్ణన్, ట్రిపుల్ ఐటీ సెనేట్ సభ్యులు, ప్రముఖ విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


కేంద్ర సహాయ మంత్రి సుభాష్ సర్కార్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఎం.బాలసుబ్రహ్మణ్యం


రూ.12 కోట్ల ఫోన్లు కొట్టేశారు

24 గంటల్లోపే రికవరీ

సాగర్ (మధ్యప్రదేశ్): కోట్లు విలువచేసే స్మార్ట్ ఫోన్లను రవాణా చేస్తున్న కంటైనర్‌ను నలుగురు దొంగలు లూటీ చేశారు. మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లా మహారాజ్‌పూర్ సమీపంలో 44వ నంబర్ జాతీయ రహదారిపై గురువారం రాత్రి ఈ చోరీ జరిగింది. అయితే ఆ ఫోన్లన్నింటినీ 24 గంటల్లోపే పోలీసులు సినీ ఫక్కీలో స్వాధీనం చేసుకున్నారు. దొంగలు మాత్రం పారిపోయారు. దాదాపు రూ.12 కోట్ల విలువైన ఈ మొబైల్ ఫోన్లను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మీదుగా హరియాణాలోని గురుగ్రామ్‌కు తీసుకెళ్తున్నారు. ట్రక్కును గురువారం రాత్రి నలుగురు దుండగులు అడ్డుకుని డ్రైవర్‌ను కిడ్నాప్ చేశారు. నరసింగాపూర్ వద్ద అతన్ని దింపేసి ఫోన్లను కంటైనర్ నుంచి తమ ట్రక్కులోకి మార్చుకుని పారిపోయారు. శుక్రవారం రాత్రి ఘటనాస్థలికి 400 కిలోమీటర్ల దూరంలో మధ్యప్రదేశ్ పోలీసులు అడ్డగించడంతో ట్రక్కును వదిలేసి పారిపోయారు. మొత్తం ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సాగర్ ఎస్పీ తరుణ్ నాయక్ చెప్పారు.

ఆ చల్లని సముద్ర గర్భంలో... అగ్నిపర్వతమే బద్దలైతే?

మానవాళికి పెనుముప్పే ● అతి త్వరలో అలాంటి ప్రమాదం! ● బ్రిటన్ శాస్త్రవేత్తల హెచ్చరికలు



సముద్ర గర్భంలో ఓ అతి పెద్ద అగ్నిపర్వతం బద్దలైతే? అది పెను వాతావరణ మార్పులకు దారితీస్తే? ఫలితంగా మానవాళి చాలావరకు తుడిచిపెట్టుకుపోతే? ఏదో హాలీవుడ్ సినిమా సన్నివేశంలా అన్పిస్తోందా? కానీ ఇలాంటి ప్రమాదమొకటి కచ్చితంగా పొంచి ఉందట. అదీ ఈ శతాబ్దాంతం లోపు! ఇలాంటి ఉత్పాతాల వల్లే గతంలో మహా మహా నాగరికతలే తుడిచిపెట్టుకుపోయాయట. ఇప్పుడు అలాంటి ప్రమాదం జరిగితే దాని ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనే ప్రయత్నాలేవీ జరగడం లేదంటూ వోల్కెనాలజిస్టులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ శతాబ్దాంతం లోపు సముద్ర గర్భంలో కనీవినీ ఎరగనంత భారీ స్థాయిలో అగ్నిపర్వత పేలుడు సంభవించవచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. అదే జరిగితే ప్రపంచ జనాభాలో సగానికి పైగా నశించిపోవచ్చని అంచనా వేస్తున్నారు. గత జనవరి 14న దక్షిణ పసిఫిక్ మహాసముద్ర అంతర్భాగంలో హంగా టోంగా హంగా అగ్నిపర్వతం బద్దలైనప్పుడు జపాన్, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా తీర ప్రాంతాలను భారీ సునామీ ముంచెత్తింది. ఇది ఆయా ప్రాంతాల్లో అపార ఆర్థిక నష్టం కలిగించింది. అంతకు 10 నుంచి ఏకంగా 100 రెట్ల తీవ్రతతో అలాంటి ప్రమాదమే మరికొన్నేళ్లలోనే మనపైకి విరుచుకుపడవచ్చని డెన్మార్క్‌లోని కోపెన్‌హెగన్‌లో ఉన్న నీల్స్ బోర్ ఇన్‌స్టిట్యూట్ బృందం హెచ్చరిస్తోంది. గ్రీన్‌లాండ్, అంటార్కిటికాల్లోని మంచు నిల్వలపై వారు చేసిన పరిశోధనల్లో ఈ విషయం వెల్లడైందట. 'మాగ్నిట్యూడ్ 7' తీవ్రతతో విరుచుకుపడే ఆ ఉత్పాతాన్ని తప్పించుకోవడం మన చేతుల్లో లేదని బర్మింగ్‌హం యూనివర్సిటీలో వోల్కెనాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ జిస్టు మైకేల్ కసిడీ అంటుండటం ఆందోళన కలిగించే విషయం. హంగా టోంగా హంగా అగ్నిపర్వత పేలుడును పలు అంతరిక్ష ఉపగ్రహాలు స్పష్టంగా చిత్రించాయి. ''దాని తాలూకు బూడిద వాతావరణంలో వేలాది అడుగుల ఎత్తుకు ఎగజిమ్మింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి కూడా ఇది స్పష్టంగా కన్పించింది'' అని నాసా పేర్కొంది. ''ఆస్టిరాయిడ్లు ఢీకొనడం వంటి అంతరిక్ష ప్రమాదాల బారినుంచి భూమిని తప్పించే కార్యక్రమాలపై నాసా వంటి అంతరిక్ష సంస్థలు వందలాది కోట్ల డాలర్లు వెచ్చిస్తున్నాయి. కానీ తోకచుక్కలు, ఆస్టిరాయిడ్లు ఢీకొనే ముప్పుతో పోలిస్తే భారీ అగ్నిపర్వత పేలుడు ప్రమాదానికే వందలాది రెట్లు ఎక్కువగా ఆస్కారముందన్నది చేదు నిజం. అయినా ఇలాంటి వినాశనం తాలూకు ప్రభావం నుంచి ప్రపంచాన్ని కాపాడేందుకు అంతర్జాతీయంగా ఎలాంటి కార్యక్రమమూ లేకపోవడం విచారకరం'' అంటూ కసిడీ వాపోయారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

అప్పట్లో అపార నష్టం

'7 మాగ్నిట్యూడ్'తో చివరిసారిగా 1815లో ఇండొనేసియాలోని తంబోరాలో ఓ అగ్నిపర్వతం బద్దలైంది. దాని దెబ్బకు లక్ష మందికి పైగా మరణించారు. పేలుడు ఫలితంగా అప్పట్లో వాతావరణంలోకి ఎగసిన బూడిద పరిమాణం ఎంత భారీగా ఉందంటే 1815ను ఇప్పటికీ వేసవి లేని ఏడాదిగా చెప్పుకుంటారు. దాని దెబ్బకు భూమి సగటు ఉష్ణోగ్రత ఒక డిగ్రీ తగ్గింది. ఆ ఫలితంగా సంభవించిన వాతావరణ మార్పుల దెబ్బకు ఆ ఏడాది చైనా, యూరప్, ఉత్తర అమెరికాల్లో ఒకవైపు భారీగా పంట నష్టం జరిగింది. మరోవైపు భారత్, రష్యా తదితర ఆసియా దేశాలను భారీ వరదలు ముంచెత్తాయి. 1815తో పోలిస్తే నేటి ప్రపంచం జనాభాతో కిటకిటలాడిపోతోందని గుర్తుంచుకోవాలని కసిడీ అంటున్నారు. ''ఇప్పుడు గనక అలాంటి ఉత్పాతం జరిగితే లెక్కలేనంత మంది చనిపోవడమే గాక అంతర్జాతీయ వర్తక మార్గాలన్నీ చాలాకాలం పాటు మూతబడవచ్చు. దాంతో నిత్యావసరాల ధరలకు రెక్కలొస్తాయి. కొన్నిచోట్ల కరువు కాటకాలు, మరికొన్నిచోట్ల వరదల వంటివి తలెత్తుతాయి'' అని హెచ్చరించారు. ''సముద్ర గర్భంలో ఎన్ని వందలు, వేల అగ్నిపర్వతాలు నిద్రాణంగా ఉన్నదీ మనకు తెలియదు. ధ్రువాల్లో మంచు విపరీతంగా కరుగుతోంది. సముద్ర మట్టాలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. తద్వారా ఉత్పన్నమయ్యే ఒత్తిడికి సముద్ర గర్భంలో ఏదో ఓ నిద్రాణ అగ్నిపర్వతం అతి త్వరలో ఒళ్లు విరుచుకోవచ్చు. కనీవినీ ఎరగని రీతిలో బద్దలు కావచ్చు. అది జనవరి 14 నాటి పేలుడును తలదన్నేలా ఉంటుంది'' అని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వాలు ఇప్పటినుంచే సన్నద్ధమైతే మంచిదని సూచిస్తున్నారు.

క్లుప్తంగా...

కర్ణాటకలో ప్రముఖ స్వామీజీపై లైంగిక దాడి కేసు

మైసూరు: కర్ణాటకలో చిత్రదుర్గంలోని ఓ ప్రముఖ మఠం స్వామీజీపై పోక్సో కేసు నమోదవడం కలకలం రేపింది. ఈ మఠం పలు విద్యాసంస్థలను, హాస్టళ్లను నిర్వహిస్తోంది. హాస్టల్ వార్డెన్ తమను స్వామీజీ వద్దకు పంపేదని, ఆయన మత్తుమందు కలిపిన ప్రసాదమిచ్చి లైంగిక దాడికి పాల్పడేవాడంటూ విద్యాసంస్థలకు చెందిన బాధిత విద్యార్థినులు ఆరోపించారు. దాంతో స్వామీజీ, వార్డెన్ సహా నలుగురిపై పోక్సో సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ స్వామీజీకి రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గంలో బాగా పలుకుబడి ఉంది.

సోనాలీ ఫోగాట్ హత్య కేసు... మరో ఇద్దరి అరెస్టు

పనాజీ: బీజేపీ నేత సోనాలీ ఫోగాట్ హత్య కేసులో డ్రగ్స్ విక్రేత దత్తప్రసాద్ గోవాంకర్, కర్లీస్ రెస్టారెంట్ యజమాని ఎడ్విన్ నూనీస్‌ను అరెస్టు చేసినట్లు గోవా పోలీసులు శనివారం ప్రకటించారు. దత్తప్రసాద్ తమకు మాదక ద్రవ్యాలు సరఫరా చేశాడని ఫోగాట్‌ను హత్య ఆరోపణలపై అరెస్టయిన ఆమె సహచరులు సుదీర్ సగ్వాన్, సుఖ్వీందర్ సింగ్ అంగీకరించారు. కోర్టు వారిని 10 రోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. ఈ నెల 22న హత్యకు ముందు కర్లీస్ రెస్టారెంట్‌లోనే అర్ధరాత్రి పొద్దుపోయే దాకా సోనాలీ పార్టీ చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

రాయితీ ఎరువులన్నీ 'భారత్' బ్రాండ్ కిందే..

న్యూఢిల్లీ: యూరియా, డీఏపీతోపాటు అన్ని రకాల రాయితీ ఎరువులను వచ్చే అక్టోబర్ నుంచి 'భారత్' అనే బ్రాండ్ కిందే విక్రయించనున్నారు. పీఎంబీజేపీ కింద 'వన్ నేషన్.. వన్ ఫెర్టిలైజర్' కార్యక్రమానికి కేంద్రం శ్రీకారం చుడుతోంది. కంపెనీలు ఇకపై తమ ఎరువుల బస్తాపై మూడింట రెండొంతుల స్థలంలో భారత్ బ్రాండ్, పీఎంబీజేపీ లోగో ముద్రించాల్సి ఉంటుందని కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రి మన్‌సుఖ్ మాండవియా చెప్పారు.

దర్యాప్తు సంస్థలు బలోపేతం: అమిత్ షా

రాయ్‌పూర్: ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయడమే విధానంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఎన్ఐఏ వంటి దర్యాప్తు సంస్థలను, ఉగ్రవాద వ్యతిరేక చట్టాలను మరింత బలోపేతం చేసిందన్నారు. 2024 మే కల్లా ఎన్ఐఏకు అన్ని రాష్ట్రాల్లోనూ శాఖలు ఏర్పాటవుతాయని చెప్పారు. రాయ్‌పూర్‌లో ఎన్ఐఏ శాఖను శనివారం ఆయన ప్రారంభించారు. ''వామపక్ష తీవ్రవాదాన్ని కూడా కట్టడి చేశాం. మా చర్యల వల్ల దాని ప్రభావం 120 జిల్లాల నుంచి 46 జిల్లాలకు పరిమితమైపోయింది'' అని చెప్పారు.

..రాహుల్‌ను మించినోళ్లు లేరు: ఖర్గే

బెంగళూరు: కాంగ్రెస్ అధ్యక్షుడయ్యే పూర్తి అర్హతలు దేశం మొత్తమ్మీద రాహుల్ గాంధీకి మాత్రమే ఉన్నాయని ఆ పార్టీ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే అన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో బరిలో దిగేలా ఆయనను ఒప్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'కన్యాకుమారి నుంచి కశ్మీర్ దాకా, పశ్చిమబెంగాల్ నుంచి గుజరాత్‌దాకా దేశమంతటా పార్టీకి అధ్యక్షుడిగా సమ్మతి సంపాదించే ఏకైక వ్యక్తి రాహులే. ఆయన చరిష్మాతో సరిపోలే వ్యక్తి మరొకరు లేరు. ఇంకెవరైనా ఉన్నారేమో మీరే చెప్పండి' అన్నారు. ''పార్టీ కోసం, ఆర్ఎస్ఎస్–బీజేపీపై పోరాటం కోసం, దేశ సమైక్యత కోసం అధ్యక్ష పదవికి రాహుల్‌ను ఒప్పిస్తామన్నారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల షెడ్యూల్ తేదీలను ఆదివారం ఢిల్లీలో సీడబ్ల్యూసీ భేటీలో ఖరారుచేయనున్నారు. 2019లో సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి తర్వాత అధ్యక్ష పదవి నుంచి తప్పుకున్నారు. అప్పటినుంచి ఆ బాధ్యతలను తాత్కాలిక హోదాలో సోనియాగాంధీ నిర్వర్తిస్తున్నారు.

తేదీలు ఖరారుకు నేడు సీడబ్ల్యూసీ భేటీ

కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల తేదీని ఖరారు చేయడానికి సీడబ్ల్యూసీ సోమవారం సమావేశం కానుంది. ఆజాద్ రాజీనామా, రాహుల్‌పై ఆయన తీవ్ర విమర్శల నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంపై సభ్యులంతా విశ్వాసం ప్రకటించే అవకాశముంది. భేటీలో సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొంటారు. వైద్య పరీక్షల సోనియా అమెరికా వెళ్లడం తెలిసిందే. రాహుల్, ప్రియాంక కూడా ఆమె వెంట వెళ్లారు అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ కొద్ది వారాలు ఆలస్యమవుతుందని, అక్టోబర్ నాటికి పూర్తి స్థాయి అధ్యక్షుడు పగ్గాలు చేపడతరాని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 7 నుంచి కాంగ్రెస్ భారత్ జోడో యాత్ర మొదలు కానుండడంతో అధ్యక్ష ఎన్నికలు కాస్త ఆలస్యంగా జరుగుతాయని ఆ వర్గాలు వివరించాయి.

ఆజాద్‌వి తప్పుడు వ్యాఖ్యలు: పైలట్

న్యూఢిల్లీ: సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వరస పరాజయాలకు రాహుల్ గాంధీ ఒక్కడినే బాధ్యున్ని చేయడం సరికాదని ఆ పార్టీ నేత సచిన్ పైలట్ అన్నారు. పార్టీని వీడుతూ, రాహుల్‌పై ఈ మేరకు గులాం నబీ ఆజాద్ చేసిన విమర్శలను తీవ్రంగా తప్పుబట్టారు. ఆజాద్ లేఖను వ్యక్తిగత దూషణాస్త్రంగా అభివర్ణించారు. ''బీజేపీ దుష్పాలనపై 'భారత్‌జోడో యాత్ర' పేరిట కాంగ్రెస్ పోరుబాట పడుతున్న తరుణంలో సొంత పార్టీపై విమర్శలు ఎక్కుపెడుతూ రాహుల్‌ను లక్ష్యంగా చేసుకుని ఆజాద్ లేఖ రాయడం అత్యంత విచారకరం'' అని శనివారం వ్యాఖ్యానించారు. 'ఐదు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్‌లో ఆజాద్ వేర్వేరు హోదాలను అనుభవించి, పార్టీకి అవసరమైన కీలక సమయంలో నిష్క్రమించడం, నిందించడం దారుణం' అన్నారు.

యు.యు.లలిత్ అనే నేను..

సుప్రీంకోర్టు 49వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం ● ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ పుట్టినరోజు సందర్భంగా ఢిల్లీలో ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న నూతన సీజేఐ జస్టిస్ యూయూ లలిత్

న్యూఢిల్లీ: భారత సుప్రీంకోర్టు 49వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉదయ్ ఉమేశ్ లలిత్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణం చేయించారు. రిజిస్టర్‌లో సంతకం చేసిన అనంతరం జస్టిస్ లలిత్‌కు రాష్ట్రపతి ముర్ము అభినందనలు తెలియజేశారు. ప్రమాణ స్వీకారోత్సవంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు, మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రమాణం చేసిన తర్వాత జస్టిస్ లలిత్ తన తండ్రి, బాంబే హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఉమేశ్ రంగనాథ్ లలిత్(90)తోపాటు కుటుంబ పెద్దల పాదాలకు నమస్కరించి, ఆశీర్వాదం పొందారు. బార్ నుంచి నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన రెండో వ్యక్తి జస్టిస్ లలిత్. 1964లో జస్టిస్ ఎస్.ఎం.సిక్రీ బార్ నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ లలిత్ పదవీ విరమణ అనంతరం నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డీవై చంద్రచూడ్ నియమితులయ్యే అవకాశముంది.

100 రోజుల్లోపే పదవిలో ఉండే ఆరో సీజేఐ

దేశంలో ఇప్పటిదాకా 100 రోజుల్లోపే పదవిలో ఉన్న ఆరో ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ యు.యు.లలిత్ రికార్డుకెక్కనున్నారు. ఆయన ఈ ఏడాది నవంబర్ 8న పదవీ విరమణ చేస్తారు. అంటే కేవలం 74 రోజులపాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తారు. ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన జస్టిస్ కమల్ నారాయణ్ సింగ్ 18 రోజులు, జస్టిస్ రాజేంద్రబాబు 30 రోజులు, జస్టిస్ జె.సి.షా 36 రోజులు, జస్టిస్ జి.బి.పట్నాయక్ 41 రోజులు, జస్టిస్ ఎల్.ఎం.శర్మ 86 రోజులపాటు పదవిలో కొనసాగారు.

టిక్ టిక్ టిక్

నేడే నోయిడా జంటభవనాల కూల్చివేత




నోయిడా: ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో సూపర్‌టెక్ సంస్థ అక్రమంగా నిర్మించిన జంట భవనాల కూల్చివేతకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజల్లో దడ మొదలైంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ జంట భవనాలను ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకి కూల్చివేయడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఒక్క బటన్ నొక్కడంతో 100 మీటర్లకు పైగా పొడవైన ఆ భవనాలు కేవలం 10 సెకండ్లలోపే పేకమేడల్లా నేలమట్టం కానున్నాయి. భవనాల కూల్చివేతను చేపట్టిన ఎడిఫైస్ ఇంజనీరింగ్ సంస్థ సీఈఓ ఉత్కర్ష్ మెహతా శనివారం పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కూల్చివేతపై ఎలాంటి భయాలు వద్దని తాము చేపట్టిన ప్రక్రియ 150శాతం సురక్షితమైనదని హామీ ఇచ్చారు.

వాటర్‌ఫాల్ ఇంప్లోజన్ టెక్నిక్

ఈ తరహా భవనాలు కూల్చివేయడానికి మూడు మార్గాలున్నాయి. డైమండ్ కటర్, రోబోటిక్ టెక్నిక్, పేలుడు పదార్థాలు.. ఇలా మూడు రకాలుగా భవనాల్ని కూల్చేయవచ్చు. అయితే కూల్చడానికయ్యే ఖర్చు, సమయం, భద్రత అంశాలను దృష్టిలో ఉంచుకొని పేలుడు పదార్థాల ద్వారా ''కంట్రోల్డ్ ఇంప్లోజన్'' (వాటర్‌ఫాల్ ఇంప్లోజన్) విధానంతో కొన్ని సెకండ్లలో కూల్చేయనున్నారు. ఈ టెక్నిక్‌ను 1773లో ఐర్లాండ్‌లోని వాటర్‌ఫోర్డ్‌లో హోలీ ట్రినిటీ కేథడ్రాల్ భవనం కూల్చివేతకు తొలిసారిగా ఉపయోగించారు. 2020లో కేరళలోని కొచికి సమీపంలో మారాడు పట్టణంలో కోస్తా తీర ప్రాంత నిబంధనలను అతిక్రమించి నిర్మించిన నాలుగు లగ్జరీ అపార్ట్‌మెంట్లను కూడా పేలుడు పదార్థాలను వినియోగించి కూల్చివేశారు. వంతెనలు, సొరంగాలు, భవనాలు, ఇతర నిర్మాణాలను కూల్చివేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఈ విధానమే అత్యంత భద్రమైనదని తేలింది.

వాయు కాలుష్యంతో అనారోగ్య సమస్యలు

జంట భవనాల కూల్చివేత సమయంలో తమ ఇళ్లకి ఏం జరుగుతుందోనని, దుమ్ము ధూళి కారణంగా ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయేమోనని చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనాల కూల్చివేత సమయంలో వచ్చే ధూళి కొన్ని వారాల పాటు గాల్లోనే ఉండడం వల్ల శ్వాసకోశ ఇబ్బందులు రావచ్చునని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే దేశంలో అత్యంత కాలుష్య నగరాల్లో నోయిడా ముందు వరసలోనే ఉంది. ఇప్పుడు వాయుకాలుష్యం మరింతగా పెరిగే అవకాశాలున్నాయి. ఆ భవనాల పక్కనే



ఉన్న ఎమరాల్డ్ కోర్టు, ఏటీఎస్ విలేజ్‌లో ఉంటున్న 5 వేల మందికిపైగా ఆదివారం ఉదయం ఇళ్లు ఖాళీ చేసి వెళ్లనున్నారు. ''మేము చాలా ప్రమాదంలో ఉన్నాం. భవనాల కూల్చివేత సమయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా మా ఇళ్లు ఏమయిపోతాయోనన్న భయాన్ని మాటల్లో చెప్పలేను'' అని సీనియర్ రెసిడెంట్ ఆర్‌కె రస్తోగి ఆందోళన వ్యక్తం చేశారు. ఏటీఎస్ విలేజ్‌లో నివాసం ఉండే మౌసమి భవనాల కూల్చివేసిన తర్వాత ఏర్పడే దుమ్ము, ధూళికి ఎలాంటి శ్వాసకోశ ఇబ్బందులు వస్తాయోనని ఆందోళన వ్యక్తం చేశారు.

నోయిడా జంట భవనాల నిర్మాణం : 2012
రెండు జంట భవనాలు : అపెక్స్ (32 అంతస్తులు), సియాన్ (29 అంతస్తులు)
భవనాలకు చేసిన రంధ్రాలు : 9,600
నింపిన పేలుడు పదార్థాలు : 3,700 కేజీలకు పైగా
టవర్స్ నిర్మాణ వ్యయం : రూ.70 కోట్లు
కూల్చివేతకు ఖర్చు : రూ.20 కోట్లు
శిథిలాలు : 55,000 నుంచి 80 వేల టన్నులు
శిథిలాల తరలింపునకు పట్టే సమయం: 3 నెలలు

జయలలిత మరణంపై ప్రభుత్వానికి నివేదిక

సీఎంకు సమర్పించిన జస్టిస్ ఆర్ముగస్వామి



సాక్షి, చెన్నై: తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత అనుమానాస్పద మరణంపై విచారణకు ఏర్పాటు చేసిన జస్టిస్ ఎ.ఆర్ముగస్వామి కమిషన్ శనివారం సీఎం స్టాలిన్‌కు నివేదిక అందజేసింది. దానిపై సోమవారం మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు. జయలలిత 2016 డిసెంబర్ 5న చెన్నై అపోలో ఆసుపత్రిలో కన్నుమూయడం తెలిసిందే. ఆమె మరణంపై అనుమానాలు, ఆరోపణలు వెల్లువెత్తాయి. దాంతో నిజానిజాలను నిగ్గుతేల్చడానికి అప్పటి అన్నాడీఎంకే ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ వేసింది. అపోలో ఆసుపత్రి యాజమాన్యం కోర్టును ఆశ్రయించడం తదితరాలతో విచారణ రెండేళ్లు ఆలస్యమైంది. డీఎంకే ప్రభుత్వం విచారణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. కమిషన్ గడువును 14 సార్లు పొడిగించారు. శనివారం మీడియాతో మాట్లాడిన జస్టిస్ ఆర్ముగస్వామి నివేదికలోని అంశాలను వెల్లడించేందుకు నిరాకరించారు.

రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడానికి... రూ.6,300 కోట్లు వెచ్చించింది

బీజేపీపై కేజ్రీవాల్ ఆరోపణలు

న్యూఢిల్లీ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మరోసారి విరుచుకుపడ్డారు. బీజేపీయేతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టేందుకు ఏకంగా రూ.6,300 కోట్లు వెచ్చించిందని శనివారం తీవ్ర ఆరోపణలు చేశారు. ''బీజేపీ ఆ పని చేయకపోతే ఆహార పదార్థాలపై జీఎస్టీ విధించే అవసరమే ఉండేది కాదు. ప్రజలకు ధరాఘాతం తప్పేది'' అని ఢిల్లీ అసెంబ్లీలో మాట్లాడుతూ నిప్పులు చెరిగారు. ''పెట్రోల్, డీజిల్‌పై పన్నులు, జీఎస్టీ సొమ్ములను ఎమ్మెల్యేలను కొనేందుకు బీజేపీ వెచ్చిస్తోంది. ప్రజా సమస్యలను పక్కన పెట్టి పడుతుంటే ఇతర పార్టీల ప్రభుత్వాలను కూలదోయడంలో బిజీగా ఉంది'' అన్నారు. బీజేపీలో చేరాలంటూ రూ.20 కోట్లు చొప్పున ఆశ చూపారని ఆప్ ఎమ్మెల్యేలు ఇటీవల ఆరోపించడం తెలిసిందే.

అస్సాం సీఎం, కేజ్రీవాల్ ట్విట్టర్ వార్

కేజ్రీవాల్, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ మధ్య ట్విట్టర్‌లో మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, అస్సాంలో సర్కారీ స్కూళ్ల పరిశీలనకు ఎప్పుడు రమ్మంటారని కేజ్రీవాల్ ప్రశ్నించారు. మరోవైపు, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌తోనూ కేజ్రీవాల్‌కు విభేదాలు ముదురుతున్నాయి. కేజ్రీవాల్ సంతకాలు లేవంటూ 47 ఫైళ్లను ఎల్జీ తిప్పిపంపారు.

స్వావలంబనకు స్ఫూర్తి ఖాదీ





సబర్మతీ నదిపై అటల్ వంతెన (ఇన్‌సెట్‌లో) వంతెనను ప్రారంభిస్తున్న మోదీ

అహ్మదాబాద్ 'ఖాదీ ఉత్సవ్'లో మోదీ

అహ్మదాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం గుజరాత్‌కు చేరుకున్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం అహ్మదాబాద్‌లోని సబర్మతీ రివర్‌ఫ్రంట్ వద్ద నిర్వహించిన 'ఖాదీ ఉత్సవ్'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అభివృద్ధి లక్ష్యాల సాధనకు, ఆత్మనిర్భర్ భారత్(స్వావలంబన)నకు ఖాదీ స్ఫూర్తిగా నిలుస్తుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ఒకప్పుడు మన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఖాదీని దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత నిర్లక్ష్యం చేశారని వాపోయారు. ఖాదీ ఉత్పత్తులను విస్తృతంగా వినియోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోయే పండుగ సీజన్‌లో బంధుమిత్రులకు ఖాదీ గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులను బహుమతులుగా అందజేయాలని అన్నారు. 75వ స్వాతంత్య్ర దినోత్సవాలను పురస్కరించుకొని 7,500 మంది ఇక్కడ చరఖా తిప్పి సరికొత్త రికార్డు సృష్టించారు. ప్రధాని మోదీ సైతం స్వయంగా చరఖా తిప్పారు. అహ్మదాబాద్‌లో నూతన ఖాదీ గ్రామోద్యోగ్ భవనాన్ని ప్రారంభించారు.

సబర్మతీపై అటల్ బ్రిడ్జి ప్రారంభం

గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో సబర్మతీ నదిపై పాదచారులు, సైక్లిస్టుల సౌకర్యార్థం నిర్మించిన 'అటల్ బ్రిడ్జి'ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి స్థానికులు అర్పిస్తున్న నివాళి ఈ వారధి అని చెప్పారు. అటల్ బ్రిడ్జిపై మోదీతోపాటు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సి.ఆర్.పాటిల్ కాసేపు సరదాగా నడిచారు. ప్రజలకు అభివాదం చేశారు. అటల్ బ్రిడ్జి సబర్మతీ నది రెండు ఒడ్డులను అనుసంధానించడమే కాదు, విశిష్టమైన, వినూత్నమైన డిజైన్‌తో ఆకట్టుకుంటోందని మోదీ అన్నారు. అటల్ జీని గుజరాత్ ఎంతగానో ప్రేమించిందని చెప్పారు. 1996 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన గాంధీనగర్ నుంచి పోటీచేసి, రికార్డుస్థాయిలో ఓట్లు సాధించి, ఘన విజయం సాధించారని గుర్తుచేశారు.

- అటల్ బ్రిడ్జి పొడవు 300 మీటర్లు. మధ్యభాగంలో దీని వెడల్పు 14 మీటర్లు.
- పాదచారులు, సైకిల్ ప్రయాణికులు మాత్రమే ఉపయోగించుకోవచ్చు.
- విభిన్నమైన డిజైన్, ఎల్ఈడీ లైటింగ్‌తో చూపరులకు కనువిందు చేస్తోంది.
- సబర్మతీ రివర్‌ఫ్రంట్ పశ్చిమ భాగంలోని ఫ్లవర్ గార్డెన్‌ను, తూర్పు భాగంలో రాబోయే ఆర్ట్స్ అండ్ కల్చరల్ సెంటర్‌ను అనుసంధానిస్తుంది.
- 2,600 మెట్రిక్ టన్నుల స్టీల్ పైపులు ఉపయోగించి అటల్ బ్రిడ్జి నిర్మించారు.
- పైకప్పును రంగుల వస్త్రంతో అలంకరించారు.



కుంతీ జిల్లాలో ఎమ్మెల్యేలతో కలిసి సీఎం హేమంత్ బోటు షికారు

రిసార్ట్‌కు ఎమ్మెల్యేలు

గోడదూకుడు భయంతో సోరెన్ చర్యలు ● జార్ఖండ్ సీఎం అనర్హతపై అదే సస్పెన్స్

రాంచీ: జార్ఖండ్‌లో రాజకీయ సంక్షోభం ముదురుతోంది. సీఎం హేమంత్ సోరెన్ శాసనసభ్యత్వం రద్దుపై మూడు రోజులుగా నెలకొన్న సస్పెన్స్ అలాగే కొనసాగుతోంది. ఈలోగా రిసార్టు రాజకీయాలకు తెర లేచింది. ఎమ్మెల్యేలు గోడ దూకుతారేమోనన్న భయంతో వారిని సోరెన్ క్యాంపుకు తరలించారు. శనివారం ఉదయం పాలక యూపీఏ భాగస్వామ్య పక్షాలైన జార్ఖండ్ ముక్తి మోర్చా, కాంగ్రెస్, ఆర్జేడీ ఎమ్మెల్యేలతో సీఎం నివాసంలో మూడో దఫా సుదీర్ఘ సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యేలంతా నేరుగా లగేజీలతో పాటుగా భేటీకి రావడం విశేషం. ఆ వెంటనే వారందరినీ మూడు బస్సుల్లో గుర్తు తెలియని చోటుకి తరలించారు. వారిని పశ్చిమబెంగాల్‌కో, ఛత్తీస్‌గఢ్‌కో తీసుకెళ్లి ఉంటారంటూ వార్తలొచ్చాయి. కానీ ఎమ్మెల్యేలంతా కుంతీ జిల్లాలోని మూమెంట్స్ రిసార్ట్‌కు పిక్నిక్‌కు వెళ్తున్నారంటూ మంత్రులు ఆలంఘీర్ ఆలం, బన్నా గుప్తా చెప్పారు. సాయంత్రానికల్లా వారంతా రాంచీ తిరిగొచ్చినట్టు సమాచారం. సోరెన్ శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలన్న ఈసీ సిఫార్సుపై గవర్నర్ రమేశ్ బైస్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఉత్కంఠ రేపుతోంది.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 28 । ఆగస్టు । 2022



నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదానానికి గుడివాడకు చెందిన రమణవరపు యశస్ పేరిట విశ్వ భారతి వైజ్‌వుడ్ స్కూల్ చైర్మన్, కుటుంబ సభ్యులు శనివారం రూ.1,00,116 విరాళం సమర్పించారు.



378 మంది సర్టిఫికెట్ల పరిశీలన

ఏపీ ఈఏపీ సెట్‌లో ర్యాంకులు పొందిన స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభమైంది. శనివారం 378 మంది హాజరయ్యారు.

-8లో▸



ఫ్లాగ్ మార్చ్

భవానీపురం: ఎన్టీఆర్ జిల్లా పోలీసులు విజయవాడలో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ప్రారంభమై ఈ మార్చ్ గాంధీనగర్ ధర్నా చౌక్ వరకు కొనసాగింది.



అందరికీ నచ్చుతాం

రంగ రంగ వైభవంగా చిత్ర బృదం సినిమా ప్రమోషన్‌లో భాగంగా శనివారం విజయవాడలో సందడి చేసింది. హీరో వైష్ణవ్ తేజ్, హీరోయిన్ కేతికశర్మ, దర్శక నిర్మాతలు గిరిషాయా, బి.వి.ఎస్.ఎస్. ప్రసాద్ హోటల్ గేట్‌వేలో విలేకరులతో మాట్లాడారు. సెప్టెంబర్ రెండో తేదీన విడుదల కానున్న తమ సినిమా అందరికీ నచ్చుతుందన్నారు. సకుటుంబ సమేతంగా చూసే సినిమా ఇదని పేర్కొన్నారు.

– లబ్బీపేట (విజయవాడ తూర్పు)

ప్రవేశాలకు వేళాయె!

- పది రోజుల్లో ఇంజినీరింగ్ వెబ్ ఆప్షన్ల నమోదు!
- ఉమ్మడి కృష్ణా జిల్లాలో 31 కాలేజీలు
- అన్ని బ్రాంచిల్లో కలిపి 18,615 సీట్లు
- కన్వీనర్ కోటాలో 70 శాతం సీట్లు
- విద్యార్థుల సౌలభ్యం కోసం హెల్ప్‌లైన్ సెంటర్లు

మచిలీపట్నం: ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు త్వరలో వెబ్ ఆప్షన్ల ప్రక్రియ చేపట్టేందుకు సాంకేతిక విద్యాశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. వారం పది రోజుల్లోనే వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభంకానుందని సమాచారం. విద్యార్థులు తమ ఇంటి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో తమకు నచ్చిన దానిని ఎంపిక చేసుకోవచ్చు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 31 ఇంజినీరింగ్ కాలేజీల్లో కన్వీనర్, మేనేజ్‌మెంట్ కోటా కింద అన్ని బ్రాంచ్‌లు కలుపుకొని 18,615 సీట్లు ఉన్నాయి. విద్యార్థుల ర్యాంకుల ఆధారంగా కన్వీనర్ కోటాలో 70 శాతం సీట్లను భర్తీ చేయాలి. కన్వీనర్ కోటాలో సీటు పొందిన విద్యార్థులకు అర్హతల మేరకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యా, వసతి దీవెన పథకాలను అమలుచేస్తుంది. మిగిలిన 30 శాతం సీట్లలో 15 శాతం ఎన్ఆర్ఐ, 15 శాతం సీట్లు మేనేజ్‌మెంట్ కోటా కింద భర్తీ చేసుకునే వెసులుబాటు కాలేజీ యాజమాన్యాలకు ఉంది. ఈ సీట్ల భర్తీ కూడా పారదర్శకంగా జరిగేలా సాంకేతిక విద్యాశాఖ విధి విధానాలను జారీ చేసింది. ఎంసెట్ ఎంట్రన్స్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో చాలా మంది ఇప్పటికే సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసుకున్నారు.

హెల్ప్‌లైన్ సెంటర్ల ఏర్పాటు

జిల్లా విద్యార్థులకు సౌలభ్యంగా ఉండేందుకు విజయవాడలో ఎస్ఆర్ఆర్, లయోలా కాలేజీల్లో హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. వెబ్ ఆప్షన్ ప్రక్రియలో ఏదైనా సాంకేతిక సమస్య ఎదురైనా, సర్టిఫికెట్ల ధ్రువీకరణ ఇంకా పూర్తి కాకున్నా హెల్ప్‌లైన్ కేంద్రాలను సంప్రదించవచ్చు. లేదా 79956 81678, 79958 65456 నంబర్లకు ఫోన్ చేసినా, సమస్య పరిష్కరిస్తారు.



కృష్ణా వర్సిటీ క్యాంపస్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు (ఫైల్)

అందుబాటులో కొత్త కోర్సులు

ఒకప్పుడు ఆదరణ పొందిన మెకానికల్, సివిల్ కోర్సుల నిర్వహణ నేడు ప్రశ్నార్థకమైంది. సాఫ్ట్‌వేర్ బూమ్‌తో కంప్యూటర్ కోర్సులకు డిమాండ్ నెలకొంది. 2021–22 విద్యా సంవత్సరంలో ఏడు కాలేజీల్లో మెకానికల్, సివిల్ బ్రాంచ్‌ల్లో ఒక్క సీటూ భర్తీ కాలేదు. చాలా కాలేజీలు కొత్త కొత్త కంప్యూటర్స్ కోర్సులకు సాంకేతిక విద్యాశాఖ నుంచి అనుమతులు తెచ్చుకున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ అండ్ మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బిజినెస్ సిస్టమ్, బ్లాక్‌చైన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐటీటీ, ఆటోమేషన్ తదితర కోర్సులు సీఎస్ఈకి అనుబంధంగా వచ్చాయి.

కాలేజీల ఎంపికలో జాగ్రత్త



ఇంజినీరింగ్ విద్యతో తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకునేలా విద్యార్థులు ఉండాలి. కాలేజీల ఎంపికలో జాగ్రత్త తీసుకోవాలి. మధ్యవర్తుల మాటలను నమ్మకుండా కాలేజీలోని ఫ్యాకల్టీ, వసతి, ప్లేస్‌మెంట్‌లను పరిగణలోకి తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా ఈ విషయాలపై ఆలోచించాల్సిన అవసరం ఉంది.

– డాక్టర్ ఎం.రామిరెడ్డి, రిజిస్ట్రార్, కృష్ణా యూనివర్సిటీ

అనుమతులు తప్పనిసరి

విజయవాడ స్పోర్ట్స్: పోలీస్ శాఖ అనుమతి తీసుకోకుండా నిరసన కార్యక్రమాలు చేస్తే చర్యలు తప్పవని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ కింద నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఉద్యోగ సంఘాల నాయకుల నిరసనకు అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు.

'కృష్ణా' డిగ్రీ ఫలితాలు విడుదల



మచిలీపట్నం: కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డిగ్రీ నాల్గో సెమిస్టర్ ఫలితాలను వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కె.బి.చంద్రశేఖర్ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.రామిరెడ్డి శనివారం విడుదల చేశారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ వంటి కోర్సులకు ఇటీవల నాల్గో సెమిస్టర్ పరీక్షలు నిర్వహించారు. మూల్యాంకనం పూర్తికావడంతో తొలుత రెగ్యులర్ విద్యార్థుల ఫలితాలు విడుదల చేశారు. మరో రెండు రోజుల్లో సప్లిమెంటరీ విద్యార్థుల ఫలితాలు విడుదల చేస్తామని రిజిస్ట్రార్ రామిరెడ్డి తెలిపారు. నాల్గో సెమిస్టర్‌లో 31.61 శాతం ఉత్తీర్ణత నమోదైందని పేర్కొన్నారు. ఈ ఫలితాలపై ఏమైనా అనుమానాలు ఉంటే పునర్మూల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాల కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

గడువులోగా ప్రభుత్వ భవనాల నిర్మాణం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): ప్రభుత్వ ప్రాధాన్యత మేరకు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి గడువులోపు పూర్తి చేస్తామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల ప్రగతిపై ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. విజయవాడ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో 268 గ్రామ సచివాలయాలు మంజూరవగా 148 నిర్మాణాలు పూర్తిచేశామని చెప్పారు. మరో 18 భవనాలు తుదిదశలో ఉన్నాయని పేర్కొన్నారు. 260 రైతు భరోసా కేంద్రాలకు 74కు పైగా భవనాలు పూర్తయ్యాయని, మరో 22 భవనాల నిర్మాణం తుది దశలో ఉందని వివరించారు. 239 వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలకు 51 ఇప్పటికే పూర్తయ్యాయని, మరో 14 తుది దశలో ఉన్నాయని తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలో పది గ్రామ సచివాలయాలు, 30 ఆర్బీకేలు, 27 వైస్సార్ హెల్త్ క్లినిక్‌లు, రెండో వారంలో 36 గ్రామ సచివాలయాలు, 19 ఆర్బీకేలు, 13 వైస్సార్ హెల్త్ క్లినిక్‌లు, అక్టోబర్ మొదటి వారంలో 14 గ్రామ సచివాలయాలు, 43 ఆర్బీకేలు, 55 వైస్సార్ హెల్త్ క్లినిక్‌లు, రెండో వారంలో 40 గ్రామ సచివాలయాలు, 71 ఆర్బీకేలు, 79 వైస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. 67 బల్క్ మిల్క్ యూనిట్ భవన నిర్మాణాలను అక్టోబర్ నెలాఖరులోపు పూర్తిచేస్తామని పేర్కొన్నారు. స్థల సేకరణ సమస్యతో 16 ప్రాధాన్యత భవన నిర్మాణాలను చేపట్టలేకపోయామని, మరో ఆరు భవన నిర్మాణాలకు సేకరించిన స్థలాలు కోర్టు కేసుల్లో పెండింగ్‌లో ఉన్నా యని జవహర్ రెడ్డికి కలెక్టర్ ఢిల్లీ రావు వివరించారు.



ఎకో వినాయకాయ నమః

విజయవాడ సత్యనారాయణపురంలోని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం 41 వేల మట్టి గణనాథుని ప్రతిమలు, వినాయక వ్రతకల్పం పుస్తకాలను పంపిణీ చేశారు. ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ డాక్టర్ పూనూరు గౌతం రెడ్డి చేతుల మీదుగా గుడిపాటి దత్తు, సీతారామ్ వీటిని ప్రజలకు ఉచితంగా అందజేశారు. వినాయక చవితి వేడుకలను పర్యావరణ హితంగా జరుపుకోవాలని గౌతంరెడ్డి పిలుపునిచ్చారు.

- మధురానగర్(విజయవాడ సెంట్రల్)

భావోద్వేగాలను నియంత్రించుకోవాలి

డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి



మాట్లాడుతున్న ఇండ్ల రామసుబ్బారెడ్డి

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): యువత భావోద్వేగాలను నియంత్రించుకోవాలని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి సూచించారు. ప్రజాశక్తినగర్‌లోని రెజోనెన్స్ కళాశాల విద్యార్థుల రేజో పరిచయ్–2022 కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్యఅతిథి డాక్టర్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతి చిన్న విషయాన్నీ భూతద్దంలో చూసి నిరుత్సాహపడటం, మార్కులు తక్కువ వస్తే తాము ఏమీ చేయలేమనే నిస్పృహకు గురికావడం సరికాదన్నారు. మానసిక ఒత్తిడి చెడు మార్గాల వైపు నడిపిస్తుందని హెచ్చరించారు. తాము ఏదైనా చేయగలమన్న ఆత్మ విశ్వాసాన్ని యువత అలవర్చుకోవాలని సూచించారు. మరో అతిథి, స్లేట్ స్కూల్ (విజయవాడ) డీన్ రాంబాబు మాట్లాడుతూ.. లక్ష్యాన్ని నిర్ణయించుకుని, దానిని చేరుకునేందుకు ఆత్మవిశ్వాసంతో కృషిచేసేవారే విజేతలుగా నిలుస్తారని స్పష్టంచేశారు. రెజోనెన్స్ కళాశాల డైరెక్టర్, ప్రముఖ కవి బండ్ల మాధవ రావు, కుమార్, కొమ్మినేని వెంకటేశ్వర రావు, గౌతమ్ సాయి, వి.శ్రీనివాసరావు, శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.

378 మంది సర్టిఫికెట్ల పరిశీలన



విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): ఏపీ ఈఏపీ సెట్–2022 పరీక్షలో ర్యాంకులు పొందిన స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం మొదలైంది. ఎన్‌సీసీ విభాగంలో 294 మందితో పాటుగా స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో 84 మంది అభ్యర్థులు 378 మంది సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యారు.

నేటి షెడ్యూల్ ఇదే...

ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఏపీ ఈఏపీ సెట్–2022లో 50,001 నుంచి 90 వేలలోపు ర్యాంకులు ర్యాంకులు పొందిన ఎన్‌సీసీ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ (స్పెషల్ కేటగిరీ) అభ్యర్థుల సర్టిఫికెట్లను ఆదివారం పరిశీలిస్తామని హెల్ప్‌లైన్ సెంటర్ కో–ఆర్డినేటర్ వరప్రసాద్ తెలిపారు. ఒకటి నుంచి 40 వేలలోపు ర్యాంకు పొందిన చిల్డ్రన్స్ ఆఫ్ ఆర్మ్‌డ్ పర్సనల్స్ (సీఏపీ) అభ్యర్థుల సర్టిఫికెట్లను కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు.

చైన్ స్నాచర్ అరెస్టు

176 గ్రాముల బంగారం, 2 బైక్‌లు స్వాధీనం



అత్తిలి పోలీస్‌స్టేషన్‌లో కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వీరాంజనేయరెడ్డి తదితరులు

అత్తిలి: పలు కేసుల్లో నిందితుడైన ఓ చైన్‌స్నాచర్‌ను అరెస్టు చేసి, 176 గ్రాముల బంగారం, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నామని నర్సాపురం డీఎస్పీ పి.వీరాంజనేయరెడ్డి తెలిపారు. అత్తిలి పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను డీఎస్పీ వెల్లడించారు. ఆయన కథనం మేరకు... గత నెలలో అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో ఓ వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు ఓ ఆగంతకుడు తెంచుకుని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.సిహెచ్.స్వామి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. పోలీసులు శనివారం అత్తిలి శివారు పాలూరు డ్యాం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా సుబ్బరాజు అనామానాస్పదంగా కనిపించడంతో అరెస్టు చేశారు. దర్యాప్తులో అతడిని చైన్‌స్నాచర్‌గా గుర్తించారు. కృష్ణా జిల్లా ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామానికి చెందిన సుబ్బరాజు చిన్నతనం నుంచి చెడు వ్యసనాలతో నేరప్రవృత్తికి అలవాటుపడ్డాడు. కృష్ణా జిల్లాలో 2015 నుంచి 2021 వరకు లారీలను ఆపి బ్లేడ్ చూపించి డ్రైవర్లను బెదిరించి డబ్బులు లాక్కునేవాడు. విజయవాడ సిటీ, పెదకాకాని, మంగళగిరి, గుంటూరు, తాడేపల్లి, ఉప్పలపాడు, తుక్కెళ్లపాడులో జరిగిన పలు చైన్‌స్నాచింగ్ ఘటనలకు సంబంధించి గుంటూరు జువైనల్ హోం, గుంటూరు జిల్లా జైల్, విజయవాడ జైలులో శిక్ష అనుభవించాడు. ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళల మెడలో ఉన్న గొలుసులను తెంచుకుని బైక్‌లపై పారిపోయేవాడు. సుబ్బరాజు పాల్పడిన 12 చోరీలకు సంబంధించి 176 గ్రాముల బంగారాన్ని రికవరీ చేశామని, నేరానికి ఉపయోగించిన రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ వీరాంజనేయరెడ్డి తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ కేసును ఛేదించి, నిందితుడి అరెస్టుకు సహకరించిన అత్తిలి ఎస్ఐ కె.సిహెచ్.స్వామి, తణుకు రూరల్ సీఐ ఆంజనేయులు, కానిస్టేబుళ్లు ఎస్‌కే అక్బర్‌లాల్, కె.మహేష్, ఎస్‌కే అన్వర్‌ను డీఎస్పీ అభినందించారు. కానిస్టేబుళ్లకు రివార్డులు అందజేశారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTO MOBILES

VEHICLE FOR SALE

- Chanti Used Cars: మా వద్ద అన్ని రకముల కార్లు మంచి కండీషన్‌లో ఉన్నవి అమ్మబడును. ఫైనాన్స్ సౌకర్యం. మొఘల్‌రాజపురం, విజయవాడ ✆ 98664 47090 [B-913]

EDUCATION

- అడ్మిషన్స్: డా॥బి.ఆర్.అంబేద్కర్ ఐటిఐ, గొల్లపూడి, విజయవాడ. ఎలక్ట్రికల్, ఫిట్టర్, సివిల్ ట్రేడ్ లందు అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత : 10th పాస్. 88869 86999, 86398 19321, 88862 34739 [B-1169261]
- శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940 [B-1234735]
- డైరీ (వెటర్నరీ అసిస్టెంట్) కేవలం 2 సం॥ల విద్యతో మాత్రమే ఉద్యోగం పొందాలనుకుంటున్నారా! మన సూర్యాపేట టౌన్, SR Jr. కాలేజీలో ✆ 86398 90894 [B-1169415]

HOME TUITIONS

- CKR (ఆన్‌లైన్ & హోమ్) ఆల్ ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, BITSAT, B.Tech, CA-CPT, E&H, Olympiads, All Computers. ✆ 9492483175, 8985357002. [B-1234551]
- ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749 [B-790353]

MUSIC

- మధుబాబు మ్యూజిక్ అకాడమి, హిందూస్తానీ తబలా, కీబోర్డ్, గిటార్, ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ ద్వారా నేర్పబడును. మరియు మీ ఇంటి వద్ద కూడా నేర్పబడును. ✆ 93912 75898 [B-1232589]

REAL ESTATE

- నందమూరినగర్, ఆంధ్రప్రభ కాలనీ సింగ్ నగర్, VJAలో 200-230 చ.గలే బెట్ స్థలం/ఇల్లు మెయిన్ రోడ్‌కి దగ్గరగా కావలెను. నందమూరినగర్, VJAలో 162 చ.గ స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్. 93983 22653 [G-901]
- గుంటూరు జనచైతన్య ప్లాట్లు, గోరంట్ల, వెనిగండ్ల, అగతవరప్పాడు G.P.R ప్లాట్స్ అమ్ముదలచిన, కొనదలచినవారు సంప్ర: 8125558559 [G-788894]

FLAT FOR SALE

- విజయవాడ పోరంకి ప్రభునగర్ కాలనీ, బందరు రోడ్డుకి 400 మీ. కొత్త అపార్టుమెంట్ మొత్తం 8 ఫ్లాట్స్ 2 BHK (1060 Sft) రెండు వైపులా రోడ్లు గల కార్నర్‌ది లిఫ్ట్, కారు పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. @ 46 లక్షలు. ✆ 94406 81122. [B-1234935]
- పోరంకి శ్రీనగర్ కాలనీలో జి+3 బిల్డింగ్ 1st ఫ్లోర్ 2BHK మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆఫీస్ రూమ్ మొత్తం 2300 Sft, U/D 92 చ.గ. అమ్మకం. ✆ 9441 227 337. [B-1234936]
- విజయవాడ, తాడిగడప, మేడసాని వెంకయ్య వీధి, SRK రెసిడెన్సీలో 2వ ఫ్లోర్‌లో 2 B/R నార్త్‌ఫేసింగ్ ఫ్లాట 1080 Sft కారు పార్కింగ్‌తో రీ సేల్. ✆ 98857 30003 [B-1234939]
- 4 BHK Luxurious Flats of Area 4200Sqft for Sale in Anuraj Arcade, Near Vijayawada club, Tatepalli. ✆ 73374 29299, 81212 74448 [B-790374]
- గన్నవరం బస్టాండ్‌కు పర్లాంగు పరిధిలో హైవేకి 2nd బిట్టు, N & W కార్నర్, శ్రీ అపార్ట్‌మెంట్స్‌లో New 2 BHK (1210 & 1404 S.ft) ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో సిద్ధం. ✆ 93980 74899 [B-1467]
- VJA, సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీలో మెయిన్ రోడ్, మారుతి కార్ల షోరూం వెనుక, శ్రీ షిర్డి సాయి హైట్స్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK Flats (1431 చ.అ.) లోన్‌తో అమ్మకం. నో GST ✆ 98492 42413 [B-1169266]
- బందర్‌రోడ్ ఫేస్ గంగూరులో చైతన్య కాలేజ్ ఆనుకొని 2 & 3 B/R ఫ్లాట్స్ SFT కేవలం 3800/-కే విత్ కబోర్డ్స్ బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు ✆ 99859 40379 [B-1234922]
- కానూరు మరియు మురళీనగర్‌లో నిర్మాణంలో ఉన్న జి+1 ఇండిపెండెంట్ హౌస్ మరియు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 & 3 BHK గ్రూప్ హౌస్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 70750 17255 [B-826]
- విజయవాడ డి-మార్ట్ ప్రక్కరోడ్డు, బావాజీపేట 2వ లైనులో శ్రీనివాస రెసిడెన్సీ నందు 3 BHK డీలక్స్ ఫ్లాట్స్. అన్ని సౌకర్యాలతో రెడీ టూ ఆక్యుపై ✆ 99493 21944, 63024 78767 [B-338]

2&3 BHK Deluxe Flats గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. AP RERA RERA NO. P06180060641 Avaneendra KKR Residency Bandar Road, Vijayawada 94 94 40 30 40

- VJA యనమలకుదురు తాడిగడప డొంకరోడ్డులో పార్థసారథి కళ్యాణమండపం దగ్గర గ్రూప్ హౌస్‌లో 650 Sft గల 3rd ఫ్లోర్‌లో 2 B/R ఫ్లాట్ అమ్మకము. ✆ 98599 42999, 63012 94746 [B-362]
- విజయవాడ, న్యూ ఆర్‌టిసి కాలనీ, అయ్యప్పనగర్ ఆర్చ్ దగ్గర హేమంత్ రెసిడెన్సీ, 3rd ఫ్లోర్ (TF-1), W/F, 2 BHK (700 S.Ft) ఫ్లాట్ 28 లక్షలు ఫిక్స్‌డ్ ✆ 83339 40145 / 93468 64325 [B-1167]
- విజయవాడ, పటమట : తోటవారి వీధిలో, మంజు రెసిడెన్సీ బి బ్లాక్, 2nd ఫ్లోర్, SF-3, 2 BHK (900 S.Ft) ఫ్లాట్ 24 లక్షలు Fixed ✆ 83339 40145 / 93468 64325 [B-1169]
- పటమట సెంటర్ కరణం గారి వీధిలో న్యూ 2 BHK లగ్జరీ ఫ్లాట్ వుడ్‌వర్క్ లిఫ్ట్ కారు పార్కింగ్ బ్యాంక్ లోన్‌తో గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నది. ✆ 94407 70992 [B-1234905]
- VJA, అయోధ్యనగర్, 6వ లైన్‌లో పద్మావతి నిలయం నందు 2 BHK మరియు విడిగా డైనింగ్ హాల్ సౌకర్యం గల ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 89854 57273 [B-1169255]
- ప్రసాదంపాడు హైవే ప్రక్కన సింగిల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తూర్పు ఫేసు అమ్మకం 16,50,000/- (నెగోషియబుల్) లోన్ సౌకర్యం కలదు ✆ 96663 89942, 89199 51171 [B-372]
- కానూరు : Scotspine ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర న్యూ 2 BHK & 3 BHK బడ్జెట్ ఫ్లాట్స్ గృహప్రవేశంకు సిద్ధం ✆ 90327 58984, 98496 15144 [B-1432]
- విజయవాడ, పోరంకి, సమైఖ్య రెసిడెన్సీ, 2 BHK, E/F, 1250 Sft, గ్రౌండ్ ఫ్లోర్, ఫుల్లీ ఫినిష్డ్, కార్‌పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, CRDA అప్రూవ్డ్ ఫ్లాట్ అమ్మకం. 99129 49777 [G-5211]
- తాడేపల్లి-వారధి 2&3 bhk సేల్ మైలవరం 100గ॥ 3.20 వేలు. కనిగిరిలో 532 గ॥ 3.75వేలు. 2లక్షలు చెల్లించి ఫ్లాట్ రిజిస్ట్రేషన్ 12&36 నెలలు వాయిదాలు. లక్కీ డ్రాలో గెలిచిన వారికి వాయిదాలు రద్దు. 9032720320 [G-5212]

HOUSE FOR SALE

- శ్రీ విజయదుర్గ కన్‌స్ట్రక్షన్ అసోసియేట్స్, ఉడా కాలనీ, పైపుల రోడ్డు దగ్గరలో 100, 110గ.ల్లో తూర్పు, పడమర ఫేస్‌తో ఇండివిడ్యువల్ హౌస్‌లు అమ్మకము. ✆ 9052851077, 8639470508. [B-1169269]
- బందరు రోడ్డులో బెంజిసర్కిల్‌కు 10 ని. దూరంలో 2,3 BHK ఫ్లాట్స్ & 160 గ.లో న్యూ బిల్డింగ్స్ & ఎయిర్‌పోర్ట్ దగ్గర, స్థలాలు, ల్యాండ్స్ & ఉయ్యూరు సెంటర్‌లో న్యూ బిల్డింగ్స్ సేల్. ✆ 93462 07177 [B-790290]
- విజయవాడ, శిఖామణి సెంటర్, అంబేద్కర్ స్ట్రీట్ లో 2 Stairs 60 గ॥ల రిజిస్ట్రేషన్ గల ఫ్లాట్ RCC బిల్డింగ్ అమ్మకం ✆ 93940 21348 [B-790358]
- విజయవాడ, ఆటోనగర్, APIIC కాలనీలో నెలవారీ మంచి అద్దె వచ్చు 7 గదులతో కూడిన విశాలమైన MIG ఇల్లు అమ్మకానికి కలదు ✆ 85558 54388 [B-3502]
- విజయవాడ, ITI కాలేజ్ రోడ్డు, విజయలక్ష్మి నగర్‌లో 125 చ॥గ॥ G+2 గల డ్యూప్లెక్స్ ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకానికి కలదు.✆ 94407 12205 [B-3491]
- ఇండిపెండెంట్ డూప్లెక్స్ హౌస్ అమ్మకం ఉత్తరం ఫేస్, కొలతలు హాల్ 21x9, కిచెన్ 10x9, బెడ్1=11x9, బెడ్ 2=10x9, హాల్=10x8 బాత్రూమ్స్=3 మరియు 66 గజాలు, 75 గజాలు బిల్డింగ్స్‌కలవు. 78933 91949, 86887 87825 [G-4977]
- మచిలీపట్నం ఐదు రోడ్లు సెంటర్ సమీపంలో 203 చ॥గ॥ రెండు అంతస్తుల బిల్డింగ్ 2015 కట్టడం అమ్మకం కలదు. సంప్ర: 7995736360. [H-784576]
- Two Storeyed House For Sale in Kederaswarpet 3rd lane Vijayawada. Contact: 8639061106 [HA-315]
- 15 Cents (Site) 2 Bed Rooms House Near Vuyyuru, Krishna Dist. Ph : 95811 12211, 98853 17533 [V-791752]

LAND FOR SALE

- మైలవరం, బస్ స్టాండ్ దగ్గరలో హైవేని ఆనుకొని 532 గజాల స్థలములో ఉన్న ఫామ్ హౌస్ 16 లక్షలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 79951 94222. (నో బ్రోకర్స్) [B-1169254]
- NTR జిల్లా నందిగామ హైవేకి 8 కి.మీ. కోనయ పాలెం విలేజ్ 5 ఎకరాల మెట్టభూమి అమ్మకానికీ కలదు. సంప్ర: 93905 64769 [C-790093]
- తడ తిరుపతిరోడ్‌లో శ్రీకాళహస్తి దగ్గర రోడ్ ప్రక్కన 20.4 ఎకరాలు అమ్మబడును. ఎకరా 40 లక్షలు. వివరములకు సంప్ర : 98400 37133 [NA-20992]
- 10 Acres Mango Garden, Red Soil, 2 Bore wells, Single Bit with Fencing, Nr Nuzvid, Krishna Dist. Raja - 9966744544. [HA-27464]

PLOT FOR SALE

- ఫ్లాష్! బందర్‌రోడ్, కంకిపాడు టోల్‌ప్లాజా హైవేను ఆనుకొని మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు తక్షణం ఇంటి నిర్మాణం చేసుకునే ప్లాట్లు బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు ✆ 93468 22484 [B-390]
- విజయవాడ, ఈడుపుగల్లులో & గోశాలలో బందరు రోడ్డు (హైవే)కి వాకబుల్‌లో తక్షణ ఇంటి నిర్మాణంకు అనువైన ప్లాట్లు, హౌస్‌లు & అపార్ట్‌మెంట్స్ అమ్మకం. ✆ 94405 05599, 98856 35399 [B-1355]
- గ॥ 3,200/- మాత్రమే. VJA, ఇన్నర్‌రింగు రోడ్డు (నున్న)కు 4 కి.మీ. దగ్గరలో, నూజివీడు హైవే ప్రక్కన ప్లాట్లు (ప్రతి ప్లాట్‌లో ఒక మామిడి చెట్టుతో) కలవు. ✆ 73869 56846 [B-1234525]
- Vijayawada Gollapudi VUDA Approved Road Corner E & S/F 267 sq.y No brokers, Ph: 9848298081. [C-790075]
- విజయవాడ సిటీకి అతి చేరువలో ఇళ్ళ మధ్యలో నున్న, మైలవరం, సూరంపల్లిలో తక్షణం ఇళ్ళు కట్టుకొనే అనువైన ప్లాట్లు చ.గజం 2000 నుండి ✆ 97017 29666, 93900 42566 [B-2181]
- గొల్లపూడి 1వ వార్డు సూరాయిపాలెం రైల్వే పోలీస్ కాలనీ 1వ రోడ్డు West Face కాంపౌండ్ వాల్, షెడ్డు, కుళాయి, కరెంట్‌తో 26x55-159 చ॥గ॥లు అమ్మబడును. సంప్ర : ✆ 94409 23863 [B-1234818]
- హైదరాబాద్ : విజయవాడ హైవే - హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట & సాగర్‌హైవే-ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల, నాదర్‌గుల్ ప్రాంతాలలో ప్లాట్లు అమ్మాలన్నా & కొనాలన్నా సంప్ర ✆ వర ప్రసాద్ చౌదరి. Ph: 9849101632 [HA-10645]

LEASE / SALE

- నూజివీడు - హనుమాన్‌జంక్షన్ హైవే, నూజివీడులో మహేంద్రట్రాక్టర్స్ షోరూమ్ వెనుక 36 సెంట్లు స్థలం లీజుకు లేదా అమ్మకము ✆ 94415 75731, 98488 93451 [B-1234906]

WANTED LEASE / SALE

- NTR జిల్లా, విజయవాడ సిటీ, కృష్ణాజిల్లాలలో లాడ్జిలు కొనబడును మరియు లీజుకైనా తీసుకొనబడును. వెంటనే సంప్ర. ✆ 90308 34384, 77998 34384 [B-1234517]

TO-LET

- విజయవాడ, మొగల్‌రాజపురంలో గల శ్రీశ్రీ టవర్స్, 3rd ఫ్లోర్‌లో 2 B/R ఫ్లాట్, లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 90103 23339, 90100 96096 [B-1169271]
- అయోధ్యనగర్, నవభారత్ అపార్ట్‌మెంట్స్‌లో, C బ్లాక్ గ్రౌండ్‌ఫ్లోర్ నందు 2 బెడ్ రూం ఫ్లాట్, 2 వీలర్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 98854 28999 [B-6]
- నందిగామ పాత బైపాస్ రోడ్‌లో రన్నింగ్ కండిషన్‌లో ఉన్న దాల్‌మిల్ మిల్‌పర్పస్ (లేదా) గోడౌన్ పర్పస్‌పై అద్దెకు/సేల్‌కు కలదు ✆ 94907 69428, 93925 13265 [B-1207729]
- విజయవాడ, సూర్యారావుపేట, కాళేశ్వర రావు రోడ్డు నందు సంఘమిత్ర క్లినిక్ పైన 1వ ఫ్లోర్ 1800 చ॥అ॥ (4 Bed Room) అద్దెకు కలదు. సంప్ర: ✆ 98482 33703 [B-1234729]
- VJA, సింగ్‌నగర్, పైపుల రోడ్డు జంక్షన్ SBI బ్యాంకు ఎదురుగా 4 ఫ్లోర్ల బిల్డింగ్ (ప్రతి ఫ్లోర్ 2000 చ॥అ॥) ఆఫీసులకు, షోరూంలకు, ఫంక్షన్ హాలుకు అద్దెకు. ✆ 81791 89255. [B-1169265]
- Vidyadharapuram To-Let 1785 Sft First & Second Floor Address: Beside Reliance Smart Vijayawada-12. Ph: 8074329979. [H-783491]
- Tolet 3 BHK Green Space Enclave New Apartment, Opp: Siddhartha Eng. College, Kanuru, VJA, 2 Car's Park. 7338516222, 7416372738 [G-5217]

TO-LET COMMERCIAL

- విజయవాడ, గురునానక్ కాలనీలో 1500 + 1500 Sft బ్యాంకులకు, ఆఫీసులకు, బిజినెస్‌లకు ఎలివేటర్ & పార్కింగ్ సౌకర్యాలతో కమర్షియల్ స్పేస్ అద్దెకు.✆ 96031 78218, 94904 16506 [B-1234938]
- రామవరప్పాడు రింగ్ దగ్గర, కరెన్సీనగర్‌లో ఫ్లోర్‌కి 1250 Sft గల 3 ఫ్లోర్స్ బిల్డింగ్ మొత్తంగా గానీ ఫ్లోర్ వైజ్ గానీ అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ ✆ 72878 72444. [B-1234941]
- Ground Floor 100 S.ft. Showrooms / Shops Fully Furnished, Near MG Road in Moghalrajpuram, Opp. PVP Mall, Vijayawada ✆ 92480 44455 / 56 [B-389]
- విజయవాడ సూరంపల్లి అడ్డరోడ్డు దగ్గర దక్షిణ ఫేసింగ్ రోడ్ (35x135=2 షెడ్లతో) 4000 గజాలు మరియు తూర్పు ఫేసింగ్ రోడ్ 1700 గజాలు(35x135 షెడ్లతో) అద్దెకు కలదు. ✆ 94403 13198 [B-394]
- విద్యాధరపురం, జోజినగర్ నందు 2000 Sq.Ft. గల 57x36 కొలతల (షెడ్) గోడౌన్ అన్ని వసతులతో అద్దెకు కలదు ✆ 95058 44000 [B-1234573]
- VJA, గొల్లపూడి, ఆంధ్రా హాస్పిటల్ ప్రక్క సందులో G+3 బిల్డింగ్ 12,000 Sft హాస్పిటల్స్, ఆఫీసులకు, గోడౌన్‌లకు, కమర్షియల్ పర్పస్‌కి అద్దెకు కలదు. 94400 52489, 94417 53656 [G-4873]

RENT / LEASE

- తిరుపతి,శ్రీకాళహస్తి హైవేమధ్యలో 14 రూములు,150 PAXఫంక్షన్ హాల్,75PAX మల్టీ క్యూసిన్, పూర్తిగా జనరేటర్‌తో అమర్చబడిన హోటల్ అద్దె లేదా లీజుకుకలదు.9177067141, 9000637111. [T-1198152]

SERVICES



BUSINESS OFFER

- అద్భుతమైన సొంత వ్యాపార అవకాశం. జీవితంలో ఎదగాలనే తపన ఉన్న వారందరికీ ఆరోగ్యంతో పాటు అధిక ఆదాయం, ఆనందం, గుర్తింపు లభించే సువర్ణ అవకాశం. సంప్ర ✆ 83411 08118 [B-406]
- SRR Industry: పేపర్ ప్లేట్స్, టిఫిన్ ప్లేట్స్, బఫే ప్లేట్స్ మిషనరీ అమ్మబడును. రా మెటీరియల్ సప్లయి చేసి తయారైన సరుకు తీసుకొనబడును. బై బ్యాక్ అగ్రిమెంట్. సంప్ర॥ ✆ 72078 41796 [B-1234527]
- ఇంట్లోఉంటూ అధిక ఆదాయం సంపాదిస్తూ ప్రముఖ MNC కం.లో సొంతవ్యాపార అవకాశం & ట్రైనింగ్ ఇవ్వబడును. పార్ట్/ఫుల్ టైం Qly: 10th P/F, ఏదైనా డిగ్రీ, MBA, MCA. 9701018285, 8885045755 [H-781248]
- ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్: 9810515624, 8800496710. [IA-080]

HEALTH CARE

- శృంగారం పట్ల ఆసక్తి తగ్గిందా? సమస్య ఏదైనా పరిష్కారం వుంది. డా॥ అశోక్ M.S. (Germany) సెక్సాలజిస్ట్ & సెక్స్ థెరపిస్ట్ ✆ 99126 88399, www.anticlimax.in [B-1223716]

AGRI BUSINESS

- మొక్కలకు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు: ఫెర్టిలైజర్, బాక్టీరిసైడ్, ఫంగిసైడ్, వైరిసైడ్, నెమటిసైడ్ కమిషన్ మీద సేల్స్‌కు డీలర్స్ కావలెను. గోమాత ఆర్గానిక్స్. ✆ 95815 84722, 86393 44628 [V-9561]

జ్యోతిష్యం

- శ్రీ గాయత్రీ దేవి జ్యోతిష్య పీఠం: శ్రీ పురుష పరీక్షణం, దాంపత్యంలో అనుమానాలు, ఎంత కష్టపడినా అభివృద్ధి చెందలేదా?ఎలాంటి కఠిన సమస్యలున్న 6 రోజుల్లో శాశ్వత పరిష్కారం.ఫోన్ ద్వారా జ్యోతిష్యం చెప్పబడును. 9008323328. [A-2866]
- వైదేశ్వరన్ కోవెల తాళపత్రములు చూసి మీ బొటన వేలు ముద్ర ద్వారా మీ పేర్లు, మీ కుటుంబం పేర్లు, మీ భవిష్యత్తు, మీ సమస్యలు వాటి పరిష్కారాలు చెప్పబడును. శ్రీ అగస్త్య మహాశివ నాడీ జ్యోతిష్యమ్, కబేలా సెంటర్, VJA ✆ 83176 84903 [B-1169263]

PEST CONTROL

- Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ: ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348 [B-790268]

వాటర్ ప్రూఫ్

- తులసి వాటర్ ప్రూఫింగ్: నీరు కారుట, గోడకి చెమ్మ, కబోర్డ్ చెమ్మ, వాల్ క్రాక్స్, స్లాబ్, సెల్లార్, బాత్‌రూమ్స్ లీకేజిలు 100% నివారణ. శానిటరీ, ప్లంబింగ్ వర్క్స్ చేయబడును. ✆ 90597 77882 [B-1232600]

WANTED

- విజయవాడలోని లీగల్ సర్వీసెస్ ఆఫీస్‌నందు పనిచేయుటకొరకు బి.కాం, డిగ్రీ కలిగి టైపింగ్ నందు నిముషమునకు 60 పదాలు మరియు డి.టి.పి. అనుభవంతో కూడిన ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ఆసక్తిగలవారు ఉదయం గం॥ 7-00 ల నుండి గం॥ 9-00ల లోపు 94908 52052 ను సంప్రదించగలరు. [B-776]
- సూర్యారావుపేట (VJA) నందు మందుల షాపులో పనిచేయుటకు (M/F) కావలెను. వయస్సు : 16 సం॥ to 22 సం॥, అర్హత : 10th పాస్. సంప్ర ✆ 99499 41469 [B-387]
- Wanted Field Executive (M) for Collections. Two Wheeler must. Vijayawada local candidates only ✆ 83318 81819 [B-388]
- Wanted 3rd to 5th English, EVS, Maths and 7th to 10th PS (Part Time) PET, Maths, Social (Full Time) Teachers. Chaitra (EM) School, Patamata, VJA ✆ 63003 06030 [B-923]
- రామవరప్పాడులోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీకి టెలికాలర్స్-10 మంది, ఫీల్డ్ మేనేజర్స్ -15 మంది కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ 10K TO 15K + ఇన్సెంటివ్. వ : 20 to 35. M/F✆ 7989063547, 9553167777 [B-1207535]
- పటమటలోని ప్రముఖ రెడీమేడ్ మెన్స్‌వేర్ షాపు నందు పనిచేయుటకు స్త్రీలు కావలెను. పార్ట్/ఫుల్ టైం. సంప్ర॥ ✆ 8919114556, 8501961149 [B-790365]
- Urgent Requirement at Machilipatnam: Accountant ,Asst. Branch Managers(M) . Qual: Degree ✆ 92467 60655 [B-1462]
- Volksskatt Consulting Now Hiring Freshers / Experienced Sales & Marketing, HR's, Telemarketing & Front office Executive M/F any Qualification. ✆ 90143 97979/88856 15562 [B-1169270]
- కంకిపాడు దగ్గర ఫామ్ హౌస్‌లో మొక్కలు, గోవులు సంరక్షించుటకు ఇంటి పనులు చేయుటకు అనుభవం గల రైతువారి కుటుంబం లేదా అనుభవం గల ఇతర కుటుంబ కావలెను. జీతం: 13,000 - 20,000/- వరకు + ఉచిత వసతి. సంప్ర॥ ✆ 9000 3333 66/55. [B-134937]
- విజయవాడలో ప్రముఖ ట్రాన్స్‌ఫార్మర్స్ కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్ (మగ వారు) కావలెను. సంప్రదించండి. ✆ 91333 55679. [B-1234940]
- WANTED:- Computer Operate Data entire English Language (M/F) Salary 13000k. Timing's 10:00AM to 7:00PM. Vijayawada ✆ 9298353491 [B-790368]
- WANTED Accountant Female 3 yrs Experience in Tally & office maintenance Contact Modern Food Products Phase-III, Plot no-31, Autonagar, Vijayawada. ✆8919215570 modefru@rediffmail.com [B-790371]
- మా సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్స్, హౌస్ కీపర్స్, వార్డు బాయ్స్ అర్జంటుగా కావలెను. మంచి జీతం. ✆ 8919417824, 9490763450. [B-790372]
- అనుభవం ఉన్న లేడీ DTP ఆపరేటర్స్ కావలెను. & షాపులో పనిచేయుటకు చదువుకున్న లేడీ హెల్పర్స్ కావలెను. ✆ 9948 234 934 [B-790373]
- SNEHA-TI-HIV/AIDS project Ibrahimpatnam నందు పనిచేయుటకు B.Com., చదివి, కంప్యూటర్ నాలెడ్జి కలిగిన M/F కావలెను. సంప్ర॥ 8985111919, Email:snehaapsacs@gmail.com [B-790375]
- శ్రీమంతుల ఇళ్ళలో ముసలివారి సేవకు, ఇంటి & వంట పనిచేయుటకు ఆడ, మగ పని మనుషులు కావలెను. జీతం: 15 to 20 వేలు, భోజనం+వసతి, లక్ష్మీగణపతి హోమ్ కేర్ సర్వీస్, విజయవాడ ✆ 91337 98777, 91334 14777 [B-1465]
- ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ 50 No's కావలెను. అనుభవం ఉన్న లేకపోయినా పర్వాలేదు. జీతం: 25,000/- సంప్రదించండి. ✆ 8686 332 023 [B-1234917]
- Experienced teacehrs in English, Social and Primary Classes. Ramarajya Nagar, Kabela Centre Contact Immediately ✆ 97015 53433 [B-1234515]
- హాస్పటల్ స్టాఫ్ నర్సులు (GNMలు), ఫార్మాసిస్టులు (B.Pharmacy), ఆయాలు, ఇంట్లో పని చేయుటకు పనివారు కావలెను. హాసిని హాస్పటల్స్, కొత్తవంతెన బస్టాపు వెనుక, VJA. ✆ 91829 39446 [B-1234520]
- VJAలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ప్లాట్లు సేల్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఏజెంట్లు (పార్ట్/ఫుల్ టైం), లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం + కమీషన్. ✆ 73869 56846 [B-1234524]
- విజయవాడలో ప్రముఖ E కామర్స్ సంస్థకు లేడీ ఆఫీస్ స్టాఫ్ కావలెను. హిందీ & ఇంగ్లీష్ మాట్లాడువారికి ప్రాధాన్యత. Qul : ఇంటర్/డిగ్రీ, ఆపైన ✆ 81421 62888 [B-1234926]
- Wanted teachers 1. Maths 2. Biology 3.Computers for 6th to 10th & all Sub. for 1st to5th. S.S.P. HIGH SCHOOL. KANKIPADU. Ph.99666 99623 [B-790350]
- Looking for Tele Callers, Office Incharge and Marketing Executives with attractive salary. Contact: ✆ 9948881155 [B-790343]
- ప్రముఖ షాపులో వర్క్ చేయుటకు 10th / Inter, బాయ్స్/గర్ల్స్ ఫ్రెషర్స్/ఎక్స్‌పీరియన్స్ విజయవాడ వారు మాత్రమే కాల్ చేయండి. ట్రైనింగ్ ఇవ్వబడును. ✆ 92464 96668, 9296456456 [B-790336]
- వృద్ధులను, బెడ్ పేషెంట్‌లను పక్షవాతం ఉన్నవారిని వారి ఇంటివద్దనే ఉంటూ చూసుకొనుటకు ఆడ మరియు మగ ఆయాలు, కేర్‌టేకర్స్, నర్సులు విజయవాడ కావలెను. జీతం 12K - 25K ✆ 91608 35559, 78158 35561 [B-363]
- Wanted Telecallers for work in Car Insurance, Vijayawada. Contact : Freshers / Experienced ✆ 95538 28384, 95539 49596 [B-879]
- ముఖ్య గమనిక : అనుభవం గల ప్రభుత్వము మరియు ప్రైవేటు సంస్థల్లో రిటైర్ అయినవారు మరియు గృహిణులు, టీచర్స్ కావలెను. అర్హత: SSC to PG, Salary: 30K + PF + ESI ✆ 96764 37617 [B-790356]
- Wanted Teachers for LKG & UKG All Subjects, 6th-10th P.S, Telugu, Maths, Ideal English Medium High School, Mogalrajpuram, Vijayawada-10, 95023 59059 [B-886]
- విజయవాడలోని మెడికల్ షాపు నందు పని చేయుటకు 10th చదివిన ఉత్సాహవంతులైన M/F కావలెను. అనుభవమున్నవారికి ప్రాధాన్యత. ✆ 99632 14639, 92467 32143 [B-374]
- మాచవరంలోని స్వీట్ షాపులో పని చేయుటకు సేల్స్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. పిండి వంటలు చేయుటలో అనుభవం గలవారు కావలెను. ✆ 95156 50518 [B-2179]
- హాస్పటల్‌లో పనిచేయడానికి వార్డ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. అశోక్‌నగర్, విజయవాడ. సంప్ర ✆ 94552 28228, 80193 11289 [B-1169481]
- ప్రముఖ బ్యూటీ పార్లర్ నందు వర్క్ చేయుటకు టెలికాలర్స్, హౌస్‌కీపింగ్, స్పాథెరపిస్ట్‌లు కావలెను.సంప్రదించండి ✆ 89786 66614, 78428 88833 [B-380]
- అసిస్టెంట్‌గా పని చేయుటకు 10th చదివిన 25 సం॥ లోపు యువకులు కావలెను. జీతం 7,000/- + కమీషన్. ✆ 94917 34609 [B-901]
- JSK Technologies Hiring Web Data Analyst's-6 No's. Qul: B.E/B.Tech/Any Degree (English Medium only) Freshers Prefered CTC: 2.4 Lakhs P.A. Office Timings 9 am to 8 pm. Ph: 85220 54578 Email: careers@jsktechnologies.in [B-1234580]
- Wanted Social, Physical Science Teachers for VI -X Classes with min. 5 years Experience. Salary Negotiable. Contact ✆ 93915 57446 [B-383]
- విజయవాడలోని ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు సెక్యూరిటీ అధికారి, సూపర్‌వైజర్లు మరియు గార్డ్‌లు కావలెను. సంప్రదించండి ✆ 97047 82927, 93919 41414 [B-790354]
- సెక్యూరిటీ గార్డ్స్ (మగ) కావలెను. 8 గం॥ డ్యూటీ, జీతం 10,000/- 40 సం॥ లోపు విజయవాడలో సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. 8 గం॥ శాలరీ 13,000/- ✆ 86393 88373 [B-1234821]
- మేనేజర్స్, టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్, బ్యాంక్ అనుబంధ సంస్థలో కావలెను. Sal + Inc: 40 వేలు, వ : 30-70 yrs, Q:10th, రిటైర్డ్, వ్యాపారస్తులు, గృహిణులు, మార్కెటింగ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ✆ 92902 44669 [B-883]
- విజయవాడలో బ్యాంక్ అనుబంధ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీతం + ఇన్సెంటివ్స్ + బోనస్. Qly: Inter + ✆ 95151 35252 [B-1234923]
- ప్రముఖ బ్యాంక్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం : 10,000/- & 15,000/- + ఇన్సెంటివ్స్ ✆ 91549 15050, 90145 84597 [B-82]
- Wanted Tele Callers & Business Executives at Vijayawada. Fixed Salary + Incentives. Cont: ✆ 83409 09999 [B-1234574]
- క్రైస్తవ సంస్థలో వీడియో ఎడిటింగ్ & డిజైనింగ్ చేయుటకు అడోబ్ ప్రీమియర్ ప్రో, ఫోటోషాప్ యూట్యూబ్ లైవ్ స్ట్రీమింగ్ నందు ప్రవీణ్యం ఉన్నవారు కావలెను VJA ✆ 77999 22025 [B-1234731]
- అనుభవం కలిగిన లేడీ టైలర్స్ వెంటనే కావలెను. అప్రంటీస్ మరియు హెల్పర్స్ కావలెను. తేజ్ ఇండస్ట్రీస్ (తేజ్ స్పోర్ట్స్), వికాస్ కాలేజీ రోడ్, నున్న ✆ 0866-2954219, 98482 64219 [B-1237]
- హోటల్ ఒమేగా తలపాక బిర్యాని నందు పనిచేయుటకు కెప్టెన్స్, సప్లయర్స్ (M/F), హెల్పర్స్ & స్టాల్ బాయ్స్ కావలెను. E-City వెనుక, విజయవాడ. సంప్ర ✆ 81064 84656 [B-888]
- యన్.టి.ఆర్. & కృష్ణాజిల్లా కుబోట ట్రాక్టర్ డీలర్స్ హరిసాయి మణికంఠ ఫారమ్ ఎక్యుమెంట్స్ షోరూమ్ నందు అన్ని మండలాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర : ✆ 83677 77800, 83677 77801 [B-1223617]
- విజయవాడ 1 టౌన్‌లోని ప్రముఖ వెండి దుకాణం నందు పనిచేయుటకు లేడీస్ & జంట్స్ సేల్స్ మెన్స్ and లేడీస్ & జంట్స్ అకౌంటెంట్ కావలెను. ✆ 94948 63424. [B-790345]
- మంగళగిరిలో ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, లేడీ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఇన్సెంటివ్స్. TA కలవు. 81066 33466, 96188 88036. ఫ్రెషర్స్ కూడా అప్లై చేయొచ్చు. [G-4945]
- ** ₹ 2000/- GST లైసెన్స్‌తో ఫైనాన్స్/కిరాణా/ రియల్ ఎస్టేట్ కాల్ సెంటర్ జాబ్ ★ రోజు ఆదాయం ★ M/F 18 to 72, Govt. ఎంప్లాయీస్‌కు ఫైనాన్స్/హౌసింగ్ లోన్స్ సంప్ర: మ్యారేజ్ బ్యూరో ప్రసాద్ ✆ : 73823 72672 ** [R-766]
- ప్రముఖ ఇంటర్నెట్ సంస్థ విజయవాడ, నెల్లూరు గుంటూరు నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను. Qua: 9th, 10th, ITI, ఇంటర్ Sal: 10,000-15,000/- 63009 50372, 91154 56456 [G-784488]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000-15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 81062 77617 [G-784294]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000– 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 83099 74722 [G-784297]
- ఒంగోలు శ్రీ పద్మావతి శిల్క్స్ నందు శారీస్ సెక్షన్‌లో శారీస్ అమ్ముటకు అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. మంచి జీతం + కమీషన్ + రూమ్ ఇవ్వబడును. ✆ 90003 53662 [O-771617]
- సాత్విక్స్ మిల్లెట్స్ ఫుడ్ ప్రొడెక్ట్స్ వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి జిల్లాల వారిగా డిస్ట్రిబ్యూటర్ కావలెను. సంప్ర: దివా ఫుడ్ డిస్ట్రిబ్యూటర్స్, www.sathvikas.in ✆ 90140 78914, 99666 60227 [T-1140410]
- ప్రముఖ ఎయిర్ కండీషనింగ్ సంస్థ నందు పనిచేయుటకు VRF, Ductables, Chillers తెలిసిన సీనియర్ టెక్నీషియన్స్ కావలెను 83409 39999, 96663 79605 [G-790810]
- విజయవాడ నందు ప్రముఖ బ్యాంకింగ్ కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు బేసిక్ కంప్యూటర్ పరిజ్ఞానం, ఆసక్తి గల లేడీ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ✆ 9676530380, 7993042888, 9100020822. [B-790366]
- ప్రముఖహోటల్‌లో పనిచేయుటకు హౌస్ కీపింగ్ బాయ్స్ & అపార్ట్‌మెంట్‌కు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హతను బట్టి జీతం, వసతి, భోజన సౌకర్యం ✆ 81849 93196 [B-2180]
- విజయవాడలో గల ప్రముఖ లిఫ్ట్ కంపెనీలో పనిచేయుటకు ఫిమేల్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్రదించండి ✆ 8688881160 [B-790364]
- VJA, పోరంకి ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గం. డ్యూటీ, ఆకర్షణీయమైన జీతం, Q: 10th & Below. ✆ 73860 12524, 9640141999. [B-790362]
- ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను.Q:10th, Age:55yrs below, మంచి జీతం + Inc., 8 గం., 12గం. డ్యూటీ, ప్రదేశం : ఏలూరు రోడ్డు,గుణదల, సూర్యారావుపేట.✆ 94925 68685 [B-399]
- ప్రముఖ లోన్స్ కంపెనీ నందు వర్క్ చేయుటకు టెలీకాలర్స్,కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. శాలరీ : 8–12 వేలు ✆ 70136 45339, 91602 90885 [B-386]
- మొగల్‌రాజపురం ఆఫీస్ నందు మ్యాన్‌పవర్‌ని హ్యాండిల్ చేయగల అనుభవం కలిగిన సూపర్‌వైజర్ మరియు ఆఫీస్ బాయ్ కావలెను 2 వీలర్ మస్ట్ ✆ 78158 35561 [B-379]
- హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16k-30k. ఫోన్: 9640258899 / 9640198899. [H-783623]
- VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంట వారు, Rmp Dr. Q: 5th - డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. ఫోన్: 7995374999. [HA-420]
- టిఫిన్ మాస్టర్స్, రుబ్బింగ్ మాస్టర్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ & గర్ల్స్, అసిస్టెంట్స్, వెయిటర్స్, కెప్టెన్స్, హెల్పర్స్ కావలెను. బాపట్ల, చీమకుర్తి, కందుకూరు. Ph: 9704731479 [H-784503]
- Tanmayee ఓల్డేజ్ హోమ్, VJY మా దగ్గరే ఉండగలిగిన నర్స్, సూపర్ వైజర్ (ఆడా/మగ), ఆయా ఆడ/మగ కావలెను. వయసు 20 నుండి 50 సం॥ ఫోన్: 7093911010 / 9573000987 / 8897730222 [HA-411]
- షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్ భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931 / 9246585901 [HA-8326]
- హైదరాబాద్‌లో నివాసమున్న రెడ్డి గారి ఇంట్లో వంట పని & ఇంటి పని చేయుటకు స్త్రీ కావలెను. ఫోన్: 7801073622 / 7989362936 [HA-27444]
- రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP & TS No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లల్లో ముసలి వారి సేవకు వంట/ ఇంటి పని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు పని మనుషులు కావలెను. భో+వ+జీ: 15–18 వేలు ఫోన్: 9912611122 /9618802390. [H-784051]
- విజయవాడలో పనిచేయుటకు లేడీ (B.Com) ఆఫీస్ Asst. & సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. Contact : 9121234104, 6302552699 [HA-87519]
- Power Projects Required for Posts Office Staff at Hyderabad & Vijayawada (Male & Female). Qualification: Inter / Graduate / Post Graduate. Please Send Resume: ssppipltd2007@gmail.com. [HA-2514]
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9063544191, 9063744193. [M-1182568]
- District wise Marketing Managers Male & Female, Good Salary + Percentage. Contact: 9059481146, 9059681146 [G-598]
- Wanted Qualified and Experienced Marketing Executives to work in a Reputed Organization at Vijayawada. Attractive Salary and other Benefits. Cont: 9848134894 [G-311]
- కృష్ణాజిల్లా G.కొండూరులోని ప్రముఖ అగ్రి కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్ (బైకు తప్పనిసరి) వెల్డర్లు కావలెను. సంప్ర: 6309777177, 9121887272 [G-788893]
- మీ ఇంటివద్దనే వుంటు మా కంపెని ఓల్డ్ రికార్డ్స్ చూసి న్యూ రికార్డ్స్ వ్రాయుటకు స్త్రీ/పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం:12000. ఫోన్: 8008401243 [G-1649]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000– 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 8309974722 [G-784323]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

విజయవాడ,1 టౌన్, భవానీపురం - 9010210386	ఉయ్యూరు - 9010577706	మైలవరం - 9951020399
2 టౌన్, గాంధీనగర్ - 9010201611	చల్లపల్లి - 9912220545	నందిగామ - 9010223734
మొగల్‌రాజపురం, బందరు రోడ్డు - 9010131135	గుడివాడ - 9951602865	జగ్గయ్యపేట - 9912220547
పటమట, బెంజిసర్కిల్ - 9505507329	పెడన - 9912220543	మచిలీపట్నం - 9912220543
పెనమలూరు - 9912220539	నూజివీడు - 9912220544	కైకలూరు - 9951602985
	గన్నవరం - 9010210382	తిరువూరు - 9951020399

పద్మ ఆర్కేడ్ బిల్డింగ్, రుక్మిణి రైస్‌మిల్ రోడ్, మలబార్ గోల్డ్ ఎదురు రోడ్, లబ్బీపేట, విజయవాడ.

క్లుప్తంగా

లార్వా వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలి



భవానీపురం(విజయవాడ పశ్చిమ): ప్రతి శుక్రవారం విధిగా డ్రై డేగా పాటించి దోమల నివారణకు సహకరించాలని 47వ డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగ కోరారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ఆమె డివిజన్‌లో పర్యటించారు. వర్షాకాలం, శీతాకాలంలో దోమల వృద్ధి ఎక్కువగా ఉంటుందని, నీటి నిల్వలే అందుకు కారణమన్నారు. లార్వా వృద్ధి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామమోహన్, డివిజన్ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

భవానీపురం(విజయవాడ పశ్చిమ): కబేళా విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం కొన్ని ప్రాంతాల్లో రెండు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఇండస్ట్రియల్ ఏరియా, కబేళా సెంటర్, ఊర్మిళానగర్, జోజినగర్, లలితానగర్, పోలీస్‌కాలనీ, టెలిఫోన్‌కాలనీ, సితార సెంటర్, లేబర్‌కాలనీ, మిథిలానగర్, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్, కామకోటినగర్, మానవ మందిరం రోడ్, విద్యాధరపురం పరిసర ప్రాంతాల్లో కరెంట్ ఉండదన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

భార్యను కాపురానికి పంపాలని మామపై దాడి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): తన భార్యను కాపురానికి పంపడం లేదంటూ మామపై దాడి చేసిన అల్లుడిపై భవానీపురం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. రామరాజ్యనగర్ ప్రాంతానికి చెందిన పసల రాజేష్, నాగూర్‌బీ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. రాజేష్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వారం రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో నాగూర్‌బీ భర్తను వదిలి పుట్టింటికి వెళ్లింది. రెండు రోజుల నుంచి రాజేష్ తన భార్యను కాపురానికి పంపాలని మామ కరీముల్లా ఇంటి వద్ద హడావిడి చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి సమయంలో మద్యం తాగి వచ్చి మామపై కర్రతో దాడి చేశాడు. ఈ దాడిలో కరీముల్లాకు గాయాలయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నేడు సివిల్స్, గ్రూప్స్ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): సివిల్స్‌తో పాటుగా ఏపీపీఎస్సీ గ్రూప్–1, గ్రూప్–2 పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలనే అంశంపై ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని కృష్ణ ప్రదీప్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణప్రదీప్ ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్స్, గ్రూప్–1, గ్రూప్–2 పరీక్షల సిలబస్, ప్రిపరేషన్ స్ట్రాటజీ, నోట్స్ మేకింగ్, సమయపాలన తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తామన్నారు. విజయవాడ బెంజ్‌సర్కిల్ సమీపంలోని కేపీ నగర్, ప్లాట్ నెంబర్–12, ది మీటింగ్ హబ్‌లో ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఈ సదస్సు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆయా రంగాల్లోని నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారని వివరించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులతో పాటుగా తల్లిదండ్రులూ ఈ సదస్సుకు హాజరుకావచ్చన్నారు.

29న కూచిపూడి నృత్య ప్రదర్శన



విజయవాడ కల్చరల్: అకాడమీ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్, ముమ్మనేని సుబ్బరావు సిద్ధార్థ కళాపీఠం సౌజన్యంతో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పీబీ సిద్ధార్థ కళాశాలలోని కళావేదిక మీద ఆముక్త మాల్యద నృత్య రూపకం ప్రదర్శిస్తున్నట్లు న్యాయవాది వేముల హజరత్తయ్య తెలిపారు. గాంధీనగర్‌లోని సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీ కృష్ణదేవరాయలు రచించిన ఆముక్తమాల్యద గ్రంథానికి సాహిత్యంలో విశిష్టమైన స్థానముందని చెప్పారు. దానికి నృత్యరూపమిచ్చి కళాకారులు రెండు గంటలపాటు ప్రదర్శిస్తారని తెలిపారు. నాట్యవేద నిర్వాహకుడు జంగం చక్రవర్తి మాట్లాడుతూ పంచ కావ్యాలకు నృత్య రూపమిచ్చే కార్యక్రమంలో భాగంగా అముక్తమాల్యద ప్రదర్శన ఇస్తున్నామన్నారు. జంగం విజయకుమార్, జంగం శిరీషా చక్రవర్తి, జంగం మనీషా చక్రవర్తి పాల్గొన్నారు.

జగనన్న హయాంలో పేదలందరికీ పథకాలు

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు

చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో పేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, 14 ఏళ్ల పాలనలో చంద్రబాబు ఎంత మందికి ఇళ్లు, పింఛన్లు ఇచ్చాడో బహిరంగంగా చెప్పాలని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. 49వ డివిజన్ 168వ సచివాలయం పరిధిలోని టైలర్‌పేట వీరయ్యవీధి, జోడు బొమ్మల కొండ ప్రాంతాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి కొండ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి గత మూడేళ్ల కాలంలో ప్రభుత్వం పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు. స్థానికంగా కొండ ప్రాంతంలో నెలకున్న సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న మెట్లు, డ్రెయిన్లు, విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు నిర్వహించాలని స్థానికులు ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మిని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పేదల ఇళ్ల పేరిట రియల్ ఎస్టేట్....

అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వడమే లక్ష్యంగా వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పేదల పేరిట చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశాడన్నారు. పేదలకు అవసరమైన ఇల్లు, వైద్యాన్ని ఉచితంగా అందుబాటులోకి తెచ్చిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కుప్పం ప్రజలకు జగనన్న చేసే మంచిని చంద్రబాబు అడ్డుకుంటున్నాడని విమర్శించారు.

వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు కుప్పం నుంచి కూడా ఓడిపోతారన్నారు. రాష్ట్ర ప్రజలందరూ వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి వెంట ఉన్నారని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షుడు జి.సుధీర్, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి రాంబాబు, బూదాల శ్రీనివాసరావు, యర్రజోన్న విజయలక్ష్మీ, పల్లెపోగు ప్రసాద్, చేవూరి శ్రీను, కేనడీ, బత్తిన నాగపావని, బెవర బాలకృష్ణ, బడుగు అప్పారావు, మేదర కృష్ణ, జీ.విల్సన్, ఆర్. మోజేష్, తంగిరాల ప్రమీలతో పాటు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం నిర్వహణలో రాజీపడవద్దు



రిటైనింగ్ వాల్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ

ఆటోనగర్(విజయవాడతూర్పు): పారిశుద్ధ్యం నిర్వహణ విషయంలో ఎక్కడా రాజీపడవద్దని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. 15 వ డివిజన్ సర్కిల్ 3వ పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, పనితీరును శనివారం ఆయన పరిశీలించారు. పారిశుధ్య కార్మికుల పనితీరును స్వయంగా చూశారు. ఎక్కడా డంపర్ బిన్స్ నిల్వ ఉండకూడదని చెప్పారు.

మురుగునీటి పారుదల సక్రమంగా ప్రవహించే విధంగా చూడాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. రిటైనింగ్ వాల్, రుద్రభూమి వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలంలో స్థానికులు కొందరు చెత్త వేస్తున్నారని పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. నాగార్జుననగర్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అధికారులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ ప్రాంతంలో కొబ్బరి బోండాలు నిల్వ ఉండటం గమనించి సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్వాక్రా వర్కర్ల మస్టర్లను తనిఖీ చేశారు. బెంజిసర్కిల్ నుంచి రామవరప్పాడు వరకు ఉన్న జాతీయ రహదారి లో గ్రీన్ బెల్ట్, సెంట్రల్ డివైడర్‌లలో మొక్కలను పరిశీలించారు. సెంట్రల్ డివైడర్‌లో ఖాళీగా ఉన్న చోట్ల మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. రత్నావళి, ఈఈలు ప్రసాద్, చంద్రశేఖర్, ఏడీహెచ్ శ్రీనివాసులు తదితరులున్నారు.

అనధికారిక కట్టడాల కూల్చివేత



నిర్మాణం పగులకొడుతున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

ఆటోనగర్(విజయవాడతూర్పు): రామలింగేశ్వరనగర్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాలను టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం కూల్చివేశారు. శివగంగ భవాని, లాగూర్ వీధుల్లో గత కొద్ది నెలల కిందట పలు భవనాలు నిర్మించారు. వీటిని నగర పాలక సంస్థ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు.

కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలతో సిటీ ప్లానర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సర్కిల్–3 డెప్యూటీ సిటీ ప్లానర్‌తో పాటు పలువురు సిబ్బంది, పటమట పోలీసుల ఆధ్వర్యంలో తొలగింపు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సిటీ ప్లానర్ ప్రసాద్ మాట్లాడుతూ అనుమతి లేకుండా భవన నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి భవనాలను కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో దళారులను నమ్మవద్దని కోరారు. ఇళ్లు నిర్మించుకునేవారు తప్పని సరిగా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులను కలిసి అనుమతులు తీసుకొని నిర్మించుకుంటే ఇబ్బందులు ఉండవన్నారు.

యూపీహెచ్‌సీల్లో హెచ్ఐవీ సేవలు

ఏపీ శాక్స్ రాష్ట్ర సలహాదారుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్

లబ్బీపేట(విజయవాడతూర్పు): వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో(యూపీహెచ్‌సీ) హెచ్ఐవీ, క్యాన్సర్‌కు సంబంధించి సేవలను ప్రభుత్వం పటిష్ట పరిచేందుకు కృషి చేస్తుందని ఏపీశాక్స్ సలహాదారుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. విజయవాడలోని వాసవ్య మహిళా మండలి సమావేశ హాల్లో శనివారం ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని యూపీహెచ్‌సీల్లో పనిచేస్తున్న స్టాఫ్‌నర్సులకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భం దాల్చిన ప్రతి మహిళకు హెచ్ఐవీ పరీక్ష విధిగా చేయాలని, అర్బన్ హెల్త్ సెంటర్స్‌లో ఉన్న సిబ్బంది పరీక్షించిన తర్వాత ఆ ఫలితాలను గర్భిణి ఎంసీహెచ్ కార్డుపై నమోదు చేయాలని సూచించారు. గర్భిణులతో పాటుగా ఏపీ శాక్స్ ఆధ్వర్యంలో నడిచే ఎన్‌జీవోలు తీసుకొచ్చే రిస్క్ గ్రూపు వారికి కూడా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ జె.ఉషారాణి, డీపీఎం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతిలో పంట నష్టం అంచనాలు

కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): నందిగామ ప్రాంతంలో మిర్చి పంట నష్టం అంచనాలు శాస్త్రీయ పద్ధతిలో రూపొందించామని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. మిర్చి సాగు చేసి నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ చెల్లింపు విషయమై ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్ రావుతో కలిసి కలెక్టర్ ఢిల్లీరావు వ్యవసాయశాఖ, ప్లానింగ్ అధికారులతో శనివారం ఆయన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్మోహన్‌రావు మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంతంలో మిర్చి పండించిన రైతులకు ఎక్కువ నష్ట పరిహారం, తమ ప్రాంత రైతులకు తక్కువ పరిహారం చెల్లించారని తెలిపారు. నందిగామ నియోజకవర్గ పరిధిలోని చందర్లపాడు, కంచికచర్ల మండలాల్లో పంట నష్టం అధికంగా జరిగినప్పటికీ తక్కువ పరిహారం చెల్లించారన్నారు. పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని, ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి పంట నష్టం అంచనాలు రూపొందించామని వివరించారు. రెండు వేల హెక్టార్ల పైబడిన మిర్చి పంటను ఒక యూనిట్ తీసుకుంటామని పేర్కొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచిపోలు 1906 హెక్టార్లు, వత్సవాయి మండలంలో 3143 హెక్టార్లు, జగ్గయ్యపేటలో 506 హెక్టార్లు కలిపి సుమారు 5,500 హెక్టార్లను ఒక యూనిట్‌గా పరిగణించామన్నారు. నందిగామ నియోజకవర్గ పరిధిలోని కంచికచర్లలో 265 హెక్టార్లు. చందర్లపాడులో 1300 హెక్టార్లు, వీరులపాడులో 264 హెక్టార్లు, నందిగామలో 840 హెక్టార్లతో పాటు జిల్లాలోని తిరువూరు, గంపలగూడెం, ఎ. కొండూరు తదితర ప్రాంతాలను కలిపి మరొక యూనిట్‌గా తీసుకున్నామని వెల్లడించారు. ర్యాండమ్ పద్ధతిలో శాంపుల్స్ సేకరించామని పేర్కొన్నారు. ఎక్కువ దిగుబడి వచ్చిన చోట్ల తక్కువ నష్టపరిహారం, తక్కువ దిగుబడి వచ్చిన చోట్ల ఎక్కువ నష్టపరిహారం చెల్లించేలా గణాంకశాఖ నిర్ణయిస్తుందన్నారు. జగ్గయ్యపేట యూనిట్‌లో తీసిన శాంపిల్స్ ద్వారా తక్కువ దిగుబడి వచ్చినట్లు నమోదు కావడంతో ఆ ప్రాంత రైతులకు ఎక్కువగా నష్టపరిహారం లభించిందన్నారు. పంట నష్టం అంచనాలు రూపొందించడంలో స్థానిక అధికారుల ప్రమేయం ఏ మాత్రం ఉండదన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, వ్యవసాయ శాఖ ఏడీలు రత్నశ్రీ, రమణమూర్తి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎస్ఆర్ రత్నరూత్ తదితరులు పాల్గొన్నారు.

హరిఓం ఉపాధ్యాయ సేవలు నిరుపమానం

మధురానగర్(విజయవాడయసెంట్రల్): కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న హరి ఓం ఉపాధ్యాయ ఆ హిమాచల్‌ప్రదేశ్‌లోని కసోలీ కేంద్రీయ విద్యాలయలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం కేంద్రీయ విద్యాలయంలో హరిఓం ఉపాధ్యాయ సత్కార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల కమిటీ సభ్యుడు డాక్టర్ ఎ.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్రీయ విద్యాలయ సిబ్బంది , విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. గజమాలతో సత్కరించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్.సి.సి. విద్యార్థులు గౌరవ వందనం నిర్వహించారు. మేళతాళాలతో ప్రిన్సిపాల్ హరి ఓం ఉపాధ్యాయను సభ వేదికపై కి తోడ్కొని వెళ్లారు. అనంతరం నిర్వహించిన వీడ్కోలు సభకు సీనియర్ ఉపాధ్యాయులు ఎంవీరావు అధ్యక్షత వహించారు. హరి ఓం ఉపాధ్యాయ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి పూర్తి సహకారం అందిందన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తయారీ కంపెనీలను సీజ్ చేస్తాం

భవానీపురం(విజయవాడ పశ్చిమ): సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ తయారు చేసే కంపెనీలను సీజ్ చేస్తామని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ టి.ప్రసాదరావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి పంచాయతీ పరిధిలోని సూరాయపాలెం గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను తయారుచేసే వరలక్ష్మి పాలిమర్స్ కంపెనీని ఆయన శనివారం తనిఖీ చేశారు. అక్కడ తయారైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కప్పులు, గ్లాసులు, కవర్లతోపాటు వాటిని తయారీకి వినియోగిస్తున్న సుమారు 16.93 టన్నుల మెటీరియల్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఓఈఎఫ్ నియమ నిబంధనలకు విరుద్ధంగా తయారు చేస్తున్న నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ మెటీరియల్‌ను సీజ్ చేసి సీలు వేయటమే కాకుండా వాటిని డిస్పోజ్ చేస్తామని చెప్పారు. పర్యావరణానికి, జంతుజాలానికి, మానవ మనుగడకు హానికరంగా పరిణమిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీని, వినియోగాన్ని నిషేధించటంలో ప్లాస్టిక్ తయారీ పరిశ్రమల యజమానులు, ప్రజలందరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

మహిళ అదృశ్యంపై కేసు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పాల ప్యాకెట్ కోసం ఇంటి నుంచి బయటకు వచ్చిన మహిళ అదృశ్యమైన ఘటనపై భవానీపురం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. భవానీపురానికి చెందిన ఆవాల భాగ్యలక్ష్మీకి మతిస్థిమితం లేదు. పెళ్లయిన ఏడాదికే భర్త వదిలేయడంతో తండ్రి ఆవాల రామచంద్ర ప్రసాద్‌తో కలిసి పుట్టింటిలోనే ఉంటుంది. శనివారం ఉదయం పాల ప్యాకెట్ తీసుకువస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఎంత సేపటికీ తిరిగి రాలేదు. దీంతో ఆమె తండ్రి చుట్టుపక్కల వారిని ఆరా తీశాడు. అన్ని చోట్ల వెతికినా ఆచూకీ దొరకలేదు. తన కుమార్తె కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

బైక్ చోరీపై కేసు నమోదు

చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): బైక్ చోరీపై కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొత్తపేట ఇల్లిపిల్లి వారి వీధికి చెందిన యనమారెడ్డి ఆశోక్‌కుమార్ కేబీఎన్ కాలేజీలో అటెండర్‌గా ఉద్యోగం చేస్తుంటాడు. ఆశోక్‌కుమార్ తన అవసరాల కోసం బైక్‌ను కొనుగోలు చేసి ప్రతి రోజు కాలేజీకి వెళ్లి వస్తుంటాడు. అశోక్ కుమార్ ఇల్లు కొండ మీద కావడంతో తన బైక్‌ను డ్యూటీ ముగించుకుని వచ్చిన తర్వాత బ్రాహ్మణ వీధిలోని చదును మహాలక్ష్మీ అమ్మవారి గుడి వద్ద పెట్టి తాళం వేస్తుంటాడు. గత నెల 30వ తేదీన డ్యూటీ ముగించుకుని వచ్చి తన బైక్‌ను రోడ్డుపై పెట్టి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు ఉదయం వచ్చి చూసే సరికి బైక్ కనిపించలేదు. దీంతో బాధితుడు బస్టాండ్, రైల్వే స్టేషన్, నగర శివారులో వెతికినా ప్రయోజనం లేకపోయింది. దీంతో బాధితుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

మధురంగా సాగిన మృదురవళి గాత్ర కచేరి



గాత్ర సంగీత సభ నిర్వహిస్తున్న దర్భా మృదురవళి, వాద్య సహకారం అందిస్తున్న అరవింద్, శివానీ

విజయవాడ కల్చరల్: యువ తరంగ్ కార్యక్రమంలో భాగంగా శ్రీ సద్గురు సంగీత సభ ఆధ్వర్యంలో దుర్గాపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో శనివారం నిర్వహించిన దర్భా మృదురవళి గాత్ర సంగీత కచేరి మధురంగా సాగింది. యువ సంగీత కళాకారులు కుందుర్తి అరవింద్ మృదంగంపై, హైదరాబాద్‌కు చెందిన వీఎస్‌పీజీ శివానీ వయోలిన్‌పై వాద్య సహకారం అందించారు. కార్యక్రమాలను ప్రారంభించిన శ్రీ సద్గురు సంగీత సభ కార్యదర్శి పోపూరి గౌరీనాథ్ మాట్లాడుతూ యువ సంగీత కళాకారులను ప్రోత్సహిస్తూ ప్రతి నెలా వారికి వేదిక కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా వెసులుబాటులేని యువకులకు, వారి చదువులకు సహాయపడుతున్నట్లు తెలిపారు. అధ్యక్షుడు బీవీఎస్. ప్రకాష్, సహాయ కార్యదర్శి జెఎస్ఎస్ ప్రసాద్ శర్మ, కోశాధికారి వీఆర్. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నగరంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న పోలీసులు

భవానీపురం(విజయవాడ పశ్చిమ): నగరంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పోలీసులు శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కమిషనర్ టీకే రాణా ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ఫ్లాగ్ మార్చ్ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి ప్రారంభమై ఏలూరు రోడ్ మీదుగా సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్నా చౌక్ వరకు సాగింది. పశ్చిమ ఇన్‌చార్జ్ డీసీపీ కొల్లి శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 350 మంది సివిల్, ఏఆర్, ఏపీఎస్‌పీ పోలీసులు పాల్గొన్నారు. సీఎస్‌బీ ఏడీసీపీ సీహెచ్ లక్ష్మీపతి, నార్త్ ఏసీపీ రమణమూర్తి, పశ్చిమ ఏసీపీ డాక్టర్ కె హనుమంతరావు, సౌత్ ఏసీపీ డాక్టర్ బీ రవికిరణ్, పీసీఆర్ ఏసీపీ రాజశేఖర్, సీఎస్‌డబ్ల్యు ఏసీపీ వీఎస్ వాసన్,సీఎఆర్ ఏసీపీ చెంచిరెడ్డి, హోంగార్డ్స్ ఏసీపీ మోహన్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

అధ్యయనాలతోనే పోటీ ప్రపంచంలో మనుగడ



మాట్లాడుతున్న డాక్టర్ మాధవ్

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): విద్యా రంగంలో మరిన్ని పరిశోధనలు బయటకు వచ్చినప్పుడే పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజయాలను అందుకుంటారని కేఎల్ విశ్వవిద్యాలయం అకాడమిక్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ బీటీసీ మాధవ్ అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో రీసెర్చ్ మేనేజిమెంట్ అక్రిడిటేషన్ రెడీ ఎనాలసిస్ అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవ్ మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో ప్రజలకు మరింత మేలైన సదుపాయాలు కల్పించేందుకు పరిశోధనలు చాలా ముఖ్యమన్నారు. ప్రధానంగా విద్యా సంస్థల్లో పరిశోధనలు వైపు విద్యార్థులు దృష్టిని మళ్లించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. అలాగే అధ్యాపకులు సైతం నూతన విద్యా విధానాలపై అవగాహన పెంచుకొని తద్వారా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ పరిపుష్టికి, పటిష్టతకు, విద్యార్థుల వికాసానికి పలు కార్యక్రమాలను చేపడుతుందన్నారు. అందులో భాగంగా నాణ్యతా ప్రమాణాలు పెంపొందించేందుకు సైతం తనిఖీలు, అవార్డులను అందించి ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. నాక్, ఎన్‌బీఏ, ఎన్ఐఆర్ఎఫ్ తదితర విభాగాల నుంచి గుర్తింపు పొందిన కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులను తీర్చిదిద్దేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతాంజలిశాస్త్రి, అధ్యాపకులు డాక్టర్ అక్బర్, డాక్టర్ బిందు మాధవి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు



మట్టి వినాయక ప్రతిమలు, వ్రతకల్పం పుస్తకాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి గుడిపాటి దత్తు, సీతారామ్ తదితరులు

41 వేల మట్టి విగ్రహాల పంపిణీ



మట్టి వినాయక ప్రతిమతో చిన్నారి

మధురానగర్(విజయవాడ సెంట్రల్): నగరవాసులు పర్యావరణ హితంగా వినాయక చవితి వేడుకలు చేసుకునేందుకు 41 వేలు వినాయక మట్టి ప్రతిమలు, వినాయక వ్రతకల్పం పుస్తకాలను ఉచితంగా అందజేస్తున్న గుడిపాటి దత్తు, సీతారామ్ సేవలు అభినందనీయమని ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి అన్నారు. సత్యనారాయణపురం భగత్ సింగ్ రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో గుడిపాటి దత్తు సీతారామ్ ఆధ్వర్యాన వినాయ ప్రతిమలు, వినాయక వ్రతకల్పం పుస్తకాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభమయింది. గౌతంరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేసి మట్టి ప్రతిమల పంపిణీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్ఫూర్తితో వినాయక చవితి వేడుకలను పర్యావరణ హితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని, రాష్ట్రానికి పట్టిన పీడ చంద్రబాబు వదిలిపోవాలని తెలిపారు. నగరంలోని పురోహితులు, బ్రాహ్మణ కుటుంబాలతో పాటు అన్ని వర్గాలకు ఉచితంగా మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తామన్నారు. అవసరమైతే మరిన్ని విగ్రహాలు, పుస్తకాలు తెప్పించి అందజేయనున్నట్లు తెలిపారు. గుడిపాటి దత్తు, సీతారామ్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా తాము వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు కాలువల్లో జలం కాలుష్యం కాకుండా తమ వంతు బాధ్యతగా 41 వేలు విగ్రహాలను వ్రతకల్పం పుస్తకాలు అందజేయనున్నామన్నారు. మాజీ కార్పొరేటర్‌లు వీర్ల వరలక్ష్మి, యాదల శ్రీనివాసరావు పార్టీ నాయకులు డాక్టర్ పూనూరు లిఖిత, కమ్మిలి రత్నకుమార్, బల్లం కిషోర్, లక్కం రాజు సునీత, చింతలపూడి రమేష్ ,తిరుపతిరావు, సామంతపూడి చిన్నా, గౌరైల దుర్గాప్రసాద్, సూరిబాబు,ప్రసన్న, శిష్టా ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్వర మాంత్రికుడు ఎస్పీ బాలు



మాట్లాడుతున్న రమా సత్యనారాయణ, వేదికమీద నరసింహారావు, తదితరులు

విజయవాడ కల్చరల్: స్వర మాంత్రికుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యమని శాతవాహనా కళాశాల కరస్పాండెట్ నిడుమోలు రమా సత్యనారాయణ అన్నారు. డ్రీమ్ ఆడియో, మహేష్ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం బాలు స్వర సంగమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమా సత్యనాయణ మాట్లాడుతూ ఘంటసాల స్వర వారసత్వ సంపదను తెలుగు వారికి అందించడం ద్వారా తెలుగు సినీ రంగానికి ఎనలేని కీర్తిని సంపాదించి పెట్టాడన్నారు. డ్రీమ్ ఆడియో అధినేత చావా నరసింహారావు బాలు స్వర సంగమం పేరుతో నూతన గాయనీ గాయకులకు అవకాశం కల్పిస్తునట్లు తెలిపారు. వివిధ సాహిత్య సంస్థలకు చెందిన ప్రతినిధులు పరచూరి విజయలక్ష్మి, ప్రసూనా రామన్, సినీ నటుడు కొప్పుల ఆనంద్ ప్రసంగించారు. సునీల్ కుమార్, అనిల్, డీవీ రమణ, డాక్టర్ భాగ్యశ్రీ, స్వాతి, భారతి, రవికుమార్ తదితరులు బాలు ఇతర గాయనీ గాయకులతో కలసి పాడిన పాటలను ఆలపించారు.

ఓటమి భయంతోనే రు'బాబు'

- 35 ఏళ్లలో కుప్పాన్ని చంద్రబాబు ఏనాడూ పట్టించుకోలేదు
- పచ్చ మీడియాకు చంద్రబాబు అరాచకాలు కనపడవా?
- 2024లో చంద్రబాబు ఓటమి తథ్యం
- కుప్పానికి నీళ్లిచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్తాం
- మీడియాతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి


మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్సీ భరత్ తదితరులు

తిరుపతి మంగళం: వచ్చే ఎన్నికల్లో కుప్పంలో ఓడిపోతానన్న భయం చంద్రబాబుకు పట్టుకుందని.. అందుకే మొన్న కుప్పానికి వచ్చినప్పుడు తన టీడీపీ గూండాలతో రౌడీయిజం చేయించాడని రాష్ట్ర అటవీ, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. తిరుపతి మారుతీనగర్‌లోని మంత్రి కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబుకు రాజకీయ భవిష్యత్తునిచ్చిన కుప్పానికి 35 ఏళ్లలో ఆయన ఏంచేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. కుప్పాన్ని పట్టించుకోకుండా, అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని పెద్దిరెడ్డి చెప్పారు. కనీసం చిన్నపాటి అభివృద్ధి లేదా సంక్షేమ పథకాల ద్వారా కూడా చేసిందేమీలేదన్నారు. కానీ, మూడ్రోజుల క్రితం రామకుప్పం మండలంలోని కొల్లుపల్లి గ్రామంలో టీడీపీ నేతలతో అరాచకాలు సృష్టించి, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై రాళ్లు, కర్రలతో రక్తంచిందేలా దాడులు చేసి రౌడీయిజం చేయించాడన్నారు. పోలీసులను సైతం తరిమితరిమి కొట్టారని, వారు కూడా ప్రాణభయంతో ఇళ్లల్లో దాక్కున్నారన్నారు. అయితే, పచ్చ మీడియాలో మాత్రం తామేదో చేసినట్లుగా చూపిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. తన సెక్యూరిటీని పెంచుకునేందుకు వైఎస్సార్‌సీపీ దాడులు చేస్తున్నట్లుగా సృష్టిస్తున్నాడన్నారు. అధికారంలో ఉన్నన్నాళ్లు కుప్పంవైపు కన్నెత్తి చూడని చంద్రబాబు గత మూడేళ్లలో 6 సార్లు కుప్పం వచ్చాడని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. వచ్చిన ప్రతీసారి రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేయడం, అరాచకాలు సృష్టించడం, రౌడీయిజం చేయడమే తన నైజంగా పెట్టుకున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు ఎన్ని మాయలు చేసినా కుప్పం ప్రజలు ఆయన్ను నమ్మేస్థితిలో లేరన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలతోనే కుప్పం స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించిందని.. దాన్ని తట్టుకోలేకే చంద్రబాబు అక్కడ అరాచకాలు సృష్టిస్తున్నాడని పెద్దిరెడ్డి మండిపడ్డారు.

కుప్పానికి నీళ్లిచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్తాం

మరోవైపు.. కుప్పంలోని బ్రాంచ్ కెనాల్‌లో నీళ్లు ఇవ్వలేదు, గాలేరు–నగరి కాలువ మొదలు పెట్టలేదు, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ పూర్తి చేయలేదని చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వాటి కాంట్రాక్టర్ చంద్రబాబు అనుచరుడే కదా.. ఎందుకు చేయలేదని అతనిని ఎందుకు నిలదీయడంలేదని పెద్దిరెడ్డి ప్రశ్నించారు. ఎన్నిసార్లు ఫోన్లు చేసినా కాంట్రాక్టర్ స్పందించడం లేదని, దాంతో అతని కాంట్రాక్టును రద్దుచేసి కొత్త వాళ్లకు ఇచ్చి అతిత్వరలోనే ఆ పనులను పూర్తిచేస్తామని మంత్రి చెప్పారు. అలాగే, త్వరలోనే బ్రాంచ్ కెనాల్ పూర్తిచేసి కుప్పానికి నీళ్లిచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామన్నారు. హేమనూరు వద్ద డ్యామ్ నిర్మించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు.

పోలవరం ప్రాజెక్టును అడ్డుకున్న నీచుడు

ఏదైనా మాట్లాడితే రాష్ట్రం శ్రీలంకలా అయిపోయిందని, కిమ్ గురించి చెబుతాడని.. అసలు దేశ రాజకీయాల్లో పనికిమాలిన శుంఠ, వెన్నుపోటుదారుడు, నియోజకవర్గ ప్రజలకు ఏమీ చేయని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమేనని పెద్దిరెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో ఆగమేఘాలపై పోలవరం ప్రాజెక్టును ప్రారంభిస్తే లోపాయకారిగా అప్పటి తమిళనాడు ప్రభుత్వంతో చంద్రబాబు మాట్లాడి స్టే తెచ్చిన నీచుడన్నారు.

కుప్పంలో చంద్రబాబు ఓటమి తథ్యం

ఇక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం కుప్పం ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కృషిచేస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్సీ భరత్‌ను గెలిపించుకుంటే మంత్రి పదవి కూడా ఇస్తానని చెప్పారని గుర్తుచేశారు. జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు కుప్పం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని, అందుకే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ఓటమి తథ్యమన్నారు. అలాగే, 14ఏళ్ల పాటు సీఎంగా ఉన్న చంద్రబాబు కుప్పం ప్రజలకు సెంటు భూమి ఇచ్చిన పాపానపోలేదని.. అదే జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే కుప్పంలో ఏడువేల మందికి ఇంటి స్థలాలిచ్చారని.. మరో మూడు వేలమందికి కూడా ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేశామన్నారు. ఇక తన కుమారుడు లోకేష్‌ను కూడా గెలిపించుకోలేని పరిస్థితిలో చంద్రబాబు ఉన్నాడని.. ఆయన నాయకత్వ పటిమ ఎలా ఉందో అందరూ ఆలోచించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీలు రెడ్డెప్ప, మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్సీ భరత్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్యానికి భరోసా 'కార్డు'

2023 జూలై 1.. సుబ్బారావుకు జ్వరమొచ్చింది. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌కు వెళ్లి హెల్త్ కార్డు ఇచ్చాడు. అందులో ఉన్న నంబరును హెల్త్ ప్రొవైడర్ కంప్యూటర్‌లో ఎంటర్ చేశాడు. 'ప్రతి ఏటా ఇదే సీజన్‌లో మీకు జ్వరం వస్తోంది. మీకు కొన్ని మందులు బాగా పనిచేస్తున్నాయి. యాంటీబయాటిక్స్ మీ ఒంటికి పడటంలేదు. అందువల్ల ఇతర మందులు వాడాలి. మీ వయసు పెరుగుతున్నందున ఆహారంలో మార్పులు చేసుకోవాలి' అంటూ హెల్త్ ప్రొవైడర్ చెబుతున్న వివరాలతో సుబ్బారావు ఆశ్చర్యపోయాడు. ఈ విషయాలన్నీ కొత్తగా వచ్చిన ఈయనకు ఎలా తెలిశాయబ్బా అనుకుని అదేమాట అడిగేశాడు. మీ హెల్త్ అకౌంటులో మీ ఆరోగ్యానికి సంబంధించిన సమాచారం అంతా ఉంటుంది. మీరు గతంలో ఏ జబ్బులకు గురయ్యారు, వాటికి ఏం ట్రీట్‌మెంట్ తీసుకున్నారు? మీకు ఏ మందులు బాగా పనిచేస్తాయి? ఇలాంటి వివరాలన్నీ ఎప్పటికప్పుడు నమోదు చేయటం వల్ల సకాలంలో సరైన చికిత్స చేసేందుకు వీలవుతోంది అని ఆయన వివరించాడు.

– సాక్షి ప్రతినిధి, అమరావతి



ఆరోగ్య రంగంలో వినూత్న పథకాలతో దూసుకుపోతున్న మన రాష్ట్రం డిజిటల్ హెల్త్ మిషన్ అమలుకు చురుగ్గా సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు ఇంటింటికీ వెళ్లి నిర్దిష్ట ఫార్మాట్‌లో వ్యక్తుల ఆరోగ్య సమాచారాన్ని సేకరిస్తున్నారు. వివిధ జిల్లాల్లో ఈ నమోదు ప్రక్రియ 66.8 శాతం పూర్తయింది. హెల్త్ మిషన్‌కు ఆరోగ్య రికార్డులను అనుసంధానం చేయడంలోనూ ఏపీ ముందంజలో ఉంది. రాష్ట్రం నుంచి 69,683 హెల్త్ రికార్డులను డిజిటల్ హెల్త్ అకౌంట్స్‌తో అనుసంధానం చేసినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ మిషన్ ద్వారా ప్రోగ్రామ్ మేనేజర్లు, నియంత్రణాధికారులు, అసోసియేషన్లు, ఎన్‌జీవోలు, వైద్యులు, మందుల, వైద్య పరికరాల తయారీ కంపెనీలు, హెల్త్ ఇన్సూరెన్సు కంపెనీలు, ల్యాబ్‌లు, మందుల దుకాణాలు, థెరపీ సెంటర్లు, హాస్పిటల్స్, క్లినిక్స్.. అన్నింటినీ అనుసంధానం చేయటం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించటం ముఖ్య ఉద్దేశం.

డిజిటల్ హెల్త్ కార్డు

ఆధార్ కార్డులానే ప్రతి ఒక్కరికీ 14 అంకెలతో ఉన్న డిజిటల్ హెల్త్ కార్డు ఇస్తారు. ఇది రెఫరల్ సిస్టంలో బాగా ఉపయోగపడుతుంది. ఉదాహరణకు పీహెచ్‌సీలో ఒక డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు టెస్టులు చేసి కొన్ని లక్షణాలు కనుక్కుంటారు. దీన్ని సాధారణంగా ప్రిస్క్రిప్షన్‌లో రాస్తారు. అదే హెల్త్ అకౌంటు ఉంటే.. అందులో వివరాలన్నీ పొందుపరుస్తారు. మరో డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు రక్త పరీక్షలు, స్కానింగ్, ఇతరత్రా పరీక్షలు మళ్లీ చేయాల్సిన అవసరం ఉండదు. రోగి ఐడీ నంబర్ కంప్యూటర్‌లో నమోదు చేయగానే వివరాలన్నీ వస్తాయి. టెలి–కన్సల్టేషన్ ద్వారా ఆరోగ్య సేవలను పొందేందుకు సైతం ఇది అనుకూలం. ఇతర వైద్య నిపుణుల సలహా సంప్రదింపులకు, బీమా క్లియరెన్సు, క్లెయిముల పరిష్కారం, అత్యవసర సమయాల్లో పేషెంటును ఆధునిక వైద్య సదుపాయాలున్న ఆసుపత్రులకు తక్షణమే తరలించేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుంది. ఆరోగ్య డేటా, ల్యాబ్ రిపోర్టులు, చికిత్స వివరాలు, అందించిన ఆరోగ్య సదుపాయాలు, డిశ్చార్జి సమ్మరీలను అకౌంటులో ఎప్పటికప్పుడు జత చేస్తుంటారు. రోగి తన ఆరోగ్య సమాచారం రహస్యంగా ఉంచాలని భావిస్తే.. అకౌంటును బ్లాక్ చేసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. అవసరమైనప్పుడు మళ్లీ ఓపెన్ చేసుకోవచ్చు.

డిజిటల్ హెల్త్ మిషన్‌లో ఏపీ ముందంజ

- ఆధార్ కార్డులానే ప్రతి ఒక్కరికీ 14 అంకెల సంఖ్యతో కూడిన హెల్త్ కార్డు
- ఇందులో వ్యక్తి ఆరోగ్యానికి సంబంధించి సమగ్ర సమాచారం
- ఆస్పత్రికి వెళ్లిన వెంటనే కంప్యూటర్‌లో సమాచారం ప్రత్యక్షం
- త్వరితగతిన కచ్చితమైన వైద్యం
- రాష్ట్ర ప్రజలకు శరవేగంగా.. మరింత నమ్మకమైన వైద్యం
- ఆస్పత్రుల అనుసంధానంలో దేశంలోనే రెండో స్థానంలో ఏపీ

రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల వారీగా నమోదైన హెల్త్ ఐడీలు

ఉమ్మడి జిల్లా	జనాభా	నమోదు చేసిన హెల్త్ ఐడీలు	శాతం
శ్రీకాకుళం	26,09,395	17,86,653	68.5
విజయనగరం	22,08,795	15,17,407	68.7
విశాఖపట్నం	43,10,219	22,55,167	52.3
తూర్పుగోదావరి	51,45,222	35,18,822	68.4
పశ్చిమగోదావరి	38,23,712	29,38,379	76.8
కృష్ణా	42,36,342	29,34,610	69.3
గుంటూరు	46,43,293	32,50,740	70.0
ప్రకాశం	32,36,293	21,97,238	67.9
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు	27,11,306	19,59,830	72.3
వైఎస్సార్	27,00,356	17,71,558	65.6
కర్నూలు	40,98,136	26,54,199	64.8
అనంతపురం	40,72,084	25,03,491	61.5
చిత్తూరు	39,51,080	25,93,247	65.8
మొత్తం	4,77,46,233	3,18,81,341	66.8

హెల్త్ డేటాలో మనమే నం.1



ప్రజల ఆరోగ్య వివరాలు సేకరించటం, వాటిని డిజిటలైజ్ చేయడంలో దేశంలోనే మన రాష్ట్రం ముందంజలో ఉంది. ఇదంతా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుచూపుతోనే సాధ్యమైంది. ప్రజల ఆరోగ్య వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండటం వల్ల వారికి వైద్యం అందించే విషయంలో ఎంతో మేలు జరుగుతుంది. ఈ విషయం తెలుసు కాబట్టే మన ముఖ్యమంత్రి గ్రామగ్రామానికి హెల్త్ క్లినిక్‌లు తీసుకొచ్చారు. కొత్తగా పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలూ నిర్మిస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వం నుంచి అందే వైద్యానికి సంబంధించిన అన్ని దశలనూ పటిష్టపరుస్తున్నారు. అన్ని ఆసుపత్రుల్లోనూ హెల్త్ ఐడీలు, రికార్డులు భద్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారానూ క్షేత్రస్థాయిలో అందరి హెల్త్ డేటా సేకరిస్తున్నారు. మనకు సరిపడా వలంటీర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు ఉన్నారు. వీరందరి సహకారంతో మన రాష్ట్రంలోని ప్రజలందరి ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేయగలుగుతున్నాం. ఈ విభాగంలో మనమే ముందున్నామని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అభినందనలు తెలిపింది. ప్రముఖ మీడియా సంస్థలు సైతం ఈ విషయంలో మన ప్రభుత్వానికి అవార్డులు కూడా ప్రకటిస్తున్నాయి. తాజాగా ప్రముఖ మీడియా సంస్థ ఎకనమిక్స్ టైమ్స్ ప్రకటించిన అవార్డు కూడా ఇలాంటిదే.

– విడదల రజని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

ఆస్పత్రుల అనుసంధానమూ ముఖ్యమే

ప్రజలందరికీ హెల్త్ ఐడీలు ఇచ్చినంత మాత్రాన సరిపోదు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులను, అక్కడ పనిచేసే డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, స్టాఫ్ నర్సులను కూడా డిజిటల్ మిషన్ పరిధిలోకి తేవాలి. ప్రతి డాక్టరుకూ ప్రత్యేక లాగిన్ ఐడీ ఉంటుంది. ఆ ఐడీ ద్వారా పేషెంట్ ఐడీని కంప్యూటర్‌లో నమోదు చేస్తే అతని ఆరోగ్య వివరాలు వస్తాయి. మన రాష్ట్రంలో 13,346 ఆసుపత్రులు, నర్సింగ్ హోంలు డిజిటల్ హెల్త్ మిషన్‌లో చేరినట్లు కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ పేర్కొంది. ఉత్తరప్రదేశ్ తర్వాత మన రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో ఆసుపత్రులు ఈ పథకంతో అనుసంధానమైనట్లు వెల్లడించింది. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులను పూర్తిస్థాయిలో దీని పరిధిలోకి తీసుకువస్తే రాష్ట్రంలో లేదా దేశంలో ఎక్కడికి వెళ్లినా రోగికి అత్యంత మెరుగైన, కచ్చితమైన వైద్యం సత్వరమే అందుతుంది.

మన ఆరోగ్య విధానం ఇలా..

మన రాష్ట్రంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్.. అంటే ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రాథమిక వైద్యం లభిస్తుంది. అక్కడి నుంచి పీహెచ్‌సీ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)కు రెఫర్ చేస్తారు. పీహెచ్‌సీ నుంచి సీహెచ్‌సీ (సామాజిక ఆరోగ్య కేంద్రం)కు, అక్కడి నుంచి ఏరియా ఆస్పత్రికి, జిల్లా ఆస్పత్రికి.. చివరగా బోధనాసుపత్రికి రెఫరల్ సిస్టం పనిచేస్తుంది. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్, పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్, సీహెచ్‌సీలో గైనకాలజీ, పీడియాట్రిక్స్, అనస్థీషియా బృందం, ఏరియా ఆస్పత్రిలో వీటికి అదనంగా ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్ వంటివి, జిల్లా ఆస్పత్రిలో సుమారు 16 రకాల స్పెషాలిటీ డాక్టర్లు, బోధనాసుపత్రిలో 32 విభాగాల స్పెషాలిటీ డాక్టర్లు ఉంటారు. రాష్ట్రంలో దాదాపు 95 శాతం మందికి ఆరోగ్యశ్రీ ఇన్సూరెన్స్ ఉంది.

పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత


వీరవల్లి పోలీస్ స్టేషన్ ఎదుట మల్లవల్లి సాగుదారుల ఆందోళన

పురుగుల మందు డబ్బాలతో నిరసన

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం వీరవల్లి పోలీస్‌స్టేషన్ వద్ద మల్లవల్లి పారిశ్రామిక వాడ భూ నిర్వాసితులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. నష్టపరిహారాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ పురుగు మందు డబ్బాలను చేతబట్టుకుని మల్లవల్లి సాగుదారులు పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. రైతుల ఆందోళనను అడ్డుకునేందుకు పోలీసులు యత్నించటంతో తీవ్ర గందరగోళం ఏర్పడింది. వివరాల్లోకి వెళ్లితే, గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బాపులపాడు మండలం మల్లవల్లిలో ఏపీఐఐసీ పారిశ్రామికవాడ ఏర్పాటుకు ఆర్‌ఎస్ నంబరు.11లో 1460 ఎకరాల రెవెన్యూ అటవీభూమిని సేకరించారు. దశాబ్దాలుగా ఈ భూములను సాగుచేసుకుంటున్న పేదలకు ఎకరాకు రూ.7.50 లక్షల చొప్పున పరిహారాన్ని నాటి ప్రభుత్వం ప్రకటించింది. దాదాపు 150 మంది సాగుదారులకు నేటికీ నష్టపరిహారం చెల్లించకపోవటంతో అందోళనబాట పట్టారు. పారిశ్రామికవాడలో జరుగుతున్న నిర్మాణాలను పరిహారం అందని సాగుదారులు తరుచూ అడ్డుకోవటంతో ఆయా యాజమాన్యాలు ఇటీవల ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరవల్లి పోలీసులు 30 మందిపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పరిహారం అందని సాగుదారులు వీరవల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట శనివారం ఆందోళనకు దిగారు. సాగుదారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని, తక్షణమే పరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. కొందరు రైతులు తమ చేతుల్లో పురుగు మందు డబ్బాలను పట్టుకుని నిరసన చేయటాన్ని గుర్తించిన పోలీసులు వారిని వారించే ప్రయత్నంలో తీవ్ర వాగ్వాదం, గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈ తరుణంలో పంతం కామరాజు అనే రైతు ఆకస్మాత్తుగా పురుగు మందును తాగటంతో అపస్మారకస్థితికి చేరుకున్నాడు. దీంతో సాగుదారులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. కామరాజును హుటాహుటిన విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

మిస్సింగ్ కేసులకు ప్రాధాన్యం

జిల్లా ఎస్పీ జాషువా


మాట్లాడుతున్న ఎస్పీ జాషువా

కోనేరుసెంటర్(మచిలీపట్నం): జిల్లాలో మిస్సింగ్ కేసుల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఎస్పీ పి.జాషువా ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఆయన జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లలో మిస్సింగ్ కేసులు నమోదైన వెంటనే సదరు కేసులను ఛేదించే పనిలో నిమగ్నమవ్వాలన్నారు. మహిళల రక్షణకు ప్రాధాన్యాన్ని ఇవ్వాలన్నారు. గ్రామాల్లో గస్తీ నిర్వహిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పటిష్టంగా అమలుపరచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ మారుమూల గ్రామాల్లో సైతం సమాచారాన్ని రాబట్టాలన్నారు. రాత్రివేళ గస్తీని మరింత ముమ్మరం చేయాలన్నారు. బీట్ సిస్టంను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. బీట్ సిబ్బంది ఎన్ని ప్రాంతాలు పరిశీలించిందీ, ఎంత మంది అపరిచిత వ్యక్తులను విచారించిందీ బీట్ పుస్తకాలలో నమోదు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భార్యభర్తల గొడవలకు సంబంధించి కౌన్సెలింగ్ నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

సైబర్ నేరాలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించాలని, సాంకేతికత ఆధారంగా కేసులను ఛేదించాలన్నారు. హెల్ప్‌లైన్ నంబర్ 1930 గురించి ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. సిబ్బందిపై అవినీతి ఆరోపణలు రుజువైతే కఠినంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్.వెంకట రామాంజనేయులు, సెబ్ ఏఎస్పీ అస్మాఫర్హీన్, డీఎస్పీలు భరత్‌మాతాజీ, మాసూంబాషా, మహబూబ్‌బాషా, సత్యానందం, విజయపాల్, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

బొమ్మను చేసి... ప్రాణం పోసి...

ఆకట్టుకున్న మట్టి విగ్రహాల పోటీ

విజయవాడ కల్చరల్: చిట్టి చేతులు అద్భుతాలు సృష్టించాయి. ఏక దంతుడు 'ఎకో' దంతుడయ్యాడు. శ్రీ గణేష ఉత్సవ సమితి పర్యావరణ సంరక్షణలో భాగంగా దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాలలో శనివారం మట్టితో చేసిన వినాయక విగ్రహాల పోటీ నిర్వహించింది. చిన్నారులతో పాటు, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు నాలుగు వందల మంది ఆసక్తిగా ఈ పోటీలలో పాల్గొన్నారు. నిర్వాహకుల సూచనల మేరకు చిన్నారులు అడుగు ఎత్తులో అనేక ఆకృతులతో చేసిన విగ్రహాలు జీవం పోసుకున్నాయి. పోటీ విజేతల సభలో పాల్గొన్న తాళ్లాయపాలెం శైవ పీఠాధిపతి శివస్వామి మాట్లాడుతూ భారతీయ ఏకాత్మకు చిహ్నం గణేష ఉత్సవాలని, ఆడంబరాలకు పోకుండా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. న్యాయవాది యాబలూరి లోకనాథ శర్మ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనూ గణేష్ ఉత్సవాలు అన్ని కులాల వారు ఒకే వేదికమీద జరుపుకొనే వారని, అదే సంప్రదాయం పాటించాలని సూచించారు. స్థానిక కార్పొరేటర్ కె.మల్లీశ్వరి, బీజేపీ నాయకులు బొబ్బూరి శ్రీరాం, కార్యక్రమ పర్యవేక్షకులు నాగలింగం శివాజీ, శివప్రసాద్‌తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు. మొదటి బహుమతి పొందిన చిన్నారి కొడాలి పార్థసారథికి వెండి వినాయక ప్రతిమ, 20 మందికి ప్రత్యేక బహుమతులు అందజేశారు.


మట్టి వినాయక విగ్రహాల తయారీలో బాలబాలికలు


తుది మెరుగులు దిద్దుతున్న బాలిక


ప్రథమ బహుమతి పొందిన విద్యార్థికి వెండి వినాయక ప్రతిమ అందజేస్తున్న శివస్వామి


ప్రథమ బహుమతి పొందిన విగ్రహం

కృష్ణా, గుంటూరు జట్లకు రెండో విజయం

విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) సెంట్రల్ జోన్ సీనియర్ పురుషుల అంతర్ జిల్లాల క్రికెట్ మ్యాచ్‌లో గుంటూరు, కృష్ణాజిల్లా జట్లు వరుస విజయాలతో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులోని ఏసీఏ క్రికెట్ మైదానాల్లో శనివారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో పశ్చిమగోదావరి జట్టుపై గుంటూరు, ప్రకాశం జట్టుపై కృష్ణా జట్టు విజయం సాధించాయి. ఈ నెల 26వ తేదీన జరిగిన తొలి లీగ్‌లోనూ ఈ రెండు జట్లే విజయం సాధించిన విషయం తెలిసిందే.

సెంచరీలతో అదరగొట్టారు

గుంటూరు బ్యాట్స్‌మెన్‌లు మహీప్(152 రన్స్), హర్షవర్ధన్(105) సెంచరీలతో ప్రత్యర్థి పశ్చిమగోదావరి జట్టు బౌలర్లకు చెమటలు పట్టించారు. సీపీ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుంటూరు జట్టు బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 50 ఓవర్లకు మూడు వికెట్లు నష్టపోయి 335 పరుగులు చేసింది. బ్యాట్స్‌మెన్‌లు మహీప్ 129 బంతుల్లో 15 ఫోర్లు, ఏడు సిక్స్‌లతో 152 పరుగులు సాధించగా, హర్షవర్ధన్ 107 బంతుల్లో 13 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 105 పరుగులు చేశాడు. మరో బ్యాట్స్‌మెన్ సాయిరాహుల్ 32(నాటౌట్) పరుగులు చేశాడు. పశ్చిమగోదావరి జట్టు బౌలర్ విశ్వనాథ్ రెండు వికెట్లు తీశాడు. రెండో ఇన్నింగ్స్‌లో 50 ఓవర్లకు పశ్చిమగోదావరి జట్టు ఎనిమిది వికెట్లు నష్టపోయి 247 పరుగులు మాత్రమే చేయగలిగింది. బ్యాట్స్‌మెన్ మునీష్‌వర్మ 84 బంతుల్లో 80 పరుగులు(11ఫోర్లు, 1 సిక్స్) చేశాడు. గుంటూరు బౌలర్ ప్రణయ్ నాలుగు కీలకమైన వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌లను కట్టడి చేశాడు. తుదకు 88 పరుగుల తేడాతో గుంటూరు జట్టు విజయం సాధించింది.


జ్యోతిసాయికృష్ణ (88 రన్స్) కృష్ణా బ్యాట్స్‌మెన్


హర్షవర్ధన్ (105 రన్స్) గుంటూరు బ్యాట్స్‌మెన్


మహీప్ (152 రన్స్) గుంటూరు బ్యాట్స్‌మెన్

50 పరుగుల తేడాతో కృష్ణాజట్టు విజయం

డీవీఆర్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో ప్రకాశం జిల్లా జట్టుపై కృష్ణాజిల్లా జట్టు 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన ప్రకాశం జట్టు ఫీల్డింగ్ ఎంచుకోవడంతో బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు నిర్ణీత 50 ఓవర్లకు ఏడు వికెట్లు నష్టపోయి 244 పరుగులు చేసింది. బ్యాట్స్‌మెన్‌లు జ్యోతిసాయికృష్ణ(113 బాల్స్, 88 రన్స్, 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), సందీప్(101 బాల్స్, 69 రన్స్, 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో రాణించారు. ప్రకాశం బౌలర్ వేణు 5 వికెట్లు తీశాడు రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు 45.4 ఓవర్లకు 194 పరుగులు చేసి ఆలౌటయింది. బ్యాట్స్‌మెన్ పవన్‌కుమార్ 50 రన్స్ చేశాడు. కృష్ణా జట్టు బౌలర్లు సందీప్ మూడు, కౌశిక్ రెండు వికెట్లు తీశారు.

బీజేపీకి అధికారమే పరమావధి

సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బీజేపీ ప్రజాసేవకు పాటుపడే పార్టీ కాదని, అధికార హస్తగతమే దాని పరమావధి అని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య అన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం మీట్ ది ప్రెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేల మధ్య చీలిక తీసుకువచ్చి, ఆ రాష్ట్రాలను హస్తగతం చేసుకుంటోందని విమర్శించారు. ప్రాంతీయ పార్టీలు ఏకతాటిపైకి వస్తే బీజేపీని గద్దె దింపొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. గోద్రా ఘటన అనంతరం సామూహిక అత్యాచారానికి గురైన బిల్కిస్ బానో న్యాయపోరాట ఫలితంగా శిక్షలు పడిన నిందితులను మోదీ ప్రభుత్వం ఆగస్టు 15న విడుదల చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటమేనని దీపాంకర్ విమర్శించారు. ప్రధాని మోదీ దేశాన్ని అదాని, అంబానీలకు దోచి పెడుతున్నారన్నారు. అనంతరం ఆయన్ను ఘనంగా సత్కరించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నిమ్మరాజు చలపతి రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐజేయూ ఉపాధ్యక్షుడు అంబటి ఆంజనేయులు, సీనియర్ జర్నలిస్టు ఎస్‌కే బాబు, జయరాజ్ పాల్గొన్నారు.

రేపు ఖో–ఖో జట్ల ఎంపిక పోటీలు

గుడివాడ టౌన్: స్థానిక ఎస్‌పీఎస్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఈనెల 29న కృష్ణాజిల్లా ఖో–ఖో సంఘం ఆధ్వర్యంలో అండర్–14 సబ్ జూనియర్ వన్‌డే టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఖో–ఖో సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి మడకా ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడల్లో పాల్గొనదలచిన వారు తమ ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం ఉదయం 10 గంటలకు అందజేయాలన్నారు. బాలబాలికలకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని వయస్సు, బరువు, ఎత్తు మొత్తం 215 పాయింట్ల లోపు ఉండాలని తెలిపారు. డిసెంబర్ 31, 2022 నాటికి 14 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. ఈ పోటీలలో ఎంపికైన వారు సెప్టెంబర్ 26 నుంచి 28 వరకు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు పూర్తి వివరాలకు 98482 45468ను సంప్రదించవలసిందిగా కోరారు.



'మహిళ మగవారికన్నా బలహీనమైనది. ఆమె మనసు బహు సున్నితం. రకరకాల భావోద్వేగాలలో ఆమె స్థిరంగా ఉండలేదు...' ఇలాంటి స్టేట్‌మెంట్లను ఏళ్లుగా వింటున్నాం. ఇప్పుడు స్త్రీ తనేం తక్కువ కాదు అని నిరూపించుకోవడానికి ప్రయత్నం చేస్తోంది. శక్తిని పుంజుకుంటోంది. ఆ శక్తి ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో నుంచి పుట్టుకొచ్చింది.

బలపడుతున్న శక్తి


బాంబ్ స్క్వాడ్‌లో ఉక్రెయిన్ మహిళలు

సమస్య వచ్చినప్పుడే సమర్థత స్థాయి ఏంటో అర్థమవుతుంది. దీనికి సరైన అర్థంలా ప్రపంచానికి కొత్తగా పరిచయం అవుతోంది ఉక్రెయిన్ మహిళ. మందుపాతర నిర్మూలనలో శిక్షణ పొందుతున్న మహిళల సంఖ్య అక్కడ రోజురోజుకూ పెరుగుతోంది. కొన్నేళ్లక్రితం వరకు ఈ రంగంలో మహిళలకు అవకాశాలు ఇవ్వడానికి అక్కడి ప్రభుత్వం వెనకంజ వేసింది. కానీ, యుద్ధం తర్వాత మహిళల్లో వచ్చిన మార్పులతో స్త్రీ శక్తి బలపడుతోంది.

ఎలా పుట్టిందంటే..

భయం లేకుండా ముందుకు వచ్చే మహిళలకు రెండేళ్ల క్రితమే ఈ రంగంలోకి వచ్చి, ప్రేరణగా నిలుస్తోంది హన్నా అనే 34 ఏళ్ల మహిళ. దీంతో ఇక మహిళలు చేయలేరు అనుకున్న మరో 450 రకాల ఉద్యోగాలలో నిషేధాన్ని తొలగించి అక్కడి ప్రభుత్వం మహిళలకు ఆహ్వానం పలికింది. భయం నుంచి భరోసా వైపుగా కదులుతున్న మహిళ మార్గం మరింతగా శక్తిమంతం అవుతోంది.

ఉత్తర ఉక్రేనియన్‌లోని చెర్నిహివ్‌ను చూస్తే చాలు ఐదు నెలల క్రితం జరిగిన యుద్ధం చేసిన నాశనం ఎలా ఉంటుందో చూడచ్చు. శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లు, దెబ్బతిన్న పెద్ద పెద్ద బిల్డింగులతో రోడ్లు మూసుకుపోయి ఉంటాయి. 'ఇక్కడ పేలని మందుపాతరలు ఉన్నాయి' అని సూచించే బోర్డ్ ఉన్నచోట 'మందుపాతరల వల్ల కలిగే నష్టాలు, వాటిని ఎలా గుర్తించాలో, దూరంగా ఎలా ఉండాలో' హన్నా తన చుట్టూ ఉన్న వారికి వివరిస్తుంటుంది. మందుపాతర నిర్మూలనలో శిక్షణ పొందుతున్న మహిళలకు ఆమె ప్రేరణగా నిలుస్తోంది. హన్నా రెండేళ్ల క్రితం మందుపాతరలను తొలగించే ఫౌండేషన్‌లో చేరింది. కిందటి ఫిబ్రవరిలో రష్యా ఉక్రెయిన్‌పై దాడికి దిగినప్పుడు ఆమె నార్త్ ఉక్రెయిన్‌వైపుగా వెళ్లింది. యుద్ధ నాశనం తర్వాత మందుపాతరల నుండి నగరాలను, పట్టణాలను సురక్షితంగా మార్చడానికి చెర్నిహివ్ పనిచేస్తోంది.

ఏం చేస్తోందంటే...

తూర్పు ఉక్రెయిన్‌లో 2014 జరిగిన అలజడుల కారణంగా మహిళలు అధిక సంఖ్యలో కొత్త పాత్రలను పోషించడంతో రక్షణ, భద్రతా రంగాలలో మార్పులు వేగవంతం అవడం కొంతకాలంగా కొనసాగుతోంది. మొన్నటి వరకు స్త్రీలు సమాజంలో పోరాట పాత్రల నుండి నిషేధించబడ్డారు. ఇప్పటికీ పురుషులతో సమానమైన హోదా, ప్రయోజనాలు, గుర్తింపు లేకుండా పోరాటంలో పాల్గొంటూనే ఉన్నారు.

ఎంతోకాలంగా ఉన్న మూస పద్ధతులను ఎదుర్కొనేందుకు యుద్ధంలో ఒక శక్తిగా మారారు అక్కడి మహిళలు. పురుషులు ఇప్పటికే సైన్యంలో మెజారిటీ సంఖ్యలో యోధులుగా ఉండటంతో, మహిళలు తమ కుటుంబాలు చూసుకోవడంతోపాటు వ్యాపారాలను నడుపుతున్నారు. దీంతో అన్ని రంగాల్లో మహిళ స్థానం మరింతగా శక్తిని పుంజుకుంటోందని స్పష్టం అవుతుంది. ఉక్రేయిన్ సామాజిక శాస్త్రవేత్త అన్నా క్విట్ మాట్లాడుతూ –'సాధారణంగా మహిళలలో అవగాహన పితృస్వామ్యంగా ఉంటుంది. ఈ యేడాది పెరిగిన యుద్ధంతో ఎదుర్కోవడానికి మహిళల భాగస్వామ్యం పెరిగింది' అని వివరించడం చూస్తుంటే సమస్య మహిళను సమర్థవంతంగా ప్రపంచానికి చూపడానికే అనేది స్పష్టం అవుతోంది.

ప్రపంచం చూపు తనవైపు

నిజానికి సైన్యం, యుద్ధం మహిళల స్థలం కాదు. ఇది మన సమాజంలో ఎప్పటి నుంచో ఉన్న మాటే. కానీ, నేడు అన్నిదేశాలలో మహిళలకు సాయుధ దళాలలో పురుషులతో సమానమైన చట్టపరమైన హోదా ఇచ్చింది. ఈ మార్పు మరిన్ని కొత్త మార్పులకు, అవకాశాలకు మార్గం విస్తృతం చేసింది. ఫలితంగా ఉక్రెయిన్‌లో మహిళలకు నిషేధంలో ఉన్న రంగాలను గుర్తించి, అక్కడి చట్టాలను పక్కన పెట్టి 450 రక్షణ, భద్రతాపరమైన వృత్తులలో దేనిలోనైనా మహిళలు చేరచ్చు అని ఆహ్వానం పలికింది. వీటిలో మందుపాతర తొలగింపుతో పాటు ట్రెక్కింగ్, వెల్డింగ్, అగ్నిమాపక, భద్రత, రక్షణ ఉద్యోగాలు ఉన్నాయి. ఇప్పుడు 'ఉక్రెయిన్ దేశ సాయుధ దళాలలో 50,000 మందికి పైగా మహిళలు ఉన్నారని, యుద్ధం మొదలైననాటి నుంచి వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంద'ని అక్కడి రక్షణ శాఖ వెల్లడించింది.

అయినప్పటికీ కీలక నిర్ణయాధికారులు, మెజారిటీ యోధులు పెరుగుతున్న మహిళల సంఖ్య స్పష్టంగా చెప్పడం లేదనేది నిపుణులు చెబుతున్న మాట. నిజానికి మహిళలు తమకు ఏ మాత్రం గుర్తింపులేకున్నా కీలకమైన పనులు చాలా చేస్తారు. రకరకాల సంఘర్షణల్లో ఉన్న సమాజాలను నిలబెట్టే అన్ని విషయాల్లోనూ స్త్రీలు తమ సమర్థతను చూపుతారని ఉక్రెయిన్ మహిళ యుద్ధరంగాన్ని ఎదుర్కోవడానికి సిద్ధం అవుతుండటం స్పష్టం చేస్తోంది.

వైరల్

'ఉప్పు' ఏ భాషలో అయినా ఉప్పగానే ఉంటుందని చమత్కరించారు కవి. దోశ ఏ భాష వారికైనా ఎవర్‌గ్రీన్ ఫేవరెట్ అవుతుందని మరోసారి నిరూపణ అయింది. 'తినడం సరే, చేయడం ఎలా?' అనే డచ్ కోడలి డౌటు తీర్చడానికి 'ఇలా చేయాలి తల్లీ' అంటూ చేసి చూపించింది భారతీయ అత్తయ్య. ఈ వీడియో వైరల్ అయింది...





మనసు దోశేసింది!

ప్రాడక్ట్ మేనేజర్ ప్రభు విష ఇన్‌స్టాగ్రామ్ పేజీలోకి వెళితే 'వెడ్డింగ్' పేరుతో కనిపించే ఫొటోలు అబ్బురపరుస్తాయి. ప్రభు ఒక డచ్ యువతిని పెళ్లి చేసుకున్నాడు. వివాహానికి సరిహద్దులతో పనిలేదని ఈ చూడముచ్చటైన జంట చెప్పకనే చెబుతుంది.

పన్నెన్‌కోయెకన్, ప్రొఫెటెజ్, బమి గోరెంగ్, స్టాంపాట్, హట్స్‌పాట్, సాటె, యాపిల్ టార్ట్... మొదలైన డచ్ అగ్రగామి వంటల రుచులను ప్రభుకు చూపించింది అతడి భార్య.

ఆ వంటకాలు తింటూనే...

'మనమేమైనా తక్కువ తిన్నామా!' అనుకున్నాడు ప్రభు.

ఒక ఫైన్‌మార్నింగ్ అమ్మ చేసిన దోశ రుచి చూపించాడు.

అంతే... ఆ అమ్మాయి దోశ రుచికి ఫిదా అయిపోయింది.

'దోశ చేయడం నేర్చుకోవాలి' అని మహా గట్టిగా డిసైడై పోయింది.

నేర్పించమని అత్తగారిని గారంగా అడిగింది.

'ఇలా చేయాలి తల్లీ' అంటూ అత్తగారు ఆప్యాయంగా కోడలికి నేర్పించింది. ఈ వీడియోను సరదాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు.

లైక్‌లు, కామెంట్స్ పోటెత్తాయి.

రోజుల వ్యవధిలోనే ఈ వండర్‌ఫుల్ వీడియో 6.4 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

'ఆత్మీయుల హస్తాల మీదుగా ఇష్టమైన వంటకాలను ఆరగించడం కొత్త అనుభూతిని ఇస్తుంది. దీన్ని ఎక్స్‌ప్లెయిన్ చేయడం కంటే ఎక్స్‌ప్లోర్ చేయడమే సబబు. దక్షిణ భారతానికి సంబంధించి నోరూరించే వంటకాలు ఎన్నో ఉన్నాయి. అవి నెక్స్‌ట్‌రీల్‌లో' అని రాశాడు ప్రభు.

ముచ్చటైన అత్తాకోడళ్లకు సంబంధించిన ఈ వీడియో గురించి వినిపించిన, కనిపించిన కామెంట్స్ కొన్ని... 'అబ్బా! ఎంత ఆకలిగా ఉందో. ఇప్పటికిప్పుడు వేడి వేడి దోశ తినాలని ఉంది'

'దోశ సరిహద్దులెరుగదు'

'నేర్చుకోవడమే కాదు తల్లీ, దోశను మీ దేశంలో ప్రమోట్ చేయాలి'

'కల్చర్ మిక్స్. ఐ లైక్ ఇట్'

'వీరి అనుబంధం దోశలాగే చూడముచ్చటగా ఉంది'

'గుడ్ ఫుడ్. గుడ్ లైఫ్'

ఈ వీడియో నేపథ్యంలో రకరకాల ప్రాంతాలలో, రకరకాల వంటకాల గురించి నెటిజనులలో నోరూరించే చర్చ నడిచింది. వంటకాల రుచులను ఒకరికొకరు అక్షరాలలో ఇచ్చిపుచ్చుకున్నారు.

ఒక చిన్న వీడియో ఎంత పనిచేసింది. దోశా మజాకానా మరి!

బ్యూటిప్స్

ఇంట్లోనే ఈజీగా... నైట్ క్రీమ్

సహజ సిద్ధమైన పదార్థాలతో చేసిన క్రీములు చర్మాన్ని ఆరోగ్యంగాను అందంగా ఉంచుతాయి. మరి మనకు నిత్యం అందుబాటులో ఉండే అలోవెరా జెల్‌తో నైట్ క్రీమ్ ఎలా చేసుకోవాలో చూద్దాం....



- గ్రీన్ టీ శాచెట్ ఒకటి తీసుకుని నీటిలో వేయాలి. దీనిలో రెండు టీస్పూన్ల కాఫీ పొడి వేసి మరిగించాలి. ఈ మిశ్రమం దగ్గర పడిన తర్వాత దించేసి.. రెండు విటమిన్ ఈ క్యాప్సూల్స్‌ని కట్ చేసి అందులో కలపాలి. దీనిలోనే రెండు టీస్పూన్ల తాజా అలోవెరా జెల్ వేసి చక్కగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఎయిర్‌టైట్ కంటైనర్‌లో నిల్వచేసుకోవాలి. రోజూ రాత్రి పడుకునే ముందు ముఖాన్ని శుభ్రంగా కడిగి, తడిలేకుండా తుడుచుకుని ఈ క్రీమ్‌ను అప్లైచేసి ఐదునిమిషాలు మర్దన చేసి పడుకోవాలి. ఉదయాన్నే నీటితో కడిగేయాలి.
- జిడ్డు చర్మం కలిగిన వారు క్రీమ్ తయారీలో గ్రీన్ టీకి బదులు టీ ట్రీ ఆయిల్‌ను వాడుకుంటే మంచిది.
- ఈ క్రీమ్‌ను రోజూ పడుకునే ముందు ముఖానికి రాసుకోవడం వల్ల కాలుష్యం, ఎండవేడికి చర్మం పాడకుండా ఉంటుంది.
- అలోవెరా జెల్ చర్మ కణాలను లోతుగా శుభ్రం చేస్తే, కాఫీ పొడి నల్లటి మచ్చలను తొలగిస్తుంది.
- గ్రీన్ టీ మొటిమలను తగ్గిస్తుంది. విటమిన్ ఈ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి చర్మాన్ని మృదువుగా, కాంతిమంతంగా మారుస్తుంది.

హెల్త్



రక్తం అందక ఎముక కణజాలం చచ్చుబడిపోయే కండిషన్

ఎవాస్క్యులార్ నెక్రోసిస్!

ఏదైనా కారణాల వల్ల ఎముక కణజాలానికీ అందక అది చనిపోవడాన్ని వైద్య పరిభాషలో 'ఎవాస్క్యులార్ నెక్రోసిస్' అంటారు. దీన్నే 'ఆస్టియోనెక్రోసిస్' అని కూడా అంటారు. ఇటీవల ప్రపంచాన్ని భయపెట్టిన కోవిడ్... దేహంలోని ఆ భాగం, ఈ భాగం అనకుండా... ప్రతి అవయవం పైనా దుష్ప్రభావం చూపింది. అలాగే ఎముక పైన కూడా. కాకపోతే కాస్త భిన్నంగా! కరోనా సోకిన చాలామందిలో రక్తం చిన్న చిన్న గడ్డలుగా (క్లాట్స్‌గా) పేరుకుపోతున్న విషయం తెలిసిందే. అలాంటి క్లాట్స్ కారణంగా కొత్తగా ఇప్పుడు ఎముకకు రక్తం అందక 'ఎవాస్క్యులార్ నెక్రోసిస్' వస్తోంది.

ఎముకలకు కూడా రక్తం ద్వారా పోషకాలు అందాలి. మన దేహంలోని ఏ రక్తనాళంలోనైనా రక్తం గడ్డకట్టినట్లుగా అయి, రక్తపు ఉండ (క్లాట్) ఏర్పడటాన్ని 'ఎంబోలిజమ్' అంటారు. ఇలా చిన్న చిన్న రక్తపు ఉండలు ఏర్పడితే అలాంటి కండిషన్‌ను 'మైక్రో-ఎంబోలిజమ్'గా పేర్కొంటారు. ఇలా ఎముకకు రక్తాన్ని అందించే ధమనిలో క్లాట్స్ ఏర్పడ్డాయనుకోండి... అప్పుడు ఆ ధమనిలో ప్రవాహం ఆగిపోతుంది. ఫలితంగా... అది తొడ ఎముక కానీ లేదా దేహంలోని మరే భాగంలోని ఎముక కానీ... ఆ ఎముక కణజాలానికి రక్తం అందక 'ఎవాస్క్యులార్ నెక్రోసిస్' కండిషన్ ఏర్పడుతుంది.

కోవిడ్‌తో ఎవాస్క్యులార్ నెక్రోసిస్ ముప్పు ఎందుకు?

కోవిడ్‌తో బాధపడుతున్న అనేక మందికి వారు త్వరగా కోలుకునేందుకు స్టెరాయిడ్‌తో వైద్యం చేశారు. ఈ సమయంలో స్టెరాయిడ్‌ను విచ్చలవిడిగా వాడటం వల్ల ఎముకలు గుల్లబారాయి. దాంతో ఈ మధ్య ఈ కేసులు ఎక్కువగా వస్తున్నాయి. పైగా ఇది 30 – 50 ఏళ్ల వ్యక్తుల్లో ఎక్కువగా కనబడే కండిషన్ కావడంతో ఆ వయసు వారిలో మరింత ఎక్కువగా కనిపిస్తోంది.

లక్షణాలు: ● చాలామందిలో తొలిదశలో ఎలాంటి లక్షణాలూ కనిపించక పోవచ్చు ● పరిస్థితి తీవ్రమవుతున్న కొద్దీ కీళ్లపై ఏమాత్రం ఎక్కువ బరువు మోపినా అవి చాలా నొప్పిగా అనిపిస్తాయి ● లేచినప్పుడు, కూర్చున్నప్పుడు పొత్తికడుపు కింది భాగంలో తీవ్రమైన నొప్పి రావచ్చు ● కాస్త పక్కకు ఒరగడం లేదా ఒరిగిన వారు పైకి లేవడం వల్ల కూడా భరించలేనంత నొప్పి వస్తుంది. ఈ నొప్పులన్నీ కొద్దికొద్దిగా (మైల్డ్‌గా) మొదలై... క్రమంగా తీవ్రతరం (సివియర్) అవుతాయి.

కొన్ని కారణాలు: ● ఎముకల సమస్యల చికిత్స కోసం వాడే 'బైస్ఫాస్ఫోనేట్' మందులను చాలాకాలం పాటు తీసుకోవడం వల్ల ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది. మరీ ముఖ్యంగా దవడ ఎముక 'ఆస్టియోనెక్రోసిస్'కు గురికావచ్చన్నది నిపుణుల మాట ● రేడియేషన్ చికిత్స లాంటి కొన్ని చికిత్స ప్రక్రియలు కూడా ఎముకల్ని బలహీనపరచవచ్చు.

నొప్పులు ఎక్కడెక్కడ? ● తుంటి భాగంలో ● పిరుదుల్లోని ఎముకల్లో ● తొడల్లో / తొడ ఎముకల్లో ● భుజాల్లో, చేతుల్లో ● మోకాళ్లో, పాదాల్లో అన్నిటికంటే ముఖ్యంగా తొడ ఎముక, మోకాలి కీలు ఎముకలు, పొత్తికడుపు కింద ప్రైవేట్ పార్ట్స్ ఉండే ప్రాంతాల్లో నొప్పి రావడం ఎక్కువ.

నివారణ: ● ఆల్కహాల్ ఎముకలను గుల్లబార్చి ఈ కండిషన్‌ను పెంచుతుంది. కాబట్టి ఆల్కహాల్ పూర్తిగా మానేయాలి. ● స్టెరాయిడ్స్ వాడకాన్ని నివారించాలి. తప్పనప్పుడు డాక్టర్ పేర్కొన్న మోతాదుల్లో మాత్రమే తీసుకోవాలి. స్టెరాయిడ్స్ వాడినప్పుడు రక్తంలో కొవ్వులు (లిపిడ్స్) పెరిగే అవకాశం ఉంది. రక్తప్రవాహంలో ఇవి ఉన్నప్పుడు క్రమంగా రక్తం అక్కడ ఆగిపోతూ, రక్తపు ఉండలు (క్లాట్స్) ఏర్పడటం/పెరగడం, అవి ధమనిలోని రక్తప్రవాహాన్ని నిలిపివేసినందున (బ్లాక్ చేసినందున) ఆ చివరన ఉన్న భాగాలకు రక్తం అందక చచ్చుబడిపోతాయి. ఇటీవల కరోనా బాధితుల్లో ఈ అంశమే ఈ కేసులను పెంచిందనేది నిపుణుల అభిప్రాయం ● కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్న / కొవ్వులతో కూడిన ఆహారాన్ని బాగా తగ్గించడం ● తేలికపాటి వ్యాయామాలతో. (నిజానికి చాలా కీళ్లకు నేరుగా కాకుండా, వ్యాయామం వల్లనే పోషకాలు అందుతాయి. అందుకే దేహానికి ఎక్కువ శ్రమకలగనివ్వని తేలికపాటి వ్యాయామాలతో మంచి ఫలితం ఉంటుంది.

నిర్ధారణ : ● ఎముకలు, కీళ్లనొప్పితో డాక్టర్ దగ్గరికి వెళ్లినప్పుడు వారు కీళ్ల భాగాల్ని నొక్కి పరీక్షిస్తారు. ఇలా చేయడం వల్ల ఆ భాగాల్లో చిన్న నొప్పికే విలవిలలాడిపోవడం, ఆ భాగాలు ఎర్రబారడం (టెండర్‌నెస్) వంటివి ఈ భౌతిక పరీక్షలో తెలుస్తాయి ● ఎక్స్-రే వంటి పరీక్షలతో ఎముకల్లో వచ్చిన మార్పులు కనిపిస్తాయి. అయితే తొలిదశల్లో ఎక్స్-రే పరీక్షతో సమస్య అంతగా తెలియకపోవచ్చు ● ఎమ్మారై, సీటీ స్కాన్‌తో నిశితమైన పరిశీలనకు అవకాశం ఉండటం వల్ల, చిన్న చిన్న మార్పులను సైతం పసిగట్టడం, తొలిదశల్లో సైతం ఎముకల్లో వచ్చిన మార్పులు చూడటం సాధ్యమైనందున ఎవాస్క్యులార్ నెక్రోసిస్‌ను తొలిదశలో సైతం తెలుసుకోవచ్చు.

ఉపశమనం కోసం
విశ్రాంతి తీసుకోవడం (రెస్ట్): విశ్రాంతిగా ఉండటం వల్ల మన దేహభాగాల్లో పెద్దగా కదలికలు లేక హాయిగా ఉంటుంది.

చికిత్స : ● ఎన్ఎస్ఏఐడీ (నాన్ స్టెరాయిడల్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్) వంటి నొప్పినివారణ మందులు వాడటం ● ఆస్టియోపోరోసిస్ డ్రగ్స్‌తో ఎముకలు మరింత గుల్లబారకుండా... నెక్రోసిస్ జరిగే వేగాన్ని మందగింపజేయవచ్చు. (అయితే ఫలితాలు ఓ మోస్తరుగా మాత్రమే కనిపిస్తాయనేది కొందరు నిపుణుల మాట) ● రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు తగ్గించే మాత్రలు వాడటం ● ధమనులు మరింత వెడల్పు అయ్యేలా, రక్తనాళాలను విప్పార్చే మందులు వాడటం. ఉదాహరణకు ఐలోప్రోస్ట్ (వెంటావిస్) వంటి మందులు ఇందుకు దోహదపడతాయి. అయితే దీనిపై ఇంకా అధ్యయనాలు కొనసాగుతున్నాయి ● రక్తాన్ని పలుచబార్చే మందులు (బ్లడ్ థిన్నర్స్) అంటే వార్‌ఫేరిన్ (జాంటోవెన్) వంటి వాడటం ద్వారా ఎముక కణజాలాలతో పాటు రక్తం అన్ని కణజాలాలకు సాఫీగా అందేలా చూడటం.

శస్త్రచికిత్స : చాలా సందర్భాల్లో సమస్య బాగా ముదిరి, లక్షణాలు తీవ్రతరం అయినప్పుడుగానీ ఎవాస్క్యులార్ నెక్రోసిస్ బయటపడదు. అందుకే అలాంటి సమయాల్లో చివరి ప్రత్యామ్నాయంగా శస్త్రచికిత్సతో సమస్యను పరిష్కరించవచ్చు. ఇందులోనూ కోర్-డికంప్రెషన్, బోన్ రీషేపింగ్, బోన్ ట్రాన్స్‌ప్లాంట్ లాంటి అనేక ప్రక్రియలు ఉంటాయి. బాధితుల అవసరాలను బట్టి ఆయా చికిత్సప్రక్రియలను అనుసరించాల్సి ఉంటుంది.

రీ-జనరేటివ్ చికిత్స: ఎముక మళ్లీ పెరిగేలా చేసే 'బోన్ మ్యారో ఆస్పిరేట్ అండ్ కాన్సంట్రేషన్' వంటి సరికొత్త ప్రక్రియలూ అందుబాటులోకి రానున్నాయి. ఇందులో శస్త్రచికిత్స సమయంలో తుంటి ఎముకలోని చచ్చుబడిన భాగాలను తొలగించే సమయంలో ఆయా భాగాల్లో మూలకణాలు (స్టెమ్‌సెల్స్) ప్రవేశపెట్టడం ద్వారా మళ్లీ కొత్త ఎముక పెరిగేలా చేయవచ్చు. దీనిపై ఇంకా అధ్యయనాలు కొనసాగుతున్నాయి.



- డాక్టర్ మనోజ్ కుమార్ గుడ్లూరు, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్

థైరాయిడ్ క్యాన్సర్ గురించి తెలుసుకోండి!

మెడ కిందిభాగంలో సీతాకోకచిలుక ఆకారంలో ఉండే థైరాయిడ్ గ్రంథి థైరాక్సిన్ అనే హార్మోన్ విడుదల చేస్తుంది. హార్మోన్లు విడుదల చేసే గ్రంథుల్లో ఒక పెద్ద గ్రంథి అయిన థైరాయిడ్ మన జీవ ప్రక్రియలన్నింటినీ నియంత్రిస్తుంది. అందుకే బాగా బరువు పెరిగినా, తగ్గినా, జుట్టు ఎక్కువగా రాలినా, అవాంఛిత రోమాలు వచ్చినా, గుండె దడ, నెలసరి సరిగ్గా రాకపోవడం, కళ్లు బయటకు వచ్చినట్టు ఉండటం, మానసిక స్థితిలో అనేక మార్పులు (మూడ్ డిజార్డర్స్) ఇలాంటి లక్షణాలు కనిపిస్తే థైరాయిడ్ హార్మోన్‌లో హెచ్చుతగ్గులను తెలిపే టీ3, టీ4, టీఎస్‌హెచ్ పరీక్షలను చేయించుకోవడం తప్పనిసరి.

థైరాయిడ్ గ్రంథి మీద గడ్డ ఏర్పడి, అది అపరిమితంగా పెరిగిపోవడమే థైరాయిడ్ క్యాన్సర్. చాలామందిలో వయసు పెరిగేకొద్ది కనిపించే ఈ నాడ్యూల్స్ (కణుతులు) 95 శాతం వరకు క్యాన్సర్‌కు సంబంధించినవి కావు.

జెనెటిక్ మ్యూటేషన్స్, ఏవైనా కారణాల వల్ల ఎక్కువగా రేడియేషన్‌కు గురవడం, న్యూక్లియర్ పవర్ ప్లాంట్స్‌కు బాగా దగ్గరలో ఉండటం, ఫ్యామిలీ హిస్టరీలో గాయిటర్ (థైరాయిడ్ గ్రంథి వాపు) సమస్య వంటి సమస్యలు థైరాయిడ్ క్యాన్సర్‌కు కొంతవరకు కారణం కావచ్చు. ఈ క్యాన్సర్‌ను ముందుగా తెలుసుకుంటే పూర్తిగా నయం చేయవచ్చు.



ఆసియా దేశాలలో స్త్రీలలో ఎక్కువగా కనిపించే ఈ క్యాన్సర్‌లో... పాపిలరీ థైరాయిడ్ క్యాన్సర్ అనేది ఒక రకం. దాదాపు ఈ తరహా క్యాన్సర్‌లలో 80% వరకు ఇదే ఉంటుంది. ఫాలిక్యులార్ థైరాయిడ్ క్యాన్సర్, మెడ్యులరీ థైరాయిడ్ క్యాన్సర్, ఎనాప్లాస్టిక్ థైరాయిడ్ క్యాన్సర్ (ఈ క్యాన్సర్ చాలా అరుదు, బాగా తీవ్రమైనది కూడా), థైరాయిడ్ లింఫోమా (ఇది కూడా అరుదు) అనే ఐదు రకాలుగా వ్యక్తమవుతుంది.

మన దేశంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ తీరప్రాంతాల్లో నివసించేవారిలో పాపిలరీ క్యాన్సర్ ఎక్కువ. పిల్లలు రేడియేషన్‌కు ఎక్కువగా గురయితే ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదం చాలా ఎక్కువ.

మెడ భాగంలో గడ్డ కనిపించినా, గొంతులో మార్పు, బొంగురుపోయినట్లు ఉండటం, మింగడం కష్టంగా ఉండటం, మెడలోనూ, గొంతులో నొప్పి, శ్వాస కష్టంగా ఉండటం, లింఫ్ నాళాల్లో నొప్పి, వాపు లాంటి లక్షణాలను అస్సలు అశ్రద్ధ చేయకూడదు. ఈ లక్షణాల్లో ఏదైనా కనిపించినప్పుడు అల్ట్రాసౌండ్ సహాయంతో చేసే నీడిల్ బయాప్సీ వంటి పరీక్షలు చేసి క్యాన్సర్ ఉన్నదా లేదా అని నిర్ధారణ చేస్తారు. ఇంకా అవసరాన్ని బట్టి న్యూక్లియర్ స్కాన్, సీటీ స్కాన్, ఎమ్మారై, థైరాయిడ్ ఇమేజింగ్ వంటి పరీక్షలు కూడా చేసి క్యాన్సర్ ఏ దశలో ఉంది, ఎంతవరకు వ్యాప్తి చెందింది అనే అంశాలు నిర్ధారణ చేసుకుని, చికిత్స మొదలుపెడతారు.

థైరాయిడ్ క్యాన్సర్ టైపు, స్టేజ్‌లను బట్టి చికిత్స చేసే పద్ధతులు ఉంటాయి. అవసరాన్ని బట్టి గడ్డవరకే తీసివేయడం లేక మొత్తం థైరాయిడ్ గ్రంథిని తీసేయడం (థైరాయిడెక్టమీ) చేసి, రేడియో యాక్టివ్ అయోడిన్, హార్మోన్ ట్రీట్‌మెంట్ బయటి నుంచి రేడియేషన్ ఇవ్వడం వంటివి చేస్తారు. మెడ ముందు చిన్నవిగా ఉన్న థైరాయిడ్ గడ్డలను ఇప్పుడు కీహోల్ సర్జరీ ద్వారా కూడా తీసేయడం జరుగుతోంది. మెడ ముందు భాగం నుంచి చిన్న కోతతో చేసే ఈ సర్జరీకి అనుభవజ్ఞులైన సర్జన్స్ చాల ముఖ్యం. లేదంటే మాట పడిపోవడం, గాలిపీల్చడం కష్టంగా ఉండటం, చుట్టూ ఉన్న నరాలు దెబ్బతినడం, పారాథైరాయిడ్ గ్రంథి దెబ్బతిని క్యాల్షియమ్ లెవల్స్ పడిపోవడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. బయటి నుంచి ఇచ్చే రేడియేషన్ థెరపీతో పాటు, రేడియో యాక్టివ్ అయోడిన్ థెరపీలో రేడియో యాక్టివ్ అయోడిన్‌ను క్యాప్సూల్ రూపంలో లేదా లిక్విడ్ రూపంలో మిగింపజేస్తారు. సర్జరీ తర్వాత థైరాయిడ్ గ్రంథిలో ఉండే క్యాన్సర్ సెల్స్‌పై పనిచేసే ఈ చికిత్స ద్వారా వికారం, కళ్లు-గొంతు ఎడిపోయినట్లు ఉండటం, వాసన, రుచి తెలియకపోవడం, ఇంకా థైరాయిడ్ క్యాన్సర్ కణాలు ఉన్నభాగాలలో నొప్పి వంటి సమస్యలు తలెత్తవచ్చు. సాధారణంగా ఈ క్యాన్సర్‌కు ఇంకే చికిత్సలూ పనిచేయనప్పుడు కీమోథెరపీ ఇస్తారు.

శస్త్రచికిత్స తర్వాత థైరాయిడ్ హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీని జీవితాంతం వాడాలి. మొదటి కొన్నినెలలు ఎక్కువగా ఇచ్చి థైరాయిడ్ హార్మోన్ లెవల్స్ బాగా పరిశీలించి సరైన మోతాదును నిర్ధారణ చేస్తారు.

సర్జరీ చేసి, చికిత్స ఇచ్చిన తర్వాత కూడా క్యాన్సర్ కణాలు ఎక్కడైనా మిగిలి ఉంటే తిరిగి శరీంలో ఎక్కడైనా క్యాన్సర్ రావచ్చు. కాబట్టి ఎప్పటికప్పుడు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండాలి. చాలావరకు థైరాయిడ్ క్యాన్సర్‌ను విజయవంతంగా చికిత్స చేస్తున్నప్పటికీ, చికిత్స ఎంతవరకు విజయవంతం అవుతుంది, తర్వాత వారి జీవితకాలం ఎంతవరకు ఉంటుంది అన్న విషయాలు ఈ కాన్సర్‌ను ఎంత ముందుగా గుర్తించారు, ఏ రకమైన క్యాన్సర్, ఆ క్యాన్సర్ ప్రవర్తన తీరు వంటి అంశాల మీద ఆధారపడి ఉంటుంది. అయితే ఈ క్యాన్సర్ సర్జరీ సున్నితమైనది కాబట్టి అనుభవం ఉన్న సర్జన్, మంచి సదుపాయాలు ఉన్న హాస్పిటల్‌కు వెళ్తే, సర్జరీ తర్వాత కనిపించే ఇబ్బందులు చాలావరకు తగ్గుతాయి.

రేడియేషన్‌కు, న్యూక్లియర్ పవర్ ప్లాంట్స్‌కు దూరంగా ఉండటం ద్వారా కొంతవరకు ఈ క్యాన్సర్‌ను నివారించవచ్చు. కానీ ఇది ఎందుకు వస్తుందో ఖచ్చితమైన కారణాలు తెలియవు. కాబట్టి లక్షణాలు కనిపించగానే స్పందించడం ముఖ్యం.

డా. సీహెచ్. మోహన వంశీ
చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్,
ఒమెగా హాస్పిటల్స్, హైదరాబాద్
ఫోన్ నంబరు 9849022121



స్పోర్ట్స్



డోపింగ్‌లో దొరికిన భారత డిస్కస్ త్రోయర్ నవ్‌జీత్ కౌర్

ఇటీవల బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌లో పోటీపడ్డ భారత మహిళా డిస్కస్ త్రోయర్ నవ్‌జీత్ కౌర్ ధిల్లాన్ డోపింగ్ పరీక్షలో విఫలమైంది. గత నెలలో ప్రపంచ చాంపియన్‌షిప్ కంటే ముందు ఆమె నుంచి సేకరించిన శాంపిల్స్‌లో నిషేధిత ఉత్ప్రేరకాల ఆనవాళ్లు ఉన్నాయని అథ్లెటిక్స్ ఇంటిగ్రిటీ యూనిట్ (ఏఐయూ) శనివారం ప్రకటించింది. పంజాబ్‌కు చెందిన 27 ఏళ్ల నవ్‌జీత్ 2018 గోల్డ్‌కోస్ట్ కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకం నెగ్గింది. బర్మింగ్‌హామ్ గేమ్స్‌లో మాత్రం ఆమె ఎనిమిదో స్థానంలో నిలిచింది. గత జూన్‌లో చెన్నైలో జరిగిన ఇంటర్ స్టేట్ చాంపియన్‌షిప్‌లో, కజకిస్తాన్‌లో జరిగిన కొసనోవ్ స్మారక మీట్‌లో నవ్‌జీత్ స్వర్ణ పతకాలు సాధించింది. నవ్‌జీత్‌పై నాలుగేళ్ల నిషేధం విధించే అవకాశముంది.

అఫ్గానిస్తాన్ అదరహో

శ్రీలంకపై 8 వికెట్లతో ఘన విజయం


ఫజల్ హఖ్ ఫారుఖీ

దుబాయ్: ఆసియా కప్ టి20 టోర్నీలో అఫ్గానిస్తాన్ సంచలన ప్రదర్శనతో శుభారంభం చేసింది. శనివారం జరిగిన గ్రూప్ 'బి' తొలి మ్యాచ్‌లో అఫ్గానిస్తాన్ ఎనిమిది వికెట్ల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది. సగం ఓవర్లలోనే అఫ్గానిస్తాన్ లక్ష్యాన్ని చేరుకోవడం విశేషం. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లంక 19.4 ఓవర్లలో 105 పరుగులకే కుప్పకూలింది. భానుక రాజపక్స (29 బంతుల్లో 38; 5 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఫజల్ హఖ్ ఫారుఖీ (3/11) చెలరేగడంతో ఒకదశలో 5 పరుగులకే తొలి 3 వికెట్లు కోల్పోయిన లంక ఆ తర్వాత కోలుకోలేకపోయింది. 75 పరుగుల వద్దే తొమ్మిదో వికెట్ పడ్డా... చివర్లో చమిక కరుణరత్నే (38 బంతుల్లో 31; 3 ఫోర్లు, 1 సిక్స్) పోరాటంతో స్కోరు 100 పరుగులు దాటగలిగింది. అనంతరం అఫ్గనిస్తాన్ 10.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 106 పరుగులు సాధించింది. రహ్మనుల్లా గుర్బాజ్ (18 బంతుల్లో 40; 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), హజ్రతుల్లా జజాయ్ (28 బంతుల్లో 37 నాటౌట్; 5 ఫోర్లు, 1 సిక్స్) తొలి వికెట్‌కు 37 బంతుల్లోనే 83 పరుగులు జోడించి గెలుపును సులువు చేశారు. మరో 59 బంతులు మిగిలి ఉండగానే అఫ్గానిస్తాన్ విజయాన్ని అందుకోగలిగింది.

ఇంగ్లండ్ ఘనవిజయం



మాంచెస్టర్: పేస్ బౌలర్లు ఓలీ రాబిన్సన్ (4/43), అండర్సన్ (3/30), స్టోక్స్ (2/30), బ్రాడ్ (1/24) అదరగొట్టడంతో... దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టెస్టులో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 85 పరుగుల ఆధిక్యంతో ఘనవిజయం సాధించింది. ఆట మూడో రోజు ఓవర్‌నైట్ స్కోరు 23/0తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా 85.1 ఓవర్లలో 179 పరుగులకే ఆలౌటై ఓడిపోయింది. పీటర్సన్ (42; 1 ఫోర్), డసెన్ (41; 5 ఫోర్లు) మినహా మిగతావారు విఫలమయ్యారు. ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసిన స్టోక్స్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. ఈ గెలుపుతో మూడు టెస్టుల సిరీస్‌ను ఇంగ్లండ్ 1-1తో సమం చేసింది.

ఎవరిదో పైచేయి!

ఆసియా కప్‌లో ఆసక్తికర సమరం ● నేడు పాకిస్తాన్‌తో భారత్ 'ఢీ'
జోరు మీదున్న రోహిత్ సేన ● ఆత్మవిశ్వాసంతో బాబర్ బృందం

రాత్రి గం.7:30 నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం

భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ అంటే అభిమానుల దృష్టిలో అదో పెద్ద సమరం. యుద్ధానికి ఏమాత్రం తక్కువ కాదన్నట్లుగా ఉండే వాతావరణం. ఎవరితో ఓడినా ఇక్కడ మాత్రం ఓడరాదనే కసి... నాటి ఆటగాళ్లు ఒకరిపై ఒకరు దూసుకుపోవడం, మాటల తూటాలు, టీవీ చానళ్లలో తీవ్ర చర్చ... ఇదంతా ఒకప్పటి మాట! గత కొంత కాలంగా చూస్తే ఆటగాళ్ల మధ్య స్నేహాలు, ప్రత్యేక పలకరింతలు, పరస్పర అభినందనలు, అవతలి జట్టు అభిమానులతో లెక్క లేనన్ని సెల్ఫీలు, ఆటోగ్రాఫ్‌లకు సిద్ధమైపోతూ ఈ పోరు తీవ్రత తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఇదంతా చూసి మ్యాచ్‌కు ప్రాధాన్యత లేదని అనుకోవద్దు. ఈ విషయంలో ఫ్యాన్స్ ఆసక్తిలో మాత్రం మార్పు రాలేదు. స్టేడియంలో అన్ని టికెట్లు 10 రోజుల ముందే అమ్ముడుపోయాయి. టోర్నీలో ఇతర మ్యాచ్‌లకు 400 దిర్హమ్‌లు (సుమారు రూ.8,700)కు అమ్ముడుపోయే టికెట్ ఈ మ్యాచ్ కోసం 6000 దిర్హమ్‌లు (సుమారు 1 లక్షా 30 వేలు) పలికింది. నాలుగు గంటల వినోదం అంటూ కొన్ని కార్పొరేట్ సంస్థలు భారత్ నుంచి దుబాయ్‌కు ప్రత్యేక విమానాల్లో ట్రిప్‌లు కూడా ఏర్పాటు చేశాయి. ఈ నేపథ్యంలో వారాంతంలో భారత్, పాక్ అభిమానులకు ఆనందం పంచనుంది.

దుబాయ్: ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగే అవకాశం లేకపోవడంతో ఇలా అరుదుగా తలపడుతుండటమే భారత్, పాక్ మధ్య మ్యాచ్‌పై ఆసక్తికి కారణమవుతోంది. గత ఏడాది ప్రపంచకప్‌లో అభిమానుల అంచనాలకు విరుద్ధంగా ఇదే వేదికపై పాకిస్తాన్ చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఓడింది. సుమారు పది నెలల విరామం తర్వాత ఇప్పుడు రెండు జట్లు మరోసారి తలపడబోతున్నాయి. స్వల్ప మార్పులు మినహా దాదాపు ఆ ఆటగాళ్లే మరోసారి బరిలోకి దిగబోతున్నారు. ఈసారి టీమిండియా పైచేయి సాధిస్తుందా లేక పాక్ ఫలితాన్ని పునరావృతం చేస్తుందా చూడాలి.



కోహ్లిపైనే దృష్టి...

టి20ల్లో గత కొంత కాలంగా భారత్ ఫామ్ చూస్తే తుది జట్టు విషయంలో పెద్దగా అనూహ్య మార్పులు జరిగే అవకాశం లేదు. అయితే విశ్రాంతి తర్వాత సీనియర్లు పునరాగమనం చేయడంతో ఇటీవల రాణించిన కుర్రాళ్లను కూడా తప్పనిసరిగా పక్కన పెట్టాల్సిన పరిస్థితి. ఓపెనర్లుగా రోహిత్, కేఎల్ రాహుల్ బరిలోకి దిగనుండగా, మూడో స్థానంలో కోహ్లి సత్తా చాటాల్సి ఉంది. రోహిత్ తనదైన శైలిలో చెలరేగితే పాక్‌కు కష్టాలు తప్పవు. ఇటీవల జింబాబ్వేతో వన్డేల్లో బరిలోకి దిగిన రాహుల్‌కు ఐపీఎల్ తర్వాత ఇదే తొలి టి20 మ్యాచ్. సుదీర్ఘ కాలంగా ఆశించిన స్కోర్లు చేయలేకపోతున్న కోహ్లి తన స్థాయికి తగిన ప్రదర్శన చేయాల్సి ఉంది. మిడిలార్డర్‌లో సూర్యకుమార్, పంత్, పాండ్యా దూకుడైన బ్యాటింగ్ భారత్‌కు అదనపు బలం. ఏడో స్థానంలో జడేజా కూడా సత్తా చాటితే తిరుగుండదు. గాయంతో బుమ్రా, హర్షల్ దూరం కావడంతో సీనియర్‌గా భువనేశ్వర్‌పై అదనపు భారం ఉంది. అర్ష్‌దీప్‌కు కూడా చోటు ఖాయం. లెగ్‌స్పిన్నర్ చహల్ ప్రత్యర్థిని కట్టి పడేయగలడు. రెండో స్పిన్నర్‌గా అశ్విన్, బిష్ణోయ్‌లలో ఒకరిని ఎంచుకోవాల్సి ఉండగా...పిచ్ పరిస్థితి బట్టి వీరిద్దరు కాకుండా మూడో పేసర్ అవేశ్‌కు కూడా చాన్స్ దక్కవచ్చు. ఎలా చూసినా పాకిస్తాన్‌తో పోలిస్తే మన జట్టు అన్ని రంగాల్లో పటిష్టంగా కనిపిస్తోంది.



వారిద్దరు మినహా...

పాకిస్తాన్ బ్యాటింగ్ భారం ప్రధానంగా ఇద్దరిపైనే ఆధారపడి ఉంది. కెప్టెన్ బాబర్ ఆజమ్, కీపర్ రిజ్వాన్ చాలా కాలంగా ఓపెనర్లుగా జట్టుకు మంచి విజయాలు అందించారు. గత ఏడాది కూడా భారత్‌పై విజయంలో వీరిద్దరు కీలక పాత్ర పోషించారు. అయితే 152 లక్ష్యంతోనే బరిలోకి దిగిన నాటి వ్యూహం ఈసారి పని చేయకపోవచ్చు. వీరిద్దరు కూడా విధ్వంసకర బ్యాటర్లు కాదు. సాధారణ స్ట్రయిక్‌రేట్‌తో మాత్రమే ఆడగలరు. మూడో స్థానంలో ఫఖర్ జమాన్ కాస్త దూకుడైన ప్లేయర్. ఆ తర్వాత వచ్చే ఆటగాళ్లు ఎవరూ అంతర్జాతీయ క్రికెట్‌లో పెద్దగా నిరూపించుకున్నది లేదు. ఆసిఫ్ అలీ, హైదర్ అలీ, ఖుష్‌దిల్, నవాజ్ ఏమాత్రం ప్రభావం చూపగలరో చెప్పలేం. షాహిన్ అఫ్రిది దూరం కావడం పాక్ బౌలింగ్‌ను బలహీనంగా మార్చింది. రవూఫ్‌తో పాటు నసీమ్ షా, హస్‌నైన్‌లపైనే జట్టు ఆధారపడుతోంది. ఉస్మాన్ ఖదీర్ రూపంలో రెగ్యులర్ స్పిన్నర్ టీమ్‌లో ఉన్నాడు.

100 విరాట్ కోహ్లికిది 100వ అంతర్జాతీయ టి20 మ్యాచ్ కానుంది. మూడు ఫార్మాట్‌లలోనూ (టెస్టు, వన్డే, టి20) కనీసం 100 మ్యాచ్‌ల చొప్పున ఆడిన రెండో క్రికెటర్‌గా (న్యూజిలాండ్ ప్లేయర్ రాస్ టేలర్ తర్వాత) అతను ఘనత సాధిస్తాడు.

6 భారత్, పాక్ మధ్య 9 టి20 మ్యాచ్‌లు జరిగాయి. ఆరింటిలో భారత్, రెండింటిలో పాక్ గెలిచాయి. మరో మ్యాచ్ 'టై' అయింది.

రూ. 24 వేల కోట్లకు... Disney+ STAR

భారత్‌లో ఐసీసీ మ్యాచ్‌ల హక్కులు డిస్నీ-స్టార్ సొంతం

దుబాయ్: భారత్‌లో జరిగే అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) అన్ని మ్యాచ్‌ల హక్కులను డిస్నీ స్టార్ సంస్థ సొంతం చేసుకుంది. శుక్రవారం వేలం నిర్వహించగా... దీనిని ఐసీసీ శనివారం అధికారికంగా ప్రకటించింది. నాలుగేళ్ల కాలానికి (2024-2027) ఈ హక్కులు వర్తిస్తాయి. టీవీ, డిజిటల్ హక్కులు రెండింటినీ సొంతం చేసుకున్న డిస్నీ... ఇందు కోసం సుమారు 3 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 24 వేల కోట్లు) చెల్లించనున్నట్లు సమాచారం. ఈ మొత్తంపై ఐసీసీ ప్రకటనలో వెల్లడించకపోయినా... గత హక్కులతో పోలిస్తే భారీ పెరుగుదల వచ్చినట్లు మాత్రం పేర్కొంది. హక్కుల కోసం డిస్నీతో పాటు సోనీ, వయాకామ్, జీ సంస్థలు కూడా పోటీ పడినా... వారెవరూ కూడా రూ. 20 వేల కోట్లకు మించి ఇచ్చేందుకు సిద్ధపడలేదని తెలిసింది. ఐసీసీ ఇచ్చిన హక్కుల్లో పురుషుల, మహిళల వన్డే, టి20 వరల్డ్‌కప్‌లు, చాంపియన్స్ ట్రోఫీతో పాటు అండర్-19 ప్రపంచకప్ కూడా ఉంటాయి. డిస్నీ స్టార్ వద్ద ఇప్పటికే ఐపీఎల్, బీసీసీఐ, దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు మ్యాచ్‌లతో పాటు ఆస్ట్రేలియా బోర్డు డిజిటల్ హక్కులు కూడా ఉన్నాయి. అమెరికా, ఇంగ్లండ్‌లలో హక్కుల కోసం క్రిస్మస్‌కు ముందు ఐసీసీ మరోసారి వేలం నిర్వహించే అవకాశం ఉంది.

కాంస్యంతో ముగింపు

సెమీఫైనల్లో ఓడిన సాత్విక్-చిరాగ్ శెట్టి జోడీ ● ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్

టోక్యో: కెరీర్‌లో నాలుగోసారి ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న సాత్విక్-చిరాగ్ జోడీ కాంస్య పతకంతో తమ ప్రస్థానాన్ని ముగించింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో ప్రపంచ ఏడో ర్యాంక్ జంట సాత్విక్-చిరాగ్ 22-20, 18-21, 16-21తో ప్రపంచ ఆరో ర్యాంక్ జోడీ ఆరోన్ చియా-సో వుయ్ యిక్ (మలేసియా) చేతిలో పోరాడి ఓడిపోయి కాంస్య పతకాన్ని దక్కించుకుంది. సాత్విక్-చిరాగ్ ప్రదర్శనతో వరుసగా తొమ్మిదోసారి ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత్ ఖాతాలో పతకం చేరింది.

77 నిమిషాలపాటు హోరాహోరీగా సాగిన ఈ పోరులో రెండు జోడీలు అద్భుతంగా ఆడినా కీలక దశలో ఆరోన్ చియా-సో వుయ్ యిక్ పైచేయి సాధించి విజయాన్ని అందుకున్నారు. ఆరోన్ చియా-సో వుయ్ యిక్ జోడీ చేతిలో సాత్విక్-చిరాగ్ శెట్టిలకిది వరుసగా ఆరో పరాజయం కావడం గమనార్హం. 'ముఖ్యమైన మ్యాచ్‌లలో కీలకదశల్లో మాకు అదృష్టం కలిసి రావడంలేదు. కీలక సందర్భాల్లో అదృష్టం మావైపు ఉండాలంటే మేము మరిన్ని పూజలు చేసి దేవుడిని ప్రార్థించాలేమో. ఓవరాల్‌గా మా ప్రదర్శనపట్ల సంతృప్తిగా ఉన్నా సెమీఫైనల్ మ్యాచ్ ఫలితం మాత్రం నిరాశ కలిగించింది. తొలి గేమ్ గెలిచాక రెండో గేమ్‌లో మేము మలేసియా జోడీపై మరింత ఒత్తిడి పెంచాల్సింది. పతకం సాధించాలనే లక్ష్యంతో ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ఆడేందుకు వచ్చాం. పతకం గెలిచినందుకు సంతోషంగా ఉన్నా ఫైనల్ చేరితే మా ఆనందం రెట్టింపు అయ్యేది. భవిష్యత్‌లో మరింత మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు ఎదురుచూస్తున్నాం' అని సాత్విక్ వ్యాఖ్యానించాడు.


సాత్విక్, చిరాగ్

సినిమా

న్యూ చాలెంజ్

న్యూ ప్రాజెక్ట్స్ కోసం కొందరు హీరోయిన్స్ కొత్త చాలెంజ్‌లు తీసుకున్నారు. న్యూ మేకోవర్ కోసం పర్‌ఫెక్ట్ డైట్, వర్కౌట్స్‌తో క్యారెక్టర్స్‌కు తగ్గట్లు మౌల్డ్ అవుతున్నారు. అలాంటి వారిలో సమంత, కీర్తీ సురేశ్, వరలక్ష్మి శరత్ కుమార్ వంటి వారు ఉన్నారు. ఆ వివరాలేంటో ఓ లుక్కేద్దాం.

● ప్రస్తుతం మార్షల్ ఆర్ట్స్, వర్కౌట్స్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు సమంత. 'ది ఫ్యామిలీ మేన్ 2' వెబ్‌సిరీస్ తర్వాత దర్శక-ద్వయం రాజ్ అండ్ డీకేలతో సమంత మరో వెబ్‌సిరీస్ చేయనున్నారనే వార్తలు వస్తున్న సంగతి తెలిసందే. ఇందులో బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధావన్ మరో లీడ్ యాక్టర్. ఈ వెబ్‌సిరీస్‌లో సమంత పాత్ర చాలా పవర్‌ఫుల్ అండ్ యాక్షన్‌తో ఉంటుందట. అందుకే సమంత ఈ ప్రాజెక్ట్ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటున్నారని టాక్. ఈ వెబ్ సిరీస్‌లో సమంత లుక్ కూడా కొత్తగా ఉంటుందనీ, ఆల్రెడీ వర్క్ షాప్స్ మొదలయ్యాయని, త్వరలోనే ఈ వెబ్‌సిరీస్‌పై అధికారిక ప్రకటన రానుందని బాలీవుడ్ టాక్.

● హీరోయిన్ కీర్తీ సురేశ్ మరోసారి లాఠీ పట్టనున్నారట. రీసెంట్ వచ్చిన తమిళ చిత్రం 'సానికాయిదమ్'(తెలుగులో 'చిన్ని')లో పోలీస్ కానిస్టేబుల్‌గా నటించారామె. తాజాగా మరోసారి పోలీసాఫీసర్‌గా (ఎస్ఐ) నటించనున్నారు. తమిళ చిత్రాలు 'హీరో', 'విశ్వాసం', 'అన్నాత్తే'లకు కథా రచయితగా పని చేసిన ఆంటోనీ భాగ్యరాజ్ దర్శకత్వంలో ఓ యాక్షన్ ఫిల్మ్ రూపొందనుంది. ఈ చిత్రంలో 'జయం' రవి హీరోగా నటిస్తారు. ఈ మూవీలోనే కీర్తీ సురేశ్ పోలీసాఫీసర్‌గా నటించనున్నారని కోలీవుడ్ టాక్. ఈ పాత్ర కోసమే ఆమె కాస్త బరువు పెరిగి, ఫిట్‌గా ఉండేలా వర్కౌట్స్ చేస్తున్నారని తెలిసింది. కాగా ఈ చిత్రంలో కీర్తితో పాటు మరో హీరోయిన్ ప్రియాంకా అరుల్ మోహనన్ కూడా నటిస్తారట.

● హీరోయిన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, విలన్‌గా... ఇలా డిఫరెంట్ రోల్స్ చేస్తూ విలక్షణ నటిగా పేరు తెచ్చుకున్నారు వరలక్ష్మి శరత్‌కుమార్. ఓ కొత్త సినిమా కోసం ఆమె బాగా బరువు తగ్గి, స్లిమ్ లుక్‌లో కనిపిస్తున్నారు. 'నువ్వు ఏం చేయాలో, చేయకూడదో ఇతరులు నీకు చెప్పేలా ఉండకూడదు. ఆత్మవిశ్వాసాన్నే ఆయుధంగా తీసుకుని ముందడుగు వేయాలి. నా కొత్త లుక్ కోసం దాదాపు నాలుగు నెలలు కష్టపడ్డాను' అంటూ తన లేటెస్ట్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు వరలక్ష్మి శరత్‌కుమార్. ఓ కొత్త ప్రాజెక్ట్ కోసమే ఆమె ఇలా స్లిమ్ లుక్‌లోకి మారిపోయారని కోలీవుడ్ టాక్. అయితే సమంత, కీర్తీ సురేశ్, వరలక్ష్మి.. వీరే కాదు.. మరికొంతమంది హీరోయిన్స్ కూడా న్యూ ప్రాజెక్ట్స్ కోసం కొత్త మేకోవర్‌కు రెడీ అవుతున్నారు.


● సమంత ● కీర్తీ సురేశ్ ● వరలక్ష్మి

కాంబినేషన్ సెట్?


● రజనీకాంత్

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ జోరు పెంచారు. ఓ సినిమా చేస్తుండగానే తర్వాతి చిత్రాన్ని కూడా లైన్‌లో పెట్టేస్తున్నారాయన. ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 'జైలర్' సినిమాతో బిజీగా ఉన్నారు రజనీకాంత్. ఈ మూవీ షూటింగ్ ఇటీవలే చెన్నైలో ప్రారంభమైంది. వచ్చే ఏడాది వేసవిలో ఈ చిత్రం రిలీజ్ కానుందట. అయితే 'జైలర్' తర్వాత రజనీ నటించనున్న చిత్రానికి సిబి చక్రవర్తి దర్శకత్వం వహించనున్నారనే ప్రచారం కోలీవుడ్‌లో సాగుతోంది. కామెడీతో కూడిన ఓ కమర్షియల్ లైన్‌ను రజనీకాంత్‌కు చక్రవర్తి చెప్పారంటూ గతంలోనే వార్తలు వచ్చాయి. రీసెంట్‌గా మరోసారి రజనీని కలిసిన ఆయన కథ చెప్పారట. ఈ కథ పట్ల రజనీ పాజిటివ్‌గా ఉండటంతో ఫైనల్ స్క్రిప్ట్‌ను రెడీ చేసే పనిలో ఉన్నారట చక్రవర్తి. ఈ కొత్త కాంబినేషన్ గురించి త్వరలోనే ప్రకటన రానున్నదని భోగట్టా. కాగా శివకార్తికేయన్ హీరోగా సిబి చక్రవర్తి దర్శకత్వం వహించిన 'డాన్'(తమిళ్) చిత్రం మంచి హిట్ అయింది.

యాక్షన్ థ్రిల్లర్


● విక్రమ్

విక్రమ్ హీరోగా ఆర్.అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కోబ్రా'. శ్రీనిధీ శెట్టి కథానాయికగా నటించారు. సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ బ్యానర్‌పై ఎస్ఎస్ లలిత్ కుమార్ నిర్మించిన ఈ సినిమా తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఈ నెల 31న రిలీజ్ అవుతోంది. కాగా ఈ సినిమాని తెలుగులో ఎన్వీఆర్ సినిమాస్‌పై ఎన్వీ ప్రసాద్ రిలీజ్ చేస్తున్నారు. తాజాగా 'కోబ్రా' ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ''హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'కోబ్రా'. ప్రతి సమస్యకు గణితశాస్త్రంలో పరిష్కారం కనుగొని, దేశ విదేశాలు తిరుగుతూ గణితశాస్త్రాన్ని ఉపయోగించి నేరాలు పాల్పడిన మేధావి కోబ్రా పాత్రలో విక్రమ్ నటన అద్భుతంగా ఉంటుంది. అంతుచిక్కని కోబ్రా కోసం వేటలో ఉన్న పోలీసు అధికారి పాత్రలో భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ నటించారు'' అని చిత్రబృందం పేర్కొంది. మియా జార్జ్, రోషన్ మాథ్యూ, కేఎస్ రవికుమార్, మృణాళినీ రవి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, కెమెరా: హరీష్ కన్నన్.

పల్లెటూరి ప్రేమ


● కమలాక్షి, శ్రీకాంత్

తేజ్ కూరపాటి, అఖిల ఆకర్షణ జంటగా వెంకట్ వందెల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'నా వెంటపడుతున్న చిన్నాడెవడమ్మా'. ముల్లేటి నాగేశ్వరావు నిర్మాణంలో ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరావు నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 2న విడుదలవుతోంది. సందీప్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'ఏకాంత సమయం..' అంటూ సాగే లిరికల్ వీడియోను హీరో శ్రీకాంత్ విడుదల చేశారు. ముల్లేటి కమలాక్షి మాట్లాడుతూ- ''వాస్తవ కథాంశంతో ఈ చిత్రాన్ని వెంకట్ బాగా తీశాడు. మా సినిమాను ప్రేక్షకులు ఆదరించాలి'' అన్నారు. ''పల్లెటూరి నేపథ్యంలో సాగే చక్కటి ప్రేమ కథా చిత్రమిది'' అన్నారు వెంకట్ వందెల. ''భవ్య దీప్తి రెడ్డి ఈ చిత్రానికి ఐదు మంచి పాటలు రాశారు. సందీప్ కుమార్ మ్యూజిక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది'' అన్నారు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ముల్లేటి నాగేశ్వరావు. ఈ చిత్రానికి కెమెరా: పి.వంశీ ప్రకాష్.

ఆ లెక్కలు వేసుకోను

\- అనుదీప్



''నా దర్శకత్వంలో వచ్చిన తొలి సినిమా 'పిట్టగోడ' సరిగ్గా ఆడలేదు. రెండో చిత్రం 'జాతిరత్నాలు' హిట్‌గా నిలిచింది. అది హిట్ అయింది కదా అని ఏవో లెక్కలు వేసుకుని సినిమాలు చేయాలనుకోను. ఏదైనా మూవీ చేస్తున్నప్పుడు ఓ హ్యాపీ ఫీలింగ్ ఉండాలి. 'ఫస్ట్ డే ఫస్ట్ షో' కి అదే అనుభూతితో పని చేశాను'' అని దర్శకుడు కేవీ అనుదీప్ అన్నారు. శ్రీకాంత్ రెడ్డి, సంచిత బాషు జంటగా నటించిన చిత్రం 'ఫస్ట్ డే ఫస్ట్ షో'. వంశీధర్ గౌడ్, లక్ష్మీ నారాయణ పుట్టంశెట్టి దర్శకత్వం వహించారు. ఏడిద శ్రీజ నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబరు 2న విడుదల కానుంది. ఈ చిత్రానికి కథ అందించిన కేవీ అనుదీప్ మాట్లాడుతూ- ''ఈ చిత్రం హీరో శ్రీకాంత్ నా స్నేహితుడే. అతనిలో మంచి హ్యూమర్ ఉంది. 'ఖుషి' సినిమా రిలీజ్ డే బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ ఉంటుంది. రెండు రోజుల్లో జరిగే కథ ఇది. ఏ సినిమా అయినా ఫస్ట్ డే ఫస్ట్ షో చూడకపోతే నాకు చూసినట్లు ఉండదు. ముఖ్యంగా 'పోకిరి' సినిమా టికెట్స్ కోసం చాలా కష్టపడ్డాను. 'ఫస్ట్ డే ఫస్ట్ షో' కి నేనే దర్శకత్వం వహించాల్సింది.. కానీ కుదరలేదు. వంశీ, లక్ష్మీ బాగా తీశారు. చార్లీ చాప్లిన్, రాజ్‌కపూర్‌గార్ల ప్రభావం నాపై ఉంది. ప్రస్తుతం శివకార్తికేయన్‌తో చేస్తున్న 'ప్రిన్స్' ఒక పాట మినహా షూటింగ్ పూర్తయింది. దీపావళికి సినిమాని రిలీజ్ చేస్తాం. ఆ తర్వాతి చిత్రం వెంకటేశ్‌గారితో ఉండొచ్చు'' అన్నారు.

బ్రేక్ అవుట్!


● రాజా గౌతమ్

ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం తనయుడు రాజా గౌతమ్ లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రేక్ అవుట్'. సుబ్బు చెరుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ మోదుగ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ని శనివారం విడుదల చేశారు. కిటికీ నుంచి బయటికి చూస్తూ బిగ్గరగా అరుస్తున్న రాజా గౌతమ్ పోస్టర్ క్యూరియాసిటీని పెంచుతోంది. ''సర్వైవల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న చిత్రమిది. ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో చెబుతాం'' అని చిత్రబృందం పేర్కొంది. 'చిత్రం' శ్రీను, కిరీటి, బాల కామేశ్వరి, ఆనంద చక్రపాణి ఇతర కీలకపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మోహన్ చారి, సంగీతం: జోన్స్ రూపర్ట్.

తండ్రీకొడుకుల కథ


● మోహన్‌లాల్

వరుస సినిమాలతో బిజీగా ఉండే ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్ తాజాగా మరో సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. బాహుభాషా చిత్రంగా తెరకెక్కనున్న ఈ సినిమాకు 'వృషభ' అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ చిత్రానికి నంద కిశోర్ దర్శకుడు. తండ్రీ కొడుకుల అనుబంధం నేపథ్యంలో ఈ చిత్ర కథనం ఉంటుంది. లవ్ అండ్ రివేంజ్ అంశాలు కూడా ఉంటాయట. ఈ మూవీ షూటింగ్ మేలో ప్రారంభం కానుంది. అయితే ఈ చిత్రంలో మోహన్‌లాల్ కొడుకు పాత్రలో ఓ తెలుగు హీరో నటిస్తారని టాక్. ఈ మూవీకి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

ప్యాకప్


● అజయ్ దేవగన్, టబు

బాలీవుడ్ హీరో అజయ్ దేవగన్ నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న తాజా హిందీ చిత్రం 'భోళా'. ఈ చిత్రంలో పోలీసాఫీసర్‌గా టబు ఓ కీలక పాత్ర చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ''భోళా' షూటింగ్‌ను పూర్తి చేశాం. అజయ్‌తో నేను చేసిన తొమ్మిదో చిత్రం ఇది'' అంటూ లొకేషన్‌లోని ఫోటోను షేర్ చేశారు టబు. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 30న విడుదల కానుంది. కాగా తమిళంలో హిట్ సాధించిన 'ఖైదీ' చిత్రానికి హిందీ రీమేక్‌గా 'భోళా' తెరకెక్కింది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎటి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



యాదవ/B.Tech, NIT/Govt. A.E.E./ ట్రాన్స్‌కో/14 Lakhs. P.A/5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-14468]

క్రిస్టియన్/డైవర్సీ/కుల, కట్న ప్రసక్తి లేదు/ డిగ్రీ/C.Govt.అకౌంటెంట్/90,000/-PM/ 5'6"ఎత్తు/44 సం॥ల పిల్లలు లేని వరునికి వధువు కావలెను. Ph: 8374801504 [HA-14468]

వడ్డెర/B.Tech/C.Govt.Asst.ఇంజినీర్ /R&B Dept/80,000/-PM/5'10" ఎత్తు /29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14468]

క్రిస్టియన్ మాల/M.Tech, NIT/Govt. A.E.E/జెన్‌కో/1,20,000/-PM/ 5'10" ఎత్తు /28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 8886957298 [HA-14468]

యాదవ/M.Tech/C.Govt.Asst Engineer/(IOCL)/80,000/-PM/5'8"ఎత్తు/ 28 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8008965895 [HA-8340]

మాల హిందూ/M.Tech/C.Govt.A.E. (HPCL)80,000/-PM/5'8"ఎత్తు/28సం. ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-8340]

మాల క్రిస్టియన్/B.Tech/MBA/C. Govt. P.O/(SBI)/90,000/-PM/5'8" ఎత్తు/28 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-8340]

క్రిస్టియన్ మాల/29/5'9"/B.Tech/ SWE/Hyd/1 Lakh PM/ అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8919759359 [H-783720]

యాదవ/కట్న ప్రసక్తిలేదు/B.Tech/Govt. కస్టమ్స్ ఆఫీసర్/ 80,000/-pm/ 5'11" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7842467951, 7075953400 [HA-14458]

క్రిస్టియన్ మాల/B.Tech/Govt. స్మార్ట్ సిటీ క్వాలిటీ మేనేజర్/80,000/-pm/ 5'8" ఎత్తు/ 32 సం॥ల వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. Ph: 8790016395 [HA-14458]

క్రిస్టియన్ మాదిగ/2వ పెళ్లి/B.Tech/ SWE/ 75,000/-pm/ 5'8" ఎత్తు/ 40 సం॥ల పిల్లలులేని వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8790016395 [HA-14458]

SC మాదిగ/B.Tech, EEE/C.Govt. మేనేజర్/ యూనియన్ బ్యాంక్/65,000/-pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9515755529, 9912280929 [HA-14458]

SC మాల/B.Tech, (మెకానికల్)/ C.Govt. A.E.E/ ONGC/ 15 Lakhs P.A/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9666887287 [HA-14458]

SC మాల/కట్న ప్రసక్తిలేదు/ B.Tech/ Govt. Asst. ఇంజినీర్/TSSPDCL/ 80,000/-pm/ 5'8" ఎత్తు/ 30 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8897389698 [HA-14458]

SC మాదిగ/కట్న ప్రసక్తిలేదు/ B.Tech/ ఇంటెలిజెన్స్ (Govt.) బ్యూరో ఆఫీసర్/70,000/-pm/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7032058965 [HA-14458]

మాదిగ/M.Tech, IIT/ C.Govt. కస్టమ్స్ & ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్/90,000/-pm/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9642459724 [HA-14458]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech/Business/1990/6'/1000 Cr. *1989/5'11"/500Cr. *1992/6'/ 100Cr. *1994/5'9"/250Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/USA Citizen/ 1992/5'11"/250K/30Cr. *1989/5'11"/ 100K/ 20Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph:9849321309/9347807015

Reddy/B.Tech/Business/Royal Family/1994/5'11"/250Cr. *1988/5'11" / 100Cr. *1997/6'/300Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/BE/BITS/1994/5'11"/SWE/UK /1.5Cr/yr/10Cr. *USA/H1/1994/5'11"/ 100K/150Cr. * Cont : K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/Job/Hyd/1994/ 5'8"/Father Bureaucrat/ 200Cr. * Cont: K.C. Reddy, Road No.3, B.Hills-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/ Divorcee/ MBBS/ MD/ Own Hospital/ 1986/ 5'8"/ 50Cr. * Cont: K.C. Reddy, Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/ Business/ B.Tech/ MBA/ Very Handsome Boy/ 1995/ 6'/ Jubli Hills - Hyd/ 100Cr. * Cont : K.C. Reddy, Hyd. Ph:9849321309

Reddy/ B.Tech/ Business/ 1992/ 5'10"/ 300Cr * Cont: K.C. Reddy, Mar-Bureau- Road No. 3, B.Hills-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/MBBS/MD/Handsome Boy/1995/ 5'10"/300Cr/20L/M Rental Income * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech/ MS/ H1/ USA/ 1991/ 5'11"/ 130K/ 200Cr * Cont: K.C. Reddy, Mar-Bureau- B.Hills-Hyd. Ph:9849321309/ 9347807015

వరుడు కావలెను

Reddy/MBBS/Most Beautiful/Royal Family/1999/5'5"/200Cr/20L/M Rentals. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/MBBS/PG-doc. *MD/DM/Radiation Onchology/1990/5'7"/.* MD/DVL/ 1990/5'6"/100Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/MS/USA/Royal Family/Most Beautiful/1996/5'8"/Rich/ Jublihills-Hyd- * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309

Reddy/ (Divorcee) MBBS/ 1993/ 5'8"/ 40Cr Needs any Well Settled * 1986/ 5'6"/ 50Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ MS/ INDIA/ 1994/ 5'3"/ 200Cr/ * MBA/ 1988/ 5'3"/ 200Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/ 1994/ 5'6"/ 100Cr * 1995/ 5'8"/ 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3, B.Hills- Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ MS/ INDIA/ 1995/ 5'7"/ 150Cr. * 1996/ 5'5"/ 120Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ MBA/ 1998/ 5'5"/ 100Cr. * 2000/ 5'5"/ 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/ MS/ H1/ USA/ 1990/ 5'8"/ 100Cr. *1992/ 5'4"/ 40Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9347807015

Reddy/ B.Tech/ MS/ USA/ 1996/ 5'7"/ 50Cr. * 1993/ 5'4"/ 50Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9347807015 [D-409]

SC హిందుమాల/34/5'7"/B.Tech (Mech Eng)/ Pvt. Organisation/ 40K PM/ హైదరాబాద్‌లో నివాసముంటున్న అందమైన ఆంధ్ర వరుడికి వధువు కావలెను. Ph: 7799103030, 7901050357 (నో బ్రోకర్స్) [HA-14439]

Caste No Bar/ Divorcee/42y/ OC/ No Brokers, Contact Directly, WhatsApp 8310819507. [WB-26909]

MALA CHRISTIAN/Govt. Central University Proffesor/ 40y/5'7"/Groom Seeks suitable Bride. Age 30 above or Below. Ph: 9885757388/ 9494964312 [H-766294]

★★

బ్రాహ్మణ : వయస్సు : 35సం॥లు. రూ.30,000 PM. మిడిల్ క్లాస్ సెటిల్డ్ అబ్బాయికి మిడిల్ క్లాస్ బ్రాహ్మణ వధువు కావలెను. Ph : 94904 55763. [NA-4782]

వైశ్య 63Y,ఆరోగ్యవంతుడైనవ్యాపారి,నెలకు లక్ష ఆదాయం గల వ్యక్తికి, ఆరోగ్యవంతురాలైన, బాధ్యతలు లేని అందమైన వధువు,విడో అయిన సం:7989534230. [N-1202630]

వయస్సు 40 సం॥/ క్రిస్టియన్ మాల/ డైవర్స్‌డ్/ అడ్వకేట్/ బిజినెస్/ వరుడికి/ వధువు కావలెను/ కులప్రసక్తి లేదు/ నో బ్రోకర్స్/డైరెక్ట్. 96527 81905 [G-784402]

బ్రాహ్మణ, 31 ఇంటర్ & ITI, 5.7, పురోహితం 40000/- P.M, సొంత ఇల్లు కలిగిన వరునికి తగిన వధువు కావలెను. కట్నం ప్రసక్తిలేదు. డైరెక్ట్ 9505777154 [G-756197]

రెడ్డి డైవర్సీ /32yrs/6"/Fair/ B.Tech, MS/ Sr.Architech, Texas/$ 200K P.A /15 Cr Property /Only Son వరునికి వధువు కావలెను. ✆ 9395566113. [T-6388]

SCమాల /28yrs/5'.10"/Fair/ B.Tech, MBA/ Amazon, Hyd/ 15 Lacks P.A/3 Crore Property వరునికి వధువు కావలెను. ✆ 9299992601. [T-6388]

బ్రాహ్మణ వ॥ 36 జీ: 30,000/- P/M. 2 కోట్లు ఆస్తి గల వరునకు 35 లోపు వయస్సు గల పేద, మధ్య తరగతి బ్రాహ్మణ వధువు (1st(or)2nd) కావలెను. నో బ్రోకర్స్. 77299 46810 [R-1155536]

మాల క్రియస్టియన్ వయస్సు 39 సం॥లు. H-5'7.5" రైల్వే గవర్నమెంట్ జాబ్. Qly: MA వరుడికి వధువు M.Sc., B.Ed./ BSc., B.Ed., MA B.Ed., చదువుకున్న వధువు కావలెను. డైరెక్ట్ : ✆ 98498 14490 [R-1425]

ముస్లిం 63 yrs, పూర్తి ఆరోగ్యవంతుడికి 50 సం॥ల లోపు ముస్లిం, బ్రాహ్మణ, రాజు, కమ్మ స్త్రీ నాకు తోడుగా ఉండవలెను. పిల్లలున్నా పరవాలేదు. పెన్షన్ 15,000/-, అద్దె 10,000/- వస్తుంది. ఫోన్ : 70754 80665 [V- 791150]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 27,6', SWE, H1, 200K, 15Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5'8", Business, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Doctor, Residency USA, 32, 5'10", Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, 42, 5'10", USA BE, MS, Software. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, MS, 27, 5'8", Rich Family, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Law, USA, 26, 5'3", Attorney, Fair, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 25, 5'8", Doctor, 10 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, M.Tech, 34, 5' 6", Software, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 984801181



రెడ్డి BE, 29, 5'11", 22L P/A, 100 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, 35, 5'10", Sr Analyst, 15 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, MBA, 30, 6'1", SWE, H1, 10Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 28,5'8", 10L P/A, 75 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5'2"/SWE, 120K, Rich Family, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.


రెడ్డి BE, MS, 22, 5'4", 100Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26,5'6", 3 Crores, Fair & Slim, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27,5'5", Rich Family, USA, Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

Direct, Nobrokers/50y /5'8"/PhD /Assist. Professor/ Divorce/ BC-A/ వరునికి CNB/ unmarried / Divorce, Widow with or with outchildren at any age వధువు కావలెను. కడప: 9441402439, 8328289958. [C-1196745]

వరుడు కావలెను



No Caste Bar/1,2వ/1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే. Ph:W:7794960803 [H-784163]

బ్రాహ్మణ/54yr/5'4"/కుల పట్టింపు లేదు/పెయిర్/ MA B.Ed/Govt.ఎంప్లాయీ/80K (PM)/ (సొంత బిజినెస్ 1 లక్ష నెలకి) & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర:9703754487 [H-784163]

కుమ్మరి/B.Tech/C.Govt.బ్యాంక్ క్యాషియర్/SBI/25000/-PM/5'4"ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9989450693 [HA-14468]

పద్మశాలి/B.Tech/C.Govt.Asst.మేనేజర్/కెనరా బ్యాంక్/40,000/-PM/ 5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908209244 [HA-14468]

ముదిరాజ్/M.Sc/C.Govt.క్వాలిటీ ఇన్స్‌పెక్టర్/FCI/35000/-PM/5'4" ఎత్తు/ 24 సం॥ ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9052296834 [HA-14468]

క్రిస్టియన్/డైవర్సీ/కుల ప్రసక్తి లేదు/ B.Tech/ C.Govt.బ్యాంక్ క్యాషియర్/SBI/50,000/-PM/5'4"ఎత్తు/30 సం॥ల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. Ph: 8374801504 [HA-14468]

క్రిస్టియన్ మాదిగ/B.Tech/Govt. A.E/ ట్రాన్స్‌కో/50,000/-PM/5'4"ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8886957298 [HA-14468]

రజక/B.Tech/C.Govt.Asst.మేనేజర్/ ఆంధ్రా బ్యాంక్/60,000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14468]

SC మాల/B.Tech/C.Govt. బ్యాంక్ P.O/SBI/45000/-PM/5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14468]

బ్రాహ్మణ/27/5'4"/ఇంటర్. *31/5'3"/B.Com. *35/5'3"/ఇంటర్. కట్నాలు ఇవ్వలేని వధువులకు వరులు కావలెను. అన్ని శాఖల/వయస్సుల వారికి త్వరగా కుదుర్చబడును. వాట్సాప్: 7815999246 [HA-14468]

యాదవ/B.Tech/C.Govt.Officer(Income Tax-Dept/55,000/-PM/5'4"ఎత్తు/ 25 సం.ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8008965895 [HA-8340]

మాల హిందూ/B.Tech/C.Govt.Asst Manager(Canara Bank)/50,000/-PM/ 5'4"ఎత్తు/ 25 సం.ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-8340]

మాల క్రిస్టియన్/B.Tech/C.Govt.Asst Engineer(Railway)/50,000/-PM/ 5'4"ఎత్తు/ 25 సం.ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-8340]

కుల ప్రసక్తి లేదు/విడో/50y/Govt. Job/ MSME ఆఫీసర్/1L PM/Own House (Rents)కోట్ల ప్రాపర్టీ గల వెల్‌సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8328108760 [H-784073]

రెండవ పెళ్ళి/విడో/52y/Fair/ విజయవాడ/ Govt.ఆఫీసర్/ 80,000/-PM/ Own House (Rents) ఏ బాదర బందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 8519803423 [H-784073]

నూర్‌బాషా (దూదేకుల ముస్లిం)/25y/5'3"/ MBBS. *28y/5'4"/MBBS DNB. *26y/ 5'5"/ B.Tech (SWE). 26y/5'2"/SWE. వధువులకు తగిన వరులు కావలెను. Ph: 9948820402, 9063084347 [H-784073]

కుల ప్రసక్తి లేదు/విడో/50y/Govt. Job/ Auditing & Finance (Dept)/1L PM/ సొంత ఇల్లు/ 17ఎ॥ పొలాలు, కోట్ల ప్రాపర్టీ గల అందమైన వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. Ph: 6305873528 [H-784073]

రెడ్డి/విడో/60y/రిటైర్డ్ పెన్షనర్/సొంత ఇల్లు & రెంట్స్/ ఆంధ్రాలో పొలాలు, ఏబాదరబందీలేని సాంప్రదాయ కుటుంబం గల వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 7997292336 [H-784704]

కమ్మ/విడో/50y/V.Fair/ Govt. Job/ సొంత ఇల్లు/ బిజినెస్/ ఆంధ్రాలో 20 ఎకరాల మాగాణి/3L p m/ Income పిల్లలులేని ఒంటరి సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 7287079096 [H-784704]

రెడ్డి/విడో/58y/తెల్లని ఛాయ/ ప్రభుత్వ రిటైర్డ్/ సొంత ఇల్లు/ కొద్దిగా వ్యవసాయం గల ఒంటరి ఉన్నత కుటుంబమునకు చెందిన వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9550629225 [H-784704]

OC/50y/విడో/గవర్నమెంట్ జాబ్/ బ్యాంక్ మేనేజర్/28 ఎకర్స్ ల్యాండ్/ షాపింగ్ కాంప్లెక్స్/రెంట్స్/14 Lakhs Income గల వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 8519894276 [H-784704]

పద్మశాలి/56y/విడో/5'4"/Govt. టీచర్/70,000/-pm/సొంత ఇల్లు/Book Shop/ 50,000/-pm పిల్లలులేని వధువుకి వరుడు కావలెను. Ph: 9701258477 [H-784704]

పద్మశాలి/విడో/52y/ 10th Class/ సొంత ఇల్లు/ 7 ఎకరాల పొలం/సొంత ఇల్లు గల వధువుకి, కుల, ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9030897519 [H-784704]

రెడ్డి/40yr/5'4"/ కుల పట్టింపు లేదు/ఫెయిర్/Govt జాబ్/1Lac (PM)/వెల్ సెటిల్డ్ & ఫ్యామిలీ సొంత బిజినెస్ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికంOK) సంప్ర: 7416260458 [H-784163]

రెడ్డి/కుల పట్టింపు లేదు/37yr/5'5"/పెయిర్/M A English/ Govt.జాబ్/60K (PM)/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ, సొంత బిజినెస్ కలిగిన & అగ్రికల్చర్ ల్యాండ్స్ కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 8008474869 [H-784163]

రెడ్డి/విడో/30yr/5'4"/10 కోట్లు స్థిరాస్తి కలిగి తండ్రి లేని ఏకైక వధువుకు అర్జెంటుగా వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు)/Send your Photos whatsapp 9030688009 [H-784163]

రెడ్డి/Unmarried/29y/5'5"/Tally Accountant/కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9948468507 [H-783720]

వైశ్య/28/5'4"/MS US/ *26/5'4"/SWE * 24/5'4"/MBA. *22/5'3"/CA. * 26/ 5'2"/ MBBS I/IIవ వధూవరులకై సం॥ M. సునీత: Ph:9247783541, 9346019313 [H-783720]

రెడ్డి/డైవర్సీ/27y/5'4"/గవర్నమెంట్ క్లర్క్/కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి కుల పట్టింపు లేని వరుడు కావలెను. Ph: 9849319880 [H-783720]

బ్రాహ్మణ/2వ పెళ్లి/35/5'3"/ఇంటర్. పేదింటి వధువుకు తగిన జాబ్/ బిజినెస్ వరుడు కావలెను. Ph: 9030056547, 9676812525 [HA-14458]

క్రిస్టియన్ మాల/B.Tech/ Govt. బ్యాంక్ మేనేజర్/ 60,000/-pm/ 5'4" ఎత్తు/28 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8790016395 [HA-14458]

రజక/B.Tech/ C.Govt. బ్యాంక్ P.O./ కెనరా బ్యాంక్/ 55,000/-pm/ 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-14458]

బ్రాహ్మణ/25/5'3"/ఇంటర్ *29/5'3"/ఇంటర్ *34/5'4"/ B.Sc *38/5'3"/B.Com అందమైన వధువులకు వరులు కావలెను. బిజినెస్/ పురోహితం Ok. Ph: 7893005879 [HA-14458]

మాల క్రిస్టియన్ / 26y / 5.4 / M.Tech / అసిస్టెంట్ మేనేజర్ / SBI / 65000 / PM, అందమైన సంప్రదాయ వధువుకు వరుడు కావలెను. 94405 41437, 94939 02958. [L-765629]

రెడ్డి /2nd మ్యారేజ్ /కుల,మత పట్టింపు లేదు/A:30Yrs/Q: డిగ్రీ/బిజినెస్‌లు కల్గిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం అయిన OK).90325 96676. [T-1633]

కాపు వధువు B.Tech వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. శ్రీ ధనలక్ష్మీ మ్యారేజ్‌బ్యూరో అన్ని కులాల వార్కి లేట్, రెండవ, కస్టైడ్ మ్యారేజస్ చూడబడును. HO ఏలూరు. సంప్ర: 9390767614, BO JRG 9985450777 [P- 302]

Doctor/MBBS/Gangaputra/ 5'6"/26 yrs/ Wheatish. Looking for Telugu Speaking Doctor/IIT/IIMC/CA/Estd. Businessman. Caste no bar. 9010074074 [HA-1926]

★★

కుల పట్టింపులేదు/58Y/Widow/ఆంధ్ర/ Govt./RTD/Own House/ Rents/ పిల్లలు లేరు. ఏలాంటి బాధరబందీలేని వధువుకు / వరుడు కావలెను. ✆ 83096 75570. [T-1634]

SCమాల / 28/5'.4"/Fair/ B.Tech/ Govt.Bank Manager, Hyd/10 Lacks P.A/1Crore Property వధువుకు వరుడు కావలెను. ✆ 810 616 8806. [T-6388]

కమ్మ 24/5'.4"/V.Fair/ B.Tech, MBA/ Tech Mahendra, Hyd/ 8 Lacks P.A/5 Crores Property వధువుకు వరుడు కావలెను. ✆ 9299992602. [T-6388]

కాపు 24/5'.4"/V.Fair/ B.Tech/ Infosys, B'lore/ 15 Lacks P.A/ 2 Crores Property ఉన్న వధువుకు వరుడు కావలెను. ✆ 9395566115. [T-6388]

రెడ్డి డైవర్సీ /28yrs/5'.6"/V.Fair/ B.Tech/ IBM, B'lore/ 14 Lacks P.A / 2 Crore Property వధువుకు వరుడు కావలెను. ✆ 9395566113. [T-6388]

వేదికలు



మనిషి జీవితం శాశ్వతం కానిది ఉన్నంతకాలం సంతోషంగా ఉండాలనుకుంటున్నారా? అయితే మీ జీవిత భాగస్వామి కోసం వెంటనే సంప్ర: కులపట్టింపులేని వారు 1వ, 2వ, విడో పెన్షన్ Age: 20y-65yr. Ph: 7286031653 [H-784163]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784753]

సునీతా మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్, డైవర్సీస్, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులాలవారికి త్వరగా చూపబడును. (స్త్రీలకు ఫ్రీ). Ph: 9110593035 [H-784073]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784753]

ఓన్లీ క్రైస్తవులకు మాత్రమే వివాహ సంబంధాలు చూడబడును. ఏ వయసు వారికైనా, ఏకులం వారికైనా (ప్రత్యేకంగా USA సంబంధాలు చూడబడును). Ph: 6300958700 [H-783720]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784753]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-783720]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784753]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st 2nd పేర్/పేరే సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690809 [H-784701]

NRI Special-USA, UK, CANADA, AUS పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784753]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt./ సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/MBBS/ PG/ NRI/ PVT/ బిజినెస్/ 1వ/2వ/లేట్ AP/TS 15 సం॥ Exp. Ph: 8712384555 [HA-27167]

Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [H-784753]

వెడ్డింగ్ బెల్స్ మ్యారేజ్ బ్యూరో - ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులాల వారికి 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వధూవరులకు సంబంధాలు చూడబడును. Govt/ Bank/ NRI సంబంధాలు సెట్ చేయబడును. ఫోన్: 9494480709, 7896518979 [HA-783520]

15 రో॥ అన్ని కులముల వారికి తగిన సంబంధాలు చూపించగల అతి పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com ✆ 98490 58673, 94418 29644, 94407 85888 W [B-930]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-577]

రెండు కుటుంబాలు కలపటం మాములు విషయం కాదు. Fees కట్టాలను కొనేవాళ్లకి మాత్రమే పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోనీ, తిరుపతి, 7093722724. [T-1470]

కురువ/కురుమ/కురుబ వివాహ వేదిక 11/9/22, ఉ.9.00 గం॥లకు మండల పరిషత్ హాలు (జిల్లా పరిషత్) కర్నూలు. A.P. బయోడేటా, కలర్ ఫోటోలు, రిజిస్ట్రేషన్ ఫీజు 800/-. సంప్ర: 90327 41194, 94407 56199. [L-1147652]

తెలుగు బి.సి.కులాల వారి www.bcmatrimony.com ఫ్రీగా రిజిస్ట్రేషన్ అవ్వండి. కులాల వారీగా చూసుకోవచ్చును. వాట్సాప్ : 88865 55388 [R-5143]

★★

కళ్యాణమస్తు రెడ్డి వివాహ వేదిక రెడ్డి కులస్తులకు సంబంధములు కుదుర్చబడును ఇట్లు గుడిమెట్ల భాస్కర రెడ్డి (వాస్తు, జ్యోతిష్య నిపుణులు). Ph: 7659924888 [H-783516]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే శ్రీ బాలాజి దుర్గ మ్యారేజ్ బ్యూరో అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 6302543297 [HA-261]

ముస్లిం మ్యారేజి బ్యూరో, ముస్లింలలోని అన్ని వర్గాలకు సంబంధించిన స్త్రీ మరియు పురుషుల పిల్లలకు సరైన సంబంధములు చూడబడును. సంప్ర॥ 94913 47402, 94926 13009 [B-790326]

బిస్మిల్లా మ్యారేజ్‌లింక్స్: కేవలం గవర్నమెంట్, సాఫ్ట్‌వేర్, డాక్టర్స్ సంబంధములు కుదుర్చబడును. పరిచయం మావంతు పరిశీలన మీవంతు. గుంటూరు. 6302677876, 9949255023 [G-788886]

కళ్యాణ కల్పవల్లి: గుంటూరు అన్ని కులముల వారికి దేశ విదేశీ సంబంధాలకై వెంటనే సంప్రదించండి. Y.రాఘవరెడ్డి. సంప్ర: 93941 10276 [G-788859]

Reddy's కు మాత్రమే: ఒకే ఫోన్ కాల్‌తో సంబంధములు కుదుర్చబడును. US, UK, Aus, Canada, Hyd, AP సంప్ర: B.Siva Rama Reddy. 7989086110, 6302388950 [G-784500]

Mala - Madiga Christian/Hindu, IAS, IPS, Doctors (PG), Bank PO's, Railways, Govt. Employees, Software (IITs & NITs) ✆ 99497 20682. [T-1632]

అనంతపురంలో ప్రారంభమైన పోక్సో కోర్టు

హాజరైన హైకోర్టు న్యాయమూర్తులు



పోక్సో కోర్టులో విశ్రాంతి గదిని ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ గంగారావు, జస్టిస్ శ్యామ్ సుందర్

అనంతపురం క్రైం: అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పరిధిలో బాలలపై లైంగిక నేరాల కేసులను విచారించే పోక్సో కోర్టును హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్టుఫోలియో జడ్జి జస్టిస్ రావు రఘునందన్‌రావు శనివారం అనంతపురం శ్రీనగర్ కాలనీలోని బీఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిల్ భవనంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్, జస్టిస్ ఎం.గంగారావు, జస్టిస్ బి.శ్యాంసుందర్ తదితరులు హాజరయ్యారు. కోర్టు హాల్, చైల్డ్ ఫ్రెండ్లీ రూం, స్టాఫ్ రూం, న్యాయమూర్తి చాంబర్, అడ్మినిస్ట్రేషన్ సెక్షన్‌లను హైకోర్టు న్యాయమూర్తులు పరిశీలించారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తుల సమక్షంలోనే ఇన్‌చార్జ్ న్యాయమూర్తి రాజ్యలక్ష్మి మూడు కేసులకు సంబంధించి వడ్డే శ్రీరాములు (అనంతపురం), ఈశ్వరయ్య (గోరంట్ల), మధు(యల్లనూరు)లను విచారించి ఆ కేసులను వాయిదా వేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ప్రారంభం సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ డాక్టర్ కేసలి అప్పారావు మాట్లాడుతూ.. పోక్సో కేసులు నమోదైనంతగా శిక్షలు పడడం లేదని, బాలల హక్కుల కమిషన్ అందుకు తగుచొరవ తీసుకుని దోషులకు శిక్ష పడేలా చూస్తుందని అన్నారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా జడ్జి శ్రీనివాస్, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్, అనంతపురం జిల్లా అదనపు ఎస్పీలు నాగేంద్రుడు, హనుమంతు, దిశ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, బాలల హక్కుల కమిషన్ సభ్యులు ఎం.లక్ష్మీదేవి, జీ సీతారాం, అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

టూరిజం అవార్డులకు దరఖాస్తులు

సాక్షి, అమరావతి: ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 27న 'స్టేట్ యాన్యువల్ టూరిజం ఎక్సలెన్స్ అవార్డు'లను ప్రదానం చేయనున్నట్టు ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ ఎండీ కె.కన్నబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పర్యాటకం, ఆతిథ్య రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారిని సత్కరించనున్నట్టు చెప్పారు. మొత్తం 40 రంగాల్లో అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. వచ్చే నెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు www. aptourism. gov. in, 9121144099, 9121144088, 9121144077 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

దాడులు చేసిన టీడీపీ నాయకుల అరెస్టు

- మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులుతో పాటు 59 మందికి రిమాండ్
- చిత్తూరు జైలుకు తరలించిన పోలీసులు



టీడీపీ నేతలను అరెస్టు చేసి తరలిస్తున్న పోలీసులు

కుప్పం: ప్రతిపక్ష నేత చంద్రబాబు కుప్పం పర్యటన సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించి.. విచక్షణారహితంగా దాడులు చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలు.. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో బుధవారం రామకుప్పం మండలం, కొల్లుపల్లిలో పలువురు టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలు, బ్యానర్లను దౌర్జన్యంగా తొలగించారు. ఇది సరికాదంటూ అడ్డువచ్చిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై విచక్షణా రహితంగా దాడులకు పాల్పడ్డారు. పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తీవ్రగాయాలతో.. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. గురువారం సైతం కుప్పం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు దౌర్జన్యంగా తొలగిస్తుండగా.. పోలీసులు అడ్డుకోబోయారు. దీంతో టీడీపీ కార్యకర్తలు ఇంకా రెచ్చిపోయి.. పోలీసులపై సైతం దాడి చేసి గాయపరిచారు. ఈ ఘటనలతో కుప్పంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇందుకు కారణమైన టీడీపీ నాయకులు, కార్యకర్తలపై వైఎస్సార్‌సీపీ ఇచ్చిన ఫిర్యాదుల మేరకు రామకుప్పం పోలీసుస్టేషన్ పరిధిలో 5, కుప్పం పరిధిలో 3 కేసులు నమోదయ్యాయి. నిందితులైన మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులుతో పాటు 59 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం చిత్తూరు సబ్‌జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ గంగయ్య, సీఐలు శ్రీధర్, సూర్యమోహన్‌రావు పర్యవేక్షించారు.

బీజేపీకి మైనార్టీలు, కమ్యూనిస్టులే టార్గెట్

ఆర్‌ఎస్‌ఎస్ ఓ ఫాసిస్ట్ సంస్థ

- అదానీ, అంబానీలు దేశాన్ని లూటీ చేస్తున్నారు
- సీపీఐ 27వ రాష్ట్ర మహాసభల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా



పార్టీకి వచ్చిన విరాళంతో సీపీఐ నేతలు

సాక్షి, విశాఖపట్నం: మైనార్టీలు, కమ్యూనిస్టులే టార్గెట్‌గా బీజేపీ పని చేస్తోందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ధ్వజమెత్తారు. విశాఖలో జరుగుతున్న సీపీఐ 27వ రాష్ట్ర మహాసభల్లో శనివారం ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ ఓ ఫాసిస్టు సంస్థ అని, బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతోనే నడుస్తోందని ఎద్దేవా చేశారు. ఈ రోజుల్లో కష్టాలు, బాధలను అధిగమించే పాలన సోషలిజంతోనే సాధ్యమన్న భావన ప్రపంచ దేశాలతో పాటు భారత్‌లోనూ అనేక మందిలో ఉందని చెప్పారు. అదానీ, అంబానీలను అందలమెక్కిస్తున్నారని, వారు దేశాన్ని లూటీ చేస్తున్నారని విమర్శించారు. భారత్‌లో ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉందని, నిరుద్యోగం, సామాజిక అసమానతలు పెరిగిపోతున్నాయని, దేశంలోనూ శ్రీలంక పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ అంతర్గత సమస్యలతో సతమతమవుతుండటం వల్ల నిస్సహాయ స్థితిలో ఉందన్నారు. ప్రాంతీయ పార్టీలు కూడా లెఫ్టిస్టుల వైపు కాకుండా రైటిస్టుల పక్షానే ఉంటున్నారని విమర్శించారు. దేశ సమగ్రత, అభివృద్ధి కోసం 2024 ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా వామపక్షాలు, బీజేపీ యేతర పార్టీలు ఉద్యమించాలని రాజా పిలుపునిచ్చారు. సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మానం ఆంజనేయులు, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, జాతీయ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి అనీరాజా, సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.సాంబశివరావు, ఆలిండియా కిసాన్ సభ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి సుందరరామరాజు, సీపీఐ ఎంఎల్ (లిబరేషన్) రాష్ట్ర నాయకుడు డి.హరనాథ్, ఎస్‌యూసీఐ రాష్ట్ర నాయకుడు ఎస్.గోవిందరాజులు, సీపీఐ ఎంఎల్ రాష్ట్ర నాయకుడు గణేష్‌పాండా, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, ముప్పాళ్ల నాగేశ్వరరావు, 26 జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు వాయిదా

5 వరకు రిజిస్ట్రేషన్, ఇతర ప్రక్రియలకు గడువు పెంపు

సాక్షి, అమరావతి: ఏపీ ఈఏపీసెట్- 2022 అడ్మిషన్ల వెబ్ కౌన్సెలింగ్‌లో ఈ నెల 28 నుంచి ప్రారంభం కావాల్సిన వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియను వాయిదా వేసినట్లు కన్వీనర్ సి.నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్ కౌన్సెలింగ్‌లో ఆప్షన్ల నమోదు, సీట్ల కేటాయింపు, కాలేజీల్లో రిపోర్టింగ్, తరగతుల ప్రారంభానికి సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను త్వరలో తెలియజేస్తామన్నారు. ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థుల ప్రయోజనం కోసం రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్‌ను సెప్టెంబర్ 5 వరకు పొడిగించామని చెప్పారు.

గిరిజన ద్రోహి.. చంద్రబాబు

వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హనుమంతునాయక్

సాక్షి, అమరావతి: బాక్సైట్ తవ్వకాలకు అనుమతులివ్వడమే కాకుండా 12కు పైగా గిరిజన పథకాలను రద్దు చేసిన ద్రోహి చంద్రబాబు అని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతు నాయక్ శనివారం ఓ ప్రకటనలో మండిపడ్డారు. చంద్రబాబు తన హయాంలో గిరిజనులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. గిరిజన సలహా మండలి, ట్రైకార్, జీసీసీ పాలక మండళ్లను కూడా సకాలంలో నియమించలేదని విమర్శించారు. గిరిజనులకు విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి అందజేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. నామినేటెడ్ పదవుల్లో సైతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 శాతం కేటాయించి.. దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. గిరిజనుల సంక్షేమం కోసం ఏ మాత్రం కృషి చేయని చంద్రబాబు.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

గౌరవవేతనం కోసం పాస్టర్లు దరఖాస్తు చేసుకోవాలి

ఏపీ క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ

సాక్షి, అమరావతి : చర్చి పాస్టర్లు రెండో విడత గౌరవవేతనం కోసం ఈ నెల 29 నుంచి దరఖాస్తు చేసుకోవాలని ఏపీ క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొద్దిరోజుల కిందట రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా చేతుల మీదుగా పాస్టర్లకు రూ.5వేలు చొప్పున మొదటి విడత గౌరవ వేతనాన్ని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. రెండో విడత కూడా వీలైనంత త్వరగా మంజూరు చేయాలని శుక్రవారం విశాఖపట్నం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం తక్షణమే రెండో విడత గౌరవవేతనం కోసం దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారని వివరించారు. ఈ మేరకు మొదటి విడత మాదిరిగానే రెండో విడత కోసం కూడా పాస్టర్లు సోమవారం నుంచి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జాన్‌వెస్లీ సూచించారు. వివరాలకు ఆయా జిల్లాల్లోని మైనార్టీ వెల్ఫేర్ అధికారిని సంప్రదించాలని పేర్కొన్నారు.


ఈవీ.. 'పొగ'బెట్టవు

ఇక భవిష్యత్తు అంతా.. కాలుష్య రహిత వాహనాలదే

- ఊపందుకుంటున్న విద్యుత్ వాహనాల తయారీ
- దేశంలో 4 లక్షల వాహనాలు
- ఇప్పటికే విద్యుత్ కార్లను తయారుచేస్తున్న టాటా
- రంగంలోకి మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి, ఓలా
- లిథియం అయాన్ బ్యాటరీ ఆధారిత విద్యుత్ వాహనాలదే హవా

సాక్షి ప్రతినిధి, అమరావతి

2021లో వివిధ దేశాల్లో రోడ్డెక్కిన ఈవీల సంఖ్య, మార్కెట్ వాటా (శాతంలో)..



ప్రపంచం కాలుష్య రహిత వాహనాల వైపు చూస్తోంది. ప్రస్తుతం వాడుతున్న పెట్రోలు, డీజిల్‌తో నడిచే వాహనాల ద్వారా పెద్ద ఎత్తున కాలుష్యం వెలువడుతోంది. ఈ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రపంచంలోని అన్ని దేశాలూ కార్యాచరణలోకి దిగాయి. దీంతో కాలుష్య రహిత వాహనాల తయారీపై కంపెనీలు దృష్టి సారించాయి. ఇందులో భాగంగానే బ్యాటరీతో నడిచే ఎలక్ట్రిక్ వాహనాల(ఈవీ) తయారీని ప్రారంభించాయి. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక బ్యాటరీల మేళవింపుతో ఈ వాహనాలు రోడ్లపై పరుగులు తీస్తున్నాయి. భారతదేశంలోనూ ఇప్పుడిప్పుడే ఈ వాహనాల వినియోగం పెరుగుతోంది. ఇప్పటికే ద్విచక్ర వాహనాలు పెద్ద ఎత్తున రోడ్ల పైకి వస్తున్నాయి. ఎలక్ట్రిక్ బస్సులూ వస్తున్నాయి. ముంబైలో బ్యాటరీతో నడిచే డబుల్ డెక్కర్ బస్సును ఇటీవలే ప్రవేశపెట్టారు. దేశంలో బ్యాటరీ కార్ల తయారీ కూడా మొదలైంది. ఈవీల ధరలు ఎక్కువగా ఉండటం మార్కెట్లో పెద్ద సవాలుగా మారింది. అయితే, వీటి వినియోగంతో కాలుష్యంతో పాటు ఇంధన వ్యయం కూడా తగ్గుతుంది. విద్యుత్ వాహనాలపట్ల ప్రజలు ఆకర్షితులు కావడానికి ఇదే ప్రధాన కారణం. విద్యుత్ కార్లకు ఉన్న డిమాండ్‌ను, అపార అవకాశాలను అందిపుచ్చుకోవడానికి దేశంలో ప్రధాన కార్ల తయారీ కంపెనీలు పోటీ పడుతున్నాయి. టాటా కంపెనీ ఇప్పటికే విద్యుత్ కార్లను మార్కెట్‌లో ప్రవేశపెట్టింది. 2024–26 మధ్య ఐదు కొత్త మోడల్స్ కార్లు తెస్తామని మహీంద్రా ప్రకటించింది. ఆన్‌లైన్ ట్యాక్సీ వ్యాపారం చేసే 'ఓలా', ఇప్పటికే విద్యుత్ స్కూటర్లు తయారుచేస్తోంది. రెండేళ్లలో విద్యుత్ కార్లు కూడా తెస్తామని ప్రకటించింది. దేశంలో కార్ల తయారీలో నంబర్–1 స్థానంలో ఉన్న మారుతి కూడా విద్యుత్ కారు తీసుకొస్తామని ఇప్పటికే ప్రకటించింది. ఈ కంపెనీలవన్నీ లిథియం అయాన్ బ్యాటరీ ఆధారిత వాహనాలే. విద్యుత్ వాహనాల్లో ఇది విజయవంతమైన సాంకేతిక పరిజ్ఞానం.

ఈవీల వినియోగంలో చైనా టాప్

ప్రయోగ దశ దాటి విద్యుత్ వాహనాలను పెద్ద సంఖ్యలో తయారుచేయడం 2010లో ప్రారంభమైంది. 'ఈవీ'ల వాణిజ్య ఉత్పత్తి తొలుత 'నిసాన్' ప్రారంభించింది. నిసాన్ లీఫ్ తొలి ఈవీ వాహనం. 2012లో 'టెస్లా మోడల్ ఎస్' రోడ్డెక్కడంతో మిగతా సంస్థలూ వీటి తయారీ మీద దృష్టి పెట్టాయి. 2011లో ప్రపంచవ్యాప్తంగా 55 వేల వాహనాలు అమ్ముడయ్యాయి. పదేళ్ల తర్వాత వీటి సంఖ్య 70 లక్షలకు చేరింది. అందులో సగం వాటా చైనాది. ఈవీల వినియోగంలో అమెరికా, ఐరోపా దేశాలను మించి చైనా దూసుకుపోతోంది.

భారత్‌లో సగం ద్విచక్ర వాహనాలు


2021లో దేశంలో 3.29 లక్షల విద్యుత్ వాహనాలు రోడ్డెక్కితే, అందులో 48 శాతం ద్విచక్ర వాహనాలే. మరో 45 శాతం ఆటో రిక్షాలు ఉన్నాయి. కార్లు 4 శాతం ఉండగా, ఎలక్ట్రిక్ బస్సులు, ఇతర వాహనాల వాటా 3 శాతం. ప్రజా, సరకు రవాణా వాహనాల సంఖ్య పెరిగితేనే కాలుష్యం తగ్గుదల ఎక్కువగా ఉంటుంది. డీజిల్, పెట్రోల్ వినియోగం తగ్గుతుంది. ఫలితంగా శిలాజ ఇంధనాల దిగుమతులు తగ్గుతాయి. ఇటు పర్యావరణ పరిరక్షణకు, అటు విదేశీమారక ద్రవ్యం మిగులుకు ఇది దోహదం చేస్తుంది.

ధరలు ఎక్కువగా ఉండటమే అసలు సమస్య

విద్యుత్ వాహనాల ధరలు సాధారణ వాహనాలతో పోలిస్తే ఎక్కువ. ద్విచక్ర వాహనాల ధరలు మరీ ఎక్కువగా లేకపోవడం, ఇంధన వ్యయం తక్కువగా ఉండటం వల్లే టూవీలర్ల విక్రయాలు పెరుగుతున్నాయి. లోస్పీడ్ ఆటో రిక్షాల ధరలూ మరీ ఎక్కువగా లేవు. ఈవీ కార్లు, బస్సుల ధరలు చాలా ఎక్కువగా ఉంటున్నాయి. స్థానికంగా తయారయిన వాహనాల మీద 28 శాతం జీఎస్టీ ఉండగా, విద్యుత్ వాహనాలకు 5 శాతం వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ ఈవీల ధరలు ఎక్కువగానే ఉన్నాయి. బ్యాటరీ ధరలు ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణమని కంపెనీలు చెబుతున్నాయి. దేశంలో బ్యాటరీ తయారీకి విదేశీ కంపెనీల నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని అరువు తెచ్చుకోవాలి. మన సొంత టెక్నాలజీతో బ్యాటరీలు తయారు చేయడానికి ఇంకా కొన్ని సంవత్సరాలు పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

బ్యాటరీ తయారీలో సవాళ్లు ఎన్నో..

లిథియం అయాన్ బ్యాటరీల తయారీలో ప్రధానంగా లిథియం, మాంగనీస్, నికెల్, కోబాల్ట్, కాపర్ (రాగి), అల్యూమినియం, గ్రాఫైట్, టైటానియం అనే 8 ఖనిజాలు అవసరం. మన దేశంలో మాంగనీస్, నికెల్, కాపర్, అల్యూమినియం నిల్వలు తగిన స్థాయిలో ఉన్నాయి. గ్రాఫైట్ నిల్వలూ ఉన్నప్పటికీ, ముడి ఖనిజం నుంచి బ్యాటరీ తయారీకి అవసరమయ్యే నాణ్యమైన గ్రాఫైట్‌ను తయారు చేసే కర్మాగారాలు లేవు. వాటిని ఏర్పాటు చేసుకుంటే గ్రాఫైట్ తయారు చేసుకోవచ్చు. దేశంలో ఉన్న టైటానియం మన అవసరాలకు సరిపోతుందో లేదో ఇంకా అంచనా వేయలేదు. లిథియం, కోబాల్ట్ మన దేశంలో లేవు. ఈ రెండింటినీ పూర్తిగా దిగుమతి చేసుకోవాల్సిందే. దేశంలో లభించే ఖనిజం ఉత్పత్తి, వీటిని లిథియం అయాన్ బ్యాటరీల్లో వినియోగానికి అనుగుణంగా మార్చుకోవడంపై ప్రభుత్వాలు, పారిశ్రామిక వర్గాలు దృష్టి పెట్టాలి. దేశంలో లభించని లోహాలను ఏ రూపంలో దిగుమతి చేసుకోవాలనే విషయంలో భిన్న వాదనలు ఉన్నాయి. ముడి ఖనిజం దిగుమతి చేసుకొని ఇక్కడ లోహాలు ఉత్పత్తి చేయాలన్న భావన ఉంది. లోహం కాన్సంట్రేట్‌ను దిగుమతి చేసుకొని మన అవసరాలకు అనుగుణంగా మార్చుకోవడం ద్వారా చౌకగా, వేగంగా అందుబాటులోకి తేవాలన్న వాదనా ఉంది. వివిధ దేశాల్లో 'క్లీన్ ఎనర్జీ' లోహాల మైనింగ్, ఉత్పత్తి ఉన్నా, చైనా మార్కెట్ లీడర్‌గా ఎదిగింది. ఆయా లోహాల ముడి ఖనిజం నిల్వలు చైనాలో లేకున్నా, ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని సమకూర్చుకొంది. ఇదే తరహాలో మనమూ ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచుకుంటే బ్యాటరీల్లో వినియోగించే కీలక లోహాల కొరత లేకుండా చూసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



కొప్పర్తిలో మరో మూడు రెడీ టు బిల్డ్ ఫ్యాక్టరీలు

రూ.26.99 కోట్లతో నిర్మాణానికి టెండర్లు పిలిచిన ఏపీఐఐసీ

- ఇప్పటికే అందుబాటులోకి 4 ఆర్‌బీఎఫ్‌లు
- నిర్మాణ దశలో మరో 2 ఆర్‌బీఎఫ్‌లు
- మొత్తం 9 ఆర్‌బీఎఫ్‌ల ద్వారా అందుబాటులోకి 4.50 లక్షల చదరపు అడుగులు

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌జిల్లా కొప్పర్తి వద్ద అభివృద్ధి చేస్తున్న వైఎస్సార్ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ (వైఎస్సార్ ఈఎంసీ)లో యూనిట్లు వచ్చిన వెంటనే ఉత్పత్తి ప్రారంభించుకునే విధంగా మరో మూడు రెడీ టూ బిల్డ్ ఫ్యాక్టరీ(ఆర్‌బీఎఫ్)లను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కొక్కటి 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణం ఉండే విధంగా ఆర్‌బీఎఫ్ 7, 8, 9లను నిర్మించడానికి ఏపీఐఐసీ టెండర్లను పిలిచింది. రూ.26.99 కోట్లతో ఈ మూడు ఆర్‌బీఎఫ్‌లను నిర్మిస్తోంది. బిడ్లు దాఖలు చేయడానికి ఆఖరు తేదీ సెప్టెంబర్ 9 కాగా.. రివర్స్ బిడ్డింగ్ విధానంలో సెప్టెంబర్ 14న బిడ్డర్‌ను ఎంపిక చేస్తారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ సంస్థలను ఆకర్షించడానికి ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఈఎంసీలో తొలి దశలో అభివృద్ధి చేసిన 4 ఆర్‌బీఎఫ్‌లను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిసెంబర్ 2021లో ప్రారంభించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ 4 ఆర్‌బీఎఫ్‌ల్లో డిక్సన్ కంపెనీ తన ఉత్పత్తులను ప్రారంభించడానికి రంగం సిద్ధం చేసుకుంటోంది.

మొత్తం 9 ఆర్‌బీఎఫ్‌లు

ప్రస్తుతం మరో రెండు ఆర్‌బీఎఫ్‌ల నిర్మాణం వేగంగా జరుగుతున్నట్టు ఏపీఐఐసీ అధికారులు వెల్లడించారు. 9 ఆర్‌బీఎఫ్‌ల ద్వారా ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థలకు 4.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులోకి రానుంది. మొత్తం 801 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈఎంసీని తొలి దశలో రూ.748.76 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. ఈఎంసీ ద్వారా రూ.9 వేల కోట్ల పెట్టుబడులతో 25 వేల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఇప్పటికే 6 ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.603 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టాయి. వీటి ద్వారా 7,391 మందికి ఉపాధి లభించనుంది. ఏఐఎల్ డిక్సన్ రూ.207 కోట్లు, చంద్రహాస్ రూ.110 కోట్లు, డిజికాన్ రూ.50 కోట్లు, సెల్‌కాన్ రిజల్యూట్ ఎలక్ట్రానిక్స్ రూ.50 కోట్లు, యునైటెడ్ టెలీ లింక్స్ నియో లింక్స్ రూ.112 కోట్ల పెట్టుబడులకు సంబంధించి భూమి పూజ పూర్తయి పనులు చేపట్టారు.

43 మందికి తెలుగు భాషా పురస్కారాలు

- 29న విశాఖపట్నంలో ప్రదానం
- తెలుగు ప్రాధికార సంస్థ చైర్మన్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ వెల్లడి

సాక్షి, అమరావతి: తెలుగు భాషకు విశేష సేవలందించిన పలువురు భాషా పండితులు, కవులను సత్కరించనున్నట్లు అధికార భాషా సంఘం, తెలుగు ప్రాధికార సంస్థ చైర్మన్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ శనివారం తెలిపారు. ఏపీ ప్రభుత్వం, ఏపీ సృజనాత్మకత, సంస్కృతి సమితి(భాషా సాంస్కృతిక శాఖ), అధికార భాషా సంఘం, తెలుగు ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పలు జిల్లాలకు చెందిన 43 మందికి 'తెలుగు భాషా పురస్కారాలు' ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని సోమవారం విశాఖ ఉడా పార్కులోని చిల్డ్రన్స్ థియేటర్‌లో ఈ వేడుక నిర్వహించనున్నట్లు తెలిపారు. పురస్కారాలను చలంచర్ల భాస్కరరెడ్డి(నెల్లూరు), పొన్నూరు శ్రీనివాసులు(ఒంగోలు), జంపాల గంగాధరరావు(చీరాల), యర్రంశెట్టి హనుమంతరావు(తెనాలి), సన్నిధానం శాస్త్రి(రాజమండ్రి), చిలుకూరి శ్రీనివాసరావు(కడియం), అల్లంశెట్టి చంద్రశేఖరరావు(శ్రీకాకుళం), తవ్వా ఓబుల్‌రెడ్డి (కడప), జేఎస్ఆర్కే శర్మ(కర్నూలు), పార్వతీదేవి (కర్నూలు), సాకం నాగరాజు(తిరుపతి), నూనె అంకమ్మరావు(ఒంగోలు), ఈతకోట సుబ్బారావు (నెల్లూరు), కె.పురుషోత్తం, ఎం.పెంచలనరసింహం(నెల్లూరు), చందు సుబ్బారావు, గోళ్ల నారాయణరావు, పి.శోభనాద్రి(ఎన్టీఆర్ జిల్లా), గంగవరం శ్రీదేవి(తిరుపతి), పేరూరు సుబ్రహ్మణ్యం(చిలకలూరిపేట), వినోదిని(కడప), గుత్తికొండ సుబ్బారావు(కృష్ణా), జీవీ పూర్ణచంద్(ఎన్టీఆర్ జిల్లా), గుమ్మా సాంబశివరావు(ఎన్టీఆర్ జిల్లా), వెన్నా వల్లభరావు(ఎన్టీఆర్ జిల్లా), పి.వెంకటరావు(తూర్పుగోదావరి), జి.కృపాచారి(గుంటూరు), కె.ప్రకాష్(విజయనగరం), వెలమల సిమ్మన్న(విశాఖ), మెగిలిల శైలజ(నెల్లూరు), పీవీ సుబ్బారావు(చిలకలూరిపేట), రసరాజు(పశ్చిమ గోదావరి), మోదుగుల రవికృష్ణ(గుంటూరు), జి.రామచంద్రారెడ్డి(ఎన్టీఆర్ జిల్లా), ఎ.లక్ష్మీకుమారి(ఎన్టీఆర్ జిల్లా), డాక్టర్ కప్పగంతు రామకృష్ణ(ఎన్టీఆర్ జిల్లా), తుల్లిమల్లి విల్సన్ సుధాకర్(హనుమాన్ జంక్షన్), డాక్టర్ పాలపర్తి శ్రీధర్(పాలకొల్లు), కె.బాలకృష్ణారెడ్డి(కడప), పి.సూర్యకుమారి(తూర్పు గోదావరి), బి.గోవర్ధనరావు (విశాఖ), మస్తానమ్మ(బద్వేలు), బి.సాయి(ఎన్టీఆర్ జిల్లా)లకు అందించనున్నట్లు వివరించారు.

ఉద్యోగులను అందరికంటే మిన్నగా చూస్తాం

- మాది ఉద్యోగుల అనుకూల ప్రభుత్వం
- విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగరం గంటస్తంభం : తమది ఉద్యోగుల అనుకూల ప్రభుత్వమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. విజయనగరం జెడ్పీ సమావేశంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములని, వారిని అందరికంటే మిన్నగా చూస్తామని తెలిపారు. సీపీఎస్ రద్దు చేస్తామని తాము చెప్పామని, ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో చేయలేకపోయామని వివరించారు. ప్రత్యామ్నాయంగా వారికి ఎటువంటి నష్టం కలగకుండా కొత్త స్కీం తీసుకొస్తున్నామని, దానిపై కసరత్తు కొనసాగుతోందని చెప్పారు. తాము ఇచ్చిన హామీల్లో 95శాతం నెరవేర్చామని, మిగిలిన ఐదు శాతంలో సీపీఎస్ రద్దు కూడా ఉందన్నారు. సీఎం ఇంటిని ముట్టడిస్తామని ఉద్యోగులు కార్యాచరణ ప్రకటిస్తే పోలీసులు చూస్తూ ఎలా ఊరుకుంటారని అన్నారు. గతంలో ఉద్యమాల్లో కేసులు ఉన్న వారినే పోలీసులు బైండోవర్ చేస్తున్నారని తెలిపారు. కుప్పంలో ఎవరిపై ఎవరు దాడి చేశారో టీవీల్లో చూశామన్నారు. ఇప్పటివరకు అక్కడ చంద్రబాబు ఏకపక్షంగా వ్యవహరించారని, ఇప్పుడు వైఎస్సార్ సీపీ పాగా వేయడంతో కడుపుమంటతో అల్లర్లు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఐఆర్‌సీలో మార్పులు చేసిన తర్వాత ఉద్యోగులు, యూనియన్లలో వ్యతిరేకత లేదన్నారు. కొన్ని మీడియా సంస్థలు పనికట్టుకుని విషప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.

ప్రభుత్వానికి ఉన్నపళంగా పర్యావరణంపై ప్రేమ

జనసేన అధినేత పవన్‌కల్యాణ్



సాక్షి, అమరావతి : పర్యావరణంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పళంగా ప్రేమ కలిగిందంటూ శనివారం జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనసేన నాయకులూ.. ఇక నుంచి మీ చుట్టు పక్కల పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేయకుండా వదిలేస్తున్నారా? ఫలితంగా మీ ప్రాంతంలో జల వనరులు, భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయా? పరిశ్రమలే కాదు నగర పాలక సంస్థలు సైతం మురుగునీటి శుద్ధి ప్లాంట్లను సక్రమంగా నిర్వహిస్తున్నాయా? వాయు, జల కాలుష్యాలకు సంబంధించిన ప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయి? వంటి సమాచారం, వివరాలు బయటకు తీయాలని ప్రకటనలో సూచించారు. రాష్ట్రంలోని కాలుష్య కారక పరిశ్రమలు, మైనింగ్ సంస్థల వల్ల జరుగుతున్న హానిని ప్రజా క్షేత్రంలో వెల్లడిద్దామని పేర్కొన్నారు.



మహిళపై పడక విప్పింది!

పొలంలో చెట్టుకింద మంచంపై నిద్రిస్తున్న మహిళపైకెక్కి నాగుపాము పడగ విప్పింది. కర్ణాటక కలబురిగి జిల్లా మల్లాబాద గ్రామంలో రెండు రోజుల కిందట ఈ ఘటన జరిగింది. దీనిని చూసిన పలువురు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది వైరల్‌గా మారింది. బడదాళ భాగమ్మ పొలంలో మంచం వేసుకుని నిద్రిస్తుండగా ఓ పెద్ద పాము వచ్చి ఆమె వీపు మీదకు ఎక్కి పడగ విప్పి ఆడసాగింది. గమనించిన భాగమ్మ ఏమాత్రం భయపడకుండా కదలకుండా ఉండిపోయింది. అయితే కొద్ది సేపటికి పాము తన దారిన తను వెళ్లిపోయింది.

– యశవంతపుర

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.